ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
1-8-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 183 పేజీలు: 12 వెల: 6.50

అసెంబ్లీ ఎన్నికల్లోను మనదే విజయం: సోనియా

పూజా ఖేద్కర్‌పై యుపిఎస్‌సి వేటు

5లో

## వలంటీర్ వ్యవస్థ ఇక ప్రక్షాళన

### వేతనం రూ. 10 వేలకు పెంచే దిశలో చర్యలు

### స్కిల్ డెవలప్‌మెంట్‌పై ప్రభుత్వం దృష్టి


**విజయవాడ, జులై31,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వాలంటీర్ల వ్యవస్థను ప్రక్షాళను చేసే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీఎ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. నూతన తరహాలో వాలంటీర్ల వ్యవస్థను తీసుకుని రావాలని సిఎం చంద్రబాబు అభిప్రాయపడుతున్నారు. ఈ వ్యవస్థను తమ ప్రభుత్వం కొనసాగిస్తుందని, వాలంటీర్లు వేతనాన్ని రూ.10వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంటామని చంద్రబాబు ఎన్నికల సమయంలో ప్రకటించారు.ఆ నిర్ణయాన్ని అమలు చేసే దిశలో ప్రభుత్వం చర్యలను ప్రారంభించింది.వాలంటీర్ల సేవలను మరింత సమర్ధవంతంగా వినియోగించుకోవాలని చంద్రబాబు సర్కారు భావిస్తోంది. వాలంటీర్ల కెపాసిటీ బిల్డింగ్, స్కిల్ డెవలప్‌మెంట్ మీద ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. వాలంటీర్లలో పిజి చేసిన వాళ్లు 5 శాతం ఉండగా, డిగ్రీ చేసిన వాళ్లు 32 శాతం డిప్లొమా చేసిన వాళ్లు 2 శాతం ఇంటర్ పూర్తి చేసిన వాళ్లు 47 శాతం 10 వ తరగతి చదివిన వారు 13 శాతం ఉన్నట్టు గుర్తించారు. వయస్సుల వారీగా చూస్తే 20 నుంచి 25 మధ్యలో వయస్సు ఉన్నవారు 25శాతం 26 నుంచి 30 వయస్సు ఉన్నవారు 34 శాతం 31 నుంచి 35 ఏళ్ల మధ్య 28 శాతం మంది వాలంటీర్లు ఉన్నట్లు తెలిసింది. వాలంటీర్లకు స్కిల్ ట్రైనింగ్ ఇచ్చి సామర్థ్యాలను పెంచాలని కొత్త సర్కారు ప్రణాళికలను రచిస్తోంది. వాలంటీర్ల స్కిల్స్ పెంచి వీరి ద్వారానే >>2

## పారిశ్రామిక అభివృద్ధికి 5 పాలసీలు

### 4 ప్రాంతాల్లో కొత్త పారిశ్రామిక క్లస్టర్లు

### గత ప్రభుత్వ విధానాలతో పరిశ్రమలు తిరోగమనం

### ప్రోత్సాహకాలు పెంచే యోచన: సిఎం చంద్రబాబు



**విజయవాడ,జులై31,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని పారిశ్రామీకరణ దిశలో బలపర్చేందుకు అయిదు నూతన పాలసీలకు రూపకల్పన చేస్తున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. 4 ప్రాంత్రాలల్లో కొత్త ఇండస్ట్రియల్ క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు.పరిశ్రమల శాఖపై సిఎం చంద్రనాయుడు సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో గత పదేళ్లకాలంలో పెట్టుబడుల కోసం వివిధ సంస్థలతో ఒప్పందాలు చేసుకోన్నట్లు సమావేశంలో సిఎం చంద్రబాబు వెల్లడించారు.తెలుగుదేశం ప్రభుత్వం గతంలో అధికారంలో ఉన్న సమయంలో రూ.15లక్షల కోట్లు పెట్టుబడులపై ఒప్పందాలు చేసుకున్నామన్నారు.తమ ప్రభుత్వం అనంతరం వచ్చిన ప్రభుత్వం అనుసరించి విధానాల కారణంగా పారిశ్రామికవేత్తలు వెనక్కి వెళ్లిపోయారన్నారు. పారిశ్రామిక వేత్తలను ఇబ్బందులు పెట్టడం,. రాజకీయ వేధింపులుకు గురి చేయడంతో చాలా కంపెనీలు పెట్టుబడుల ఒప్పందాలను రద్దు చేసుకున్నాయన్నారు. కొత్త కంపెనీలు కుడా రాలేదని సిఎం తెలిపారు. మళ్లీ పారిశ్రామిక వేత్తల్లో నమ్మకం కలిగించాల్సిన అవసరం ఉందన్నారు.పారిశ్రామిక అవసరాల కోసం తీసుకున్న భూములను కుడా ఇతర అవసరాలకు వినియోగించారని సిఎం చంద్రబాబుకు సమావేశంలో అధికారులు వివరించారు.

వివిధ ప్రాంతాల్లో పరిశ్రమల కోసం సేకరించిన భూముల్లో 1,382 ఎకరాలను ఇళ్ల స్థలాల కోసం అంటూ తీసుకున్నారన్నారు.పేదలకు ఇచ్చేందుకు అవసరమైన స్థలం సేకరించి ఇవ్వాల్సి ఉండగా, పరిశ్రమలకు ఇచ్చే స్థలాలు ఇచ్చారని వివరించారు. పరిశ్రమలకు ప్రోత్సాహకాల కోసం గత తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో 66శాతం ప్రోత్సాహకాలు ఇచ్చే అంశాన్ని పరిశీలిద్దామన్నారు.తద్వారా పెట్టుబడులకు ఆస్కారం ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు. 2014-19 కాలంలో 54 ఇండస్ట్రియల్ పార్కుల ద్వారా 14,125 ఎకరాలు అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.2019-2024 మధ్య కేవలం 31 పార్కులు అందుబాటులోకి తెచ్చారన్నారు. ఇలాంటి పరిణామాలతో పారిశ్రామికవేత్తలు,పెట్టుబడిదారుల నమ్మకం కొల్పోయారని సిఎం అన్నారు. ఇప్పటికే పనులు ప్రారంభించిన ప్రాజెక్టులను వేగవంతం >>2

## రోడ్ల అభివృద్ధికి ప్రైవేటు భాగస్వామ్యం

### బిఒటి, పిపిపి పద్ధతిలో నిర్మాణానికి చర్యలు

### తొలుత రద్దీ అధికంగా ఉండే రోడ్ల అభివృద్ధి

### 12,592 కి.మీ మేర రోడ్ల పునరుద్ధరణ అవసరం: సిఎం చంద్రబాబు



**విజయవాడ, జులై31 ,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రహదారుల అభివృద్ధి అన్ని విధాలుగా చర్యలు చేట్టాలని నిర్ణయం తీసుకున్నామని సిఎం చంద్రబాబునాయుడుస్పష్టం చేసారు.ఈ దిశలో ప్రైవేటు భాగస్వామ్యాన్ని తీసుకోవాలనుకుంటున్నామని, అంటే బిఒటి , పిపిపి తదితర పద్దతుల్లో రోడ్లు నిర్మించాలని భావిస్తున్నట్లు తెలిపారు. వాహన రద్దీ అధికంగా ఉన్న రాష్ట్ర రహదారుల విస్తరణ, పునరుద్ధరణపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య విధానంలో విస్తరించడంపై కసరత్తు చేస్తోందన్నారు. రహదారులు, భవనాల శాఖపై సిఎం చంద్రబాబు సమక్షంలో జరిగిన సమీక్షలో రాష్ట్ర రహదారుల అభివృద్ధికి ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు.

రాష్ట్రవ్యాప్తంగా 12,592 కి.మీ. మేర రాష్ట్ర రహదారులు ఉన్నాయి. వీటిలో ఏటా సగటున 2,500 కి.మీ మేర పునరుద్ధరణ చేయాలి. అంటే గత ఐదేళ్లలో కలిపి మొత్తం 12,592 కి.మీ, మేర పునరుద్ధరణ జరగాల్సి ఉంది. వైఎస్సార్సీ ప్రభుత్వం ఒక్క ఏడాది మాత్రమే 2,329 కి.మీ మేర పునరుద్ధరణ చేసి చేతులు దులిపేసుకుంది. ఇందుకు రూ.2 వేల కోట్ల బ్యాంకు రుణం తీసుకోగా దానిని చెల్లించేందుకు పెట్రోల్, డీజిల్‌పై లీటరుకు రూపాయి చొప్పున రహదారి అభివృద్ధి సెస్ విధించింది. ఈ రూపంలో ఏటా రూ.600 కోట్ల చొప్పున 2021 నుంచి వాహనదారులపై భారం వేసింది. గత ప్రభుత్వంలా కాకుండా ఆయా రహదారులను క్రమం తప్పకుండా ఏటా రెన్యువల్ చేయాలని కూటమి ప్రభుత్వం >>2

## రాష్ట్రంలో తగ్గిన నిత్యావసరాల ధరలు

### - మంత్రి నాదెండ్ల మనోహర్



**విజయవాడ,జులై31,ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యావసర వస్తువుల ధరలను అదుపులో తీసుకుని వచ్చేందుకు ఎపి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.బియ్యం, కందిపప్పు,స్టీమ్ బియ్యం ధరలను మరో దఫా తగ్గించాలని నిర్ణయించింది. ఈ మేరకు పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ కీలక ప్రకటన చేసారు. బహిరంగ మార్కెట్లో కిలో కంది పప్పు రూ.160 ఉండగా, ఆ ధరను రూ.150కి తగ్గిస్తున్నట్లు మంత్రి స్పష్టం చేసారు.బియ్యం ధరను రూ.48 నుంచి రూ.47కి స్వల్పంగా తగ్గిస్తున్నట్లు తెలిపారు.తగ్గించిన ధరలను వెంటనే అమలులోకి వచ్చే విధంగా జిల్లాకలెక్టర్లు.జాయింట్ కలెక్టర్లు, >>2



బుధవారం పవన్ కల్యాణ్‌ను సన్మానిస్తున్న అటవీశాఖాధికారులు

## ఉపాధి హామీ పథకం పనిదినాలు పెంపు

### - డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ, జులై31, ప్రభాతవార్తప్రతినిధి:** ఉపాధి పథకం పరిధిలో అదనపు పనిదినాలు అమలు చేసేందుకు కేంద్రం అంగీకరించిందని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రత్వశాఖలను నిర్వహిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదన మేరకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి గానూ లేబర్ బడ్జెట్‌ను 21.50 కోట్ల పనిదినాలకు పెంచడానికి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ అంగీకరించిందని తెలిపారు. పెరిగిన పని దినాలవల్ల ఉపాధి హామీ పథకంలో పనిచేసే 54 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరనుందని ఆయన చెప్పారు. లేబర్ మొదటి విడతగా 15 కోట్ల పని దినాలు మంజూరు చేయగా అవి జూన్ నెలాఖరుకే పూర్తయ్యినందున అదనపు పని దినాల కోసం ఈ ప్రతిపాదనలు పంపామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఢిల్లీలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఈ ప్రతిపాదనను అంగీకరించారని ఉపముఖ్యమంత్రి పవన్ తెలియజేస్తూ, ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.అదే విధంగా ఇప్పటి వరకు కూలీలకు చెల్లించాల్సిన బకాయిలను సత్వర విడుదలకు సమ్మతించారని ఉపముఖ్యమంత్రి పవన్ తెలిపారు. గ్రామీణాభివృద్ధిలో భాగంగా రోడ్లు అభివృద్ధికి ప్రాధాన్యతను ఇస్తున్నట్లు తెలిపారు.పవన్ కల్యాణ్‌ను నేడు అటవీశాఖ అధికారుల సంఘం కలుసుకుంది. వారు ఆయనను ఘనంగా సత్కరించారు.

## ఓటాన్ బడ్జెట్‌ను ఆమోదించిన గవర్నర్

### వివిధ రంగాలకు రూ. 1.29 లక్షల కోట్ల పద్దు



**విజయవాడ, జులై31, ప్రభాతవార్తప్రతినిధి:** ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆమోదించారు. ఆ మేరకు రూ.1.29లక్షల కోట్లతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ గవర్నర్ ఆమోదం తెలిపారు. నాలుగు నెలల కాల పరమితితో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఆర్డినెన్సు జారీ చేసారు.కొత్త ప్రభుత్వం వచ్చినందున పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టడానికి మరికొంత సమయం అవసరం అని గెజిట్‌లో పేర్కొన్నారు. ఆర్ధికశాఖ,ఇతర శాఖలతో ఇంకా సమన్వయం చేసుకోవాల్సిన అవసరం ఉందని గెజిట్‌లో స్పష్టం చేసారు.40 విభాగాలకు సంబంధించి డిమాండ్లతో కూడిన బడ్జెట్ ఆర్డినెన్స్ జారీ చేసారు.మొత్తం 1.29లక్షల కోట్లు బడ్జెట్ ఆర్డినెన్సు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ జారీ చేసారు.ఆర్ధిక సంవత్సరంలో వరుసగా రెండు సార్లు ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ఆర్డినెన్సు జారీ చేయడం విశేషం. 40 >>2

## కేబినెట్ భేటీ 7కు వాయిదా

**విజయవాడ, జులై31,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి మంత్రివర్గ సమావేశం ఆగస్టు7న నిర్వహించనున్నారు. మొదట ఈ సమావేశాన్ని ఈ నెల 2వ తేదీన నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు.అయితే తప్పని పరిస్థితుల్లో వాయిదా వేసారు.అయితే రేపు పెన్షన్లు పంపిణీకి సిఎం చంద్రబాబు సత్యసాయి జిల్లాకు వెళ్తున్నారు. ఉదయం 11గంటలకు సిఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలోని మొదటి బ్లాక్‌లో ఈ సమావేశం జరుగుతుంది.ఈ సమావేశంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, కేంద్ర ఆర్థికప్రణాళికలో రూ.15 వేలకోట్లు నిధులకేటాయింపు, అమరావతి, పోలవరం, ఇసుక,మద్యం పాలసీలు ఇతరంశాలపై లోతుగాచర్చించి కీలక నిర్ణయాలుతీసుకునే అవకాశం ఉంది.మంత్రి మండలి సమావేశం దృష్ట్యా ఆయా శాఖలనుంచి కీలక సమాచార దస్త్రాలను పంపించాలని ఎపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఆదేశించినట్లు సమాచారం

## ఎటుచూసినా రోదనలే.. బాధితుల వేదనలే



### గుండె పగిలే గోడు..

### బండల కింద పగిలిన గూడు..


### 200 దాటిన వయనాడ్ మృతులు

### మరో 225 మంది ఆచూకీ గల్లంతు

### సహాయక చర్యల్లో కేంద్ర, రాష్ట్ర బృందాలు

### త్రివిధ దళాల సిబ్బంది కూడా రంగంలోకి

**వయనాడు, జులై 31:** కొండచరియలు విరిగిపడిన వయనాడుజిల్లాలోని మూడు ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఓపక్క మరికొన్ని రోజులపాటు భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణశాఖ హెచ్చరికలు ఉన్నప్పటికీ ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, వాయుసేన, ఆర్మీ, నావికాదళాలకు చెందిన సిబ్బంది రంగంలోకి దిగి సహాయక చర్యలను ముమ్మరంచేసారు. ఇప్పటివరకూ 190 మంది చనిపోయినట్లు ప్రభుత్వం అదికారికంగా ప్రకటించింది. మరో 225 మంది ఆచూకీ తెలియడంలేదని తేల్చింది. ఆర్మీ సిబ్బంది సహాయక చర్యల్లో ఇప్పటివరకూ వెయ్యి మందిని రక్షించి సురక్షిత స్థావరాలకు తరలించారని రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది. 2018 వరదల తర్వాత ఇదే అత్యంత దారుణ మైన పరిస్థితి అని భారీ ప్రకృతి విలయం అని తేల్చి చెప్పింది. 2018 వరదల్లో >>2



## విజయనగరం జిల్లాలో హోంగార్డ్ ఘాతుకం

### ప్రేమికుల్ని బెదరించి ప్రియురాలిపై అత్యాచారం

### వన్ టౌన్ ఎస్‌ఐ నంటూ బెదరింపులు

### కేసు నమోదు చేసిన పోలీసులు

**నెల్లిమర్ల (విజయనగరం జిల్లా) జులై 31 ప్రభాతవార్త :** విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండల పరిధిలో దారుణం జరిగింది.జిల్లాలోని బొండపల్లి పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా పనిచేస్తున్న ఎం.సురేష్ ఒంటరిగా ఉన్న ప్రేమికులను బెదిరించి యువతిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ సంఘటన మంగళవారం మద్యాహ్నం జరగ్గా, సదరు బాధిత యువతి బుధవారం ఉదయం నెల్లిమర్ల పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు విజయనగరం డిఎస్‌పి ఆర్.గోవిందరావు దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లాకు చెందిన ఓ యువతి (22) తన ప్రియుడితో కలిసి విజయనగరం రూరల్ మండల పరిధిలోని కొండకరకాం గ్రామ పొలిమేరల్లోనికి వెళ్లారు. గ్రామానికి దూరంగా జనసంచారం లేని ప్రాంతంలో వారు ఉండడాన్ని గమనించిన బొండపల్లి పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న హోంగార్డు సురేష్ వారిని వెంబడించి దగ్గరకు వెళ్లి వారిని బెదిరించాడు. తాను విజయనగరం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ ఎస్ఐనని చెబుతూ వారిని బెంబేలెత్తి ంచినట్లు పోలీసులు తెలిపారు.ఆయన బెదిరింపులకు భయపడిన సదరు యువకుడు అక్కడి నుంచి వెళ్లి పోగా, ఆ యువతిని నమ్మించి తన >>2



శిథిలాలనుంచి మృతదేహాలను వెలికి తీస్తున్న దృశ్యం

# బాధితుల వేదనలే

>> ఆనాడు సుమారు 500 మందికిపైగా మృతిచెందారు. ఇప్పటికీ పలువురు బురదలోను, కూలిపడిన ఇళ్ల శిథిలాలకింద చిక్కుకుని ఉన్నట్లు తేలింది. విలయం జరిగిన రోజు భీకరరూపంలో కలుగనంగాను, తీవ్రస్థాయి వాతావరణ ప్రతికూలతవల్ల నెమ్మదించినా బుధవారం ముమ్మరంగా గాలింపు చర్యలుచేపట్టారు. అదేవిధంగా కేంద్ర మంత్రి కురియన్ దెబ్బతిన్న వాయనాడు జిల్లాలోని మూడు ప్రాంతాల్లోను పర్యటించారు. కూలిపోయిన ఇళ్లలో వివిధ రకాలుగా పడి ఉన్న మృతదేహాల గాలింపు సిబ్బంది పంకలిస్తున్నాయి. ముండక్కై శివారు ప్రాంతంలో ఎక్కడ చూసినా ఇదే మృతదేహాల పరిస్థితి. ముండక్కయి, చూరల్‌మల, అత్తమల, నూల్‌పుజా ప్రాంతాల్లో ఇప్పటికీ దెబ్బతిన్న ప్రాంతాల్లోనేసహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో కొండచరియలు పడుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. కూలిపోయిన చెట్లను తొలగిస్తూ పూర్తిగా శిథిలం అయిన గ్రామాల్లోని మృతదేహాలను వెలికితీసే పనిలో సిబ్బంది నిమగ్నం అయ్యారు. బాధితులు, మృతులు చనిపోవడానికి కారణం కొండచరియలు కూలిన సమయంలో ఎక్కువమంది గాఢనిద్రలోనే ఉన్నారు. అందువల్లనే ఎక్కువ మందిమరణానికి కారణం అయింది. చెట్లు కూలి పడ్డాయి. పెద్దపెద్ద బండరాళ్లు కిందికి దొర్లుకుంటూ వచ్చి ఇళ్లపై పడినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఇరువయింజి నదికి భారీ వరదలు సంభవించాయి. అనేక ఇళ్లల్లోనికి వరదనీరు చేరడం మరోవైపునుంచి దెబ్బకూలి ఇళ్లపై పడటం వంటి సంఘటనలతో ఆప్రాంతం మొత్తం స్మశానంగా మారిపోయింది. దైవమందిరాలు, మసీదులు అన్నీ కూడా నేలమునిగాయి. స్కూలుభవనం తీవ్రంగా దెబ్బతిన్నది.మొత్తం 45 సహాయక శిబిరాలు ఏర్పాటుచేసారు. వాయినాడులో ఉన్న శిబిరంలో 3069 మంది తలదాచుకుంటున్నారు. వాయనాడు, ఇడుక్కి, త్రిశూరు, పాలక్కడ్, మాలప్పురం, కోజికోడ్, కన్నూరు, కాసర్‌గోడ్‌జిల్లాలకు ఒకమోస్తరునుంచి భారీ వర్షాలు కురుస్తాయని ఆరెంజ్ హెచ్చరికలు జారీ అయ్యాయి. ఉత్తర కేరళలోని నతత పరిణామాల్లాలతో అలెర్ట్ ఈ వాయనాడు జిల్లా ఇపుడు భారీ వర్షాలు వరదలకు అతలాకుతలం అయింది. మొత్తం 8.17 లక్షలమందికిపైగా ఉన్న ప్రజలకు ఇపుడు ఇళ్లులేక నిరాశ్రయులయ్యారు. దేశీయ గిరిజన కులాలకు చెందినప్రజలు ఎక్కువ ఉంటారు. తేయాకు, యాలకులు, రబ్బరుతోటల్లో పనిచేసే దినసరి కూలీ కుటుంబాలు ఎక్కువమంది ఉంటారు. చూరల్‌మలలో జరిగిన కొండచరియలు విరిగిపడిన సంఘటనలో ఇపుడు సహాయక కార్యక్రమాలు మరింత ముమ్మరంచేసారు. బాధితులను కోజికోడ్, తలశ్శేరి ఆసుపత్రులకు తరలించారు. కేంద్రమంత్రి కురియన్‌తోపాటే రెవెన్యూ మంత్రి కె.రాజన్,మంత్రులు మహ్మద్ రియాస్, ఎకె శశీంద్రన్, వి అబ్దుల్‌రహిమాన్, కె.కృష్ణకుట్టి, జీఆర్ అనిల్, రామచంద్రన్ కండనప్పల్లి, ఒఆర్ కెలు, ప్రత్యేక అధికారులు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలకు మార్గనిర్దేశనంచేస్తున్నారు. ఈ మొత్తం పునరావాస సహాయక కార్యక్రమాలకు ప్రత్యేక అధికారిగా శీరం సాంబశివరావు నియమితులయ్యారు. చూరల్‌మల టెలిఫోన్ ఎక్ఛేంజ్ పరిధిలో నాలుగు కిలోమీటర్ల విద్యుత్ వైర్లు దెబ్బతిన్నట్లు అధికారులుప్రకటించారు. చూరల్‌మల, ముండక్కై ప్రాంతంలోపాక్షికంగా అందనాలకే మొదట కొట్టు విలువైన విద్యుత్‌వైర్లు దెబ్బతిన్నాయి. 3.5 కిలో మీటర్ల హైటెన్షన్ వైర్లు ఎనిమిది కిలోమీటర్లమేర లోటెన్షన్ వైర్లుదెబ్బతిన్నట్లు అధికారులు గుర్తించారు. వెయ్యి కుటుంబాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడింది. మెప్పాడి ప్రభుత్వ ఆసుపత్రికి మాత్రం అత్యవసర విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. పునరావాస శిబిరాల్లో ఇప్పటివరకూ 7093 మంది ఆశ్రయం పొందుతున్నారు. మొత్తం 1726 కుటుంబాలు దెబ్బతిన్నాయి.

# 5 పాలసీలు

>> చేయాలని సిఎం చంద్రబాబు అన్నారు. తద్వారా ఏడాది కాలంలో రూ.లక్షకోట్లు పెట్టుబడులకు సంబంధించిన ప్రాజెక్టులు పూర్తి చేసి 1,36,260 మందికి ఉపాధి కల్పించాలన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా మల్లవల్లి పారిశ్రామిక వాడలో భూములు రేట్లు తగ్గించి పెట్టుబడులకు ఊతం ఇవ్వాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం దీన్ని పూర్తిగా వివాదాల్లో నెట్టేసి నిర్వీర్యం చేసిందని సిఎం చంద్రబాబు అన్నారు.వచ్చే 100రోజుల్లో కొత్తగా 5 పాలసీలు తీసుకు రావాలని సిఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. నూతన ఇండస్ట్రియల్ పాలసీ, ఎంఎస్ఎంఇ పాలసీ.ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ, ఎలక్ట్రానిక్ ఐటీ అండ్ క్లౌడ్ పాలసీ,టెక్స్‌టైల్ పాలసీలు తీసుకుని రావాలని అన్నారు.అత్యుత్తమ పాలసీల ద్వారా పెట్టుబడుల ఆకర్షణకు అనువైన వాతావరణం కల్పించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రాన్ని గ్రీన్ హైడ్రోజన్,గ్రీన్ ఎనర్జీ హబ్‌గా చేయాలనే లక్ష్యంతో పాలసీలు రూపొందించాలని అన్నారు.అదే విధంగా కొత్తగా నాలుగు పారిశ్రామిక కొత్తగా నాలుగు పారిశ్రామిక క్లస్టర్లపై ప్రతిపాదనలు సిద్ధంచేసి కేంద్ర అనుమతులు పొందాలన్నారు. కుప్పం,మూలపేట, చిలమత్తూరు,దొనకొండ లేదా పామూరులో కొత్త క్లస్టర్ ఏర్పాటు చేయాలన్నారు.ఈ మేరకు ప్రక్రియ ప్రారంభించాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. ఆయా క్లస్టర్లలో ఎలక్ట్రానిక్స్, ఫార్మా, ఫుడ్ ప్రాసెసింగ్, హార్డ్‌వేర్ సంస్థల ఏర్పాటుకు కృషి చేయాలని సిఎం చంద్రబాబు అన్నారు. కృష్ణపట్టణం, నక్కపల్లి, ఒర్వకల్లు,కొప్పర్తిల్లో ప్రోగ్రెస్‌పై ముఖ్యమంత్రి చర్చించారు. నక్కపల్లిలో రూ.11,542 కోట్లతో ఏర్పాటు చేసే బల్క్ డ్రగ్ పార్క్,రూ.60వేల కోట్లతో ఏర్పాటు అయ్యే ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ హబ్, ప్రస్తుతం వర్కులు జరుపుతున్న బీపీసీఎల్ ప్రాజెక్టు స్థితిగతులపై అధికారులతో సిఎం చంద్రబాబు సమీక్షించారు.

# హోంగార్డ్ ఘాతుకం

>> ద్విచక్ర వాహనం ఎక్కించుకుని నెల్లిమర్లలో దించుతానని చెప్పి నెల్లిమర్లలో దించకుండా నెల్లిమర్ల దాటుకుని రామతీర్థం రూట్‌లోని టొంపలవేట గ్రామ సమీపంలో తుప్పల్లోనికి తీసుకుని వెళ్లి అత్యాచారానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.అత్యాచారం తర్వాత తిరిగి సదరు బాధిత యువతిని నెల్లిమర్ల తీసుకుని వచ్చి ద్విచక్ర వాహనంలో దించేసి ఈ వివరాలను రహస్యంగా ఉంచాలని లేదంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని మరో సారి హెచ్చరించాడు. దీంతో ఆమె తన స్వగ్రామానికి వెళ్లిపోయింది. బుధవారం ఉదయం ఈ సంఘటన వివరాలను తన ప్రియుడికి చెప్పడంతో వారిద్దరు కలిసి నెల్లిమర్ల పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న విజయనగరం డీఎస్పీ ఆర్.గోవిందరావుతో పాటు భోగాపురం రూరల్, దిశ పోలీస్ స్టేషన్ సిఐలు బిబి వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు కేసు దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో నెల్లిమర్ల, పూసపాటిరేగ, డెంకాడ, దిశ పోలీస్ స్టేషన్ ఎస్‌ఐలు డి.రామగణేష్, సన్యాసినాయుడు, శ్యామలదేవి సహకరిస్తు_న్నారు. నిందితుడు సురేష్ స్వస్థలం నెల్లిమర్ల మండలం చంద్రంపేట గ్రామం.

**ఆ హోంగార్డును విధుల నుంచి శాశ్వతంగా తొలగిస్తాం: జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్**

మానభంగానికి పాల్పడిన హోంగార్డును విధుల నుంచి శాశ్వతంగా తొలగిస్తామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ స్పష్టం చేశారు. నెల్లిమర్ల పీఎస్‌లో నమోదైన కేసుపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈమేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈకేసుకు సంబంధించి దర్యాప్తులో భాగంగా పోలీసు అధికారులు, క్లూస్ టీం సంఘటనా స్థలానికి వెళ్లి కొన్ని సాంకేతిక పరమైన ఆధారాలను సేకరించాయని తెలిపారు. ఈ కేసులో నిందితుడైన హోంగార్డును అరెస్టు చేశామని, రిమాండుకు తరలిస్తున్నామని తెలిపారు. ఈ కేసును ప్రాధాన్యతాంశంగా తీసుకుని త్వరలోనే అభియోగ పత్రం దాఖలు చేయడంతో పాటు నిందితుడికి శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అనైతిక చర్యలకు పాల్పడినా, బాధ్యతా రహితంగా ప్రవర్తించినా కఠిన చర్యలు తప్పవని ఎస్పీ వకుల్ జిందాల్ స్పష్టం చేశారు.

# ఆమోదించిన గవర్నర్

>> విభాగాలకు చెందిన డిమాండ్లు, గ్రాంట్లకు ఆమోదం వచ్చే విధంగా ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఆర్డినెన్సు జీఓ జారీ చేసింది.అన్న క్యాంటీన్ల నిర్మాణం, రోడ్ల మరమ్మతుల సహా కొన్ని అత్యవసర విభాగాలకు బడ్జెట్‌లో కేటాయింపులు చేయనున్నారు. రోడ్ల మరమ్మత్తులకు రూ.1100 కోట్లు మేర ఖర్చు అవవుతుందని అధికారులు అంచనా వేసారు.ఆగస్టు 15 నుంచి అన్నా క్యాంటీన్లు ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతుంది. కొన్ని కీలక పథకాలకు మ్యాచింగ్ గ్రాంట్లకు నిధులు కేటాయించనున్నారు.ప్రస్తుత ఆర్థిక పరిస్థితిపై స్పష్టత వచ్చేందుకు మరో రెండు నెలలు సమయం పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అందువలన సెప్టెంబరులో పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం అభిప్రాయపడుతుంది.



మిజోరం గవర్నర్ హరిబాబు బుధవారం న్యూఢిల్లీలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌తో భేటీ దృశ్యం

# రాష్ట్రంలో ఒక్క రోజే 10వేల మంది ప్రభుత్వ ఉద్యోగులు పదవీ విరమణ

**విజయవాడ.జులై31,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో 62 ఏళ్ళు నిండటతో బుధవారం ఒక్కరోజే 10వేల మంది ప్రభుత్వ ఉద్యోగులు పదవి విరమణ చేసారు.గత ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులు పదవి విరమణ వయస్సును 60 నుంచి 62 కు పెంచింది.దీంతో జీవో రావడానికి రెండు,మూడు రోజుల్లో రిటైర్ అవుతారనుకున్న ఉద్యోగులకుమంచి ఊరట లభించింది.ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి జూన్ నెల వరకు లభించిన సమాచారాన్ని అనుసరించి 12వేల మంది రిటైర్ అయితే ఏకంగా జూలై నెలాఖరు అంటే నేడు 10వేల మంది రిటైరయ్యారు.వీరి సబ్‌ఆర్డినేట్ సిబ్బంది నుంచి రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులున్నారు. ఇక ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలు ఇతర ప్రభుత్వ విభాగాలు,కార్పొరేషన్‌ల్లో పదవి విరమణ వయస్సు 60గానే ఉంది.వారిలో అత్యధికంగా 2000 వరకు ఉద్యోగులు ఈ రోజు రిటైరైనట్లు సమాచారం.

# మైనింగ్‌లో దారుణాలు: సిఎం చంద్రబాబు

**విజయవాడ,జులై 31,ప్రభాతవార్తప్రతినిధి:** మైనింగ్‌శాఖపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం అధికారులతో సమీక్షను నిర్వహించారు. ప్రతిరోజు ఆయా శాఖ అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఆయన ఇప్పటికే అధికారుల సమావేశంలో స్పష్టం చేసినట్లు ఒక్కోశాఖపై 40 నిమిషాలు దగ్గర దగ్గరగా సమీక్ష నిర్వహిస్తున్నారు.ఈ సమావేశాలో 20నిమిషాలకుపైగా అధికారుల సమాచారాన్ని తీసుకుంటున్నారు.ఈ రోజు పలు సమీక్షలో భాగంగా సీఎం చంద్రబాబు ఐదేళ్ళలో మైనింగ్ శాఖ కార్యకలపాలు,ఆదాయ వ్యవహారాలపై సమీక్షించారు.మైనింగ్ శాఖ ఆదాయం 2014-19 మధ్య 24 శాతం వృద్ధి సాధిస్తే, 2019-24 మధ్య 7శాతం మాత్రమే ఉందని అధికారులు నిర్ధారించారు.ఐదేళ్ళలో ఇసుక తవ్వకాల్లో ప్రైవేటు ఏజెన్సీతో ఒప్పందాలు, తద్వారా జరిగిన అక్రమాలు ,ప్రభుత్వానికి జరిగిన నష్టంపై సమీక్షలో ప్రధానంగా ప్రస్తావనకు వచ్చింది.

ఇసుక తవ్వకాల్లో ప్రైవేటు ఏజెన్సీలు ప్రభుత్వానికి రూ.1,025 కోట్లు చెల్లించలేదని అధికారులు తేల్చారు.దీనిపై కేసులు నమోదు చేసామని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. మైనింగ్ శాఖలో అస్తవ్యవస్త విధానాల వల్ల తలెత్తిన సమస్యలపై సీఎం చంద్రబాబు అధికారుల నుంచి వివరాలు తీసుకున్నారు.

# ఇక ప్రక్షాళన

>> మరిన్ని సేవలు ప్రజలకు అందించేలా ప్లాన్ చేస్తోంది. పరిమిత సంఖ్యతోనే వాలంటీర్ల వ్యవస్థ కొనసాగించాలని ఎన్డీఏ ప్రభుత్వ యోచిస్తున్నట్లు తెలుస్తోంది, వచ్చే క్యాబినెట్ సమావేశంలో దీనిపై ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం ప్రభుత్వ లెక్కల్లో 1,53,908 మంది వాలంటీర్లు ఉన్నటు తెలిసింది. ఈ ఏడాది మార్చి మే కాలంలో 1,09,192 మంది వాలంటీర్లు రాజీనామా/తొలగింపు జరిగింది. ప్రస్తుతమున్న వారితో నెలకు రూ.10 వేల గౌరవ వేతనం చెల్లించాలంటే ఎంత మేరకు ఖర్చు అవుతుందనే అంశంపై ప్రభుత్వం లెక్కలేస్తోంది. వాలంటీర్ల గౌరవ వేతనం నిమిత్తం ఏటా రూ.1848కోట్ల ఖర్చు అవుతుందని అంచనా వేసినట్లు సమాచారం. రాజకీయాల కతీతంగా ప్రతిభ ఆధారంగానే వాలంటీర్లను ఎంపిక చేయాలని చూస్తోంది.గతంలో ఉన్న వాలంటీర్లను వారి పనితీరుపై ఉన్న నివేదికల ఆధారంగా కొనసాగించాలనే దిశలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం.


THE GOVERNMENT OF BODOLAND
Results of 31/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 823094
2nd Prize Rs.7000/- 67870
3rd Prize Rs.3500/-
02162 05473 15557 32585 38644
40269 42027 43439 61950 72263
4th Prize Rs.200/-
0567 0947 1570 1694 5653
7777 8185 8936 9459 9581
5th Prize Rs.100/-
2362 2928 4311 4824 6006
6059 7737 7786 8944 9181
6th Prize Rs.50/-
0157 1283 3959 5596 7178 8532
0176 1342 4013 5643 7214 8577
0412 1464 4022 5663 7300 8802
0476 1530 4140 5743 7485 8819
0483 1603 4173 5957 7564 8848
0503 2165 4236 5965 7637 8885
0515 2224 4307 5968 7734 9006
0516 2385 4386 6139 7770 9134
0589 2906 4426 6488 7912 9475
0591 2950 4643 6532 7947 9521
0611 3126 4655 6584 7953 9567
0741 3391 4660 6670 8017 9644
0876 3460 4796 6693 8233 9670
0894 3513 4932 6736 8294 9672
0981 3582 5125 6796 8414 9695
1052 3588 5274 6800 8469
1131 3642 5321 6988 8523

KUIL SERIES Dr No:5
1st Prize Rs.100000/- 080665
2nd Prize Rs.7000/- 96240
3rd Prize Rs.3500/-
08080 16971 37110 50662 67564
71475 75347 76616 84932 85089
4th Prize Rs.200/-
0393 1230 1923 2648 5774
6684 8073 8116 9088 9235
5th Prize Rs.100/-
0025 3237 3825 4804 6496
6646 6796 6829 7201 9132
6th Prize Rs.50/-
0303 2244 3358 5304 7243 8599
0512 2314 3493 5376 7265 8608
0534 2438 3632 5507 7370 8618
0619 2526 3695 5529 7442 8651
0844 2684 3738 5544 7478 8677
0954 2740 4039 5628 7536 8773
1063 2754 4636 5700 7591 9044
1070 2781 4682 5811 7623 9107
1224 2784 4729 5918 7716 9391
1352 3033 4883 5938 8039 9450
1445 3072 4908 6477 8078 9454
1604 3094 4958 6591 8185 9525
1609 3131 5003 6725 8347 9691
1799 3167 5035 6915 8498 9927
1960 3177 5069 6937 8508 9948
2091 3241 5145 7069 8556
2124 3257 5228 7188 8596

ROSA SERIES Dr No:5
1st Prize Rs.100000/- 483422
2nd Prize Rs.7000/- 32757
3rd Prize Rs.3500/-
14489 34079 56152 57971 58306
59885 61655 72910 76636 95270
4th Prize Rs.200/-
0934 1432 1492 2732 3009
5431 6648 7083 8209 8294
5th Prize Rs.100/-
1534 1685 3275 3393 4264
4703 6302 7094 7159 7595
6th Prize Rs.50/-
0208 1538 3640 4926 7291 8720
0378 1576 3672 5254 7469 8797
0459 1788 3681 5494 7535 8906
0547 1945 3966 5773 7577 9198
0620 2025 4054 5835 7660 9324
0688 2355 4188 5878 7880 9327
0708 2375 4194 5986 7915 9521
0743 2455 4272 6104 7994 9658
0983 2954 4318 6201 8106 9694
0998 2968 4327 6335 8182 9742
1017 2995 4549 6365 8271 9795
1037 3035 4573 6509 8410 9827
1127 3251 4625 6813 8491 9854
1186 3270 4701 6866 8561 9877
1255 3392 4793 6978 8573 9881
1368 3447 4815 7088 8631
1448 3503 4890 7178 8638

DEAR SERIES Dr No:5
1st Prize Rs.100000/- 772616
2nd Prize Rs.7000/- 47093
3rd Prize Rs.3500/-
00096 12872 23493 30963 57558
58563 63787 74426 88378 90757
4th Prize Rs.200/-
1223 1808 1847 2901 3441
6768 8689 9158 9683 9798
5th Prize Rs.100/-
0653 2239 3671 3944 4529
6246 6819 6903 7154 7956
6th Prize Rs.50/-
0010 1792 3491 5047 6442 8050
0042 1814 3542 5055 6559 8085
0129 2079 3585 5109 7027 8227
0720 2095 3653 5170 7066 8311
0845 2157 3679 5196 7189 8354
0862 2163 3684 5280 7210 8672
1014 2228 3692 5324 7219 8676
1146 2398 3799 5388 7397 8761
1200 2407 3876 5432 7530 8849
1201 2769 3896 5485 7586 9031
1249 2856 3898 5580 7598 9076
1263 2918 4377 5598 7697 9175
1306 3030 4481 5905 7773 9180
1500 3243 4718 5980 7832 9301
1518 3303 4821 6049 7984 9666
1582 3317 4896 6328 7995
1678 3435 4908 6393 8046

THANGAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 562340
2nd Prize Rs.7000/- 41903
3rd Prize Rs.3500/-
09475 13713 22600 32018 34452
38414 39302 61710 89187 98491
4th Prize Rs.200/-
0410 1246 1318 1412 1882
2402 4090 4556 8477 8795
5th Prize Rs.100/-
0267 0321 2225 4124 4663
5090 7142 8094 8662 9078

NALLANERAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 172918
2nd Prize Rs.7000/- 63358
3rd Prize Rs.3500/-
05856 06927 33264 38965 40089
43399 47526 79325 88353 98060
4th Prize Rs.200/-
0138 1664 2914 3751 3764
5000 5795 8271 8677 9556
5th Prize Rs.100/-
2377 3509 3777 4401 4899
7302 7577 8280 8654 9568

THE GOVERNMENT OF BODOLAND
Results of 31/07/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:5
1st Prize Rs.100000/- 975130
2nd Prize Rs.7000/- 32199
3rd Prize Rs.3500/-
00644 20520 24456 56998 57873
59378 60869 70851 80452 89332
4th Prize Rs.200/-
0710 1502 3273 6099 6356
7051 8278 9269 9445 9640
5th Prize Rs.100/-
0246 0494 0816 1550 2653
2994 5129 5140 5919 6901
6th Prize Rs.50/-
0122 1805 3618 4826 6296 8364
0163 1885 3838 5011 6372 8531
0410 1930 3954 5164 6739 8566
0553 2054 3982 5363 6766 8598
0640 2060 4104 5553 6923 8805
0735 2090 4113 5567 6941 8899
0833 2144 4143 5568 6999 9046
0892 2248 4242 5646 7075 9107
0901 2537 4248 5670 7089 9213
0943 2545 4290 5677 7288 9292
1092 2656 4328 5823 7386 9326
1290 2760 4382 5853 7395 9597
1328 3062 4420 5872 7565 9722
1415 3090 4471 5881 7694 9769
1476 3165 4496 5888 7933 9772
1653 3327 4684 5948 8062
1801 3458 4743 6210 8289

VISHNU SERIES Dr No:5
1st Prize Rs.100000/- 246219
2nd Prize Rs.7000/- 71755
3rd Prize Rs.3500/-
08842 36189 39275 43534 56979
66759 79688 83485 87279 90963
4th Prize Rs.200/-
1213 1232 3129 3286 4579
5707 7227 7520 9181 9759
5th Prize Rs.100/-
0962 2323 2744 4234 4326
5975 7197 7423 8451 9869
6th Prize Rs.50/-
0074 1554 3945 5549 6812 8222
0174 1565 4063 5669 6877 8641
0477 1799 4111 5681 6897 8673
0495 1888 4127 5734 6926 8870
0620 2117 4140 5912 7247 9029
0657 2125 4322 6005 7252 9261
0678 2306 4447 6079 7290 9277
0720 2500 4480 6167 7314 9541
0736 2504 4545 6220 7315 9549
0774 2587 4684 6266 7341 9556
0886 2975 4783 6272 7460 9618
0972 2978 4822 6293 7579 9638
1009 3134 4865 6334 7641 9761
1065 3171 4878 6469 7674 9812
1124 3672 5240 6488 7854 9905
1253 3847 5390 6513 8054
1354 3888 5431 6803 8059

SWARNALAXMI SERIES Dr No:5
1st Prize Rs.100000/- 169603
2nd Prize Rs.7000/- 93546
3rd Prize Rs.3500/-
14269 25118 25328 25553 36876
47362 58302 69177 71699 82819
4th Prize Rs.200/-
2062 2928 3398 4275 5758
6253 6615 6988 8244 9758
5th Prize Rs.100/-
1723 3290 4274 5587 6704
8114 8685 8894 8965 9238
6th Prize Rs.50/-
0048 1768 2775 4458 6242 8047
0174 1773 2803 4613 6279 8191
0323 1814 2867 4946 6330 8421
0374 1930 2968 5007 6382 8440
0418 1957 3049 5029 6418 8452
0450 1998 3107 5095 6502 8637
0643 2122 3176 5105 6554 8874
0687 2142 3185 5219 6579 8987
0708 2243 3194 5244 6680 9182
0710 2268 3218 5260 6685 9438
0725 2271 3234 5262 6820 9557
0795 2336 3749 5335 6925 9784
0881 2517 3920 5432 6950 9864
1415 2543 3957 5490 7466 9928
1493 2553 4092 5540 7637 9930
1579 2719 4215 5835 7786
1736 2760 4251 6019 7842

LION SERIES Dr No:5
1st Prize Rs.100000/- 292570
2nd Prize Rs.7000/- 81383
3rd Prize Rs.3500/-
13176 13930 24126 24610 35492
46321 57371 57851 68583 79697
4th Prize Rs.200/-
1934 3369 3636 4881 5461
5977 7581 8051 9727 9964
5th Prize Rs.100/-
2471 2820 5685 5687 5704
7026 7286 8540 9407 9662
6th Prize Rs.50/-
0167 2420 4187 5787 6749 8248
0408 2566 4194 5856 6838 8312
0451 2617 4202 5888 7034 8402
0603 2771 4470 5966 7308 8548
0835 2794 4495 6075 7386 8641
1331 2889 4675 6134 7450 8710
1394 2967 4685 6136 7488 9025
1473 3008 4777 6172 7571 9045
1522 3081 4785 6293 7599 9191
1553 3396 4827 6388 7749 9208
1556 3464 5064 6391 7791 9241
1688 3539 5082 6393 7903 9335
2064 3698 5084 6423 8022 9465
2157 3716 5340 6625 8061 9934
2222 3941 5444 6628 8094 9982
2307 4025 5485 6664 8108
2331 4082 5713 6686 8113

6th Prize Rs.50/-
0039 1437 2581 5602 7268 8919
0102 1453 2745 5784 7281 8975
0170 1556 2864 5913 7486 8982
0294 1580 3041 6025 7620 8985
0407 1703 3070 6162 7660 9211
0454 1716 3312 6220 7876 9215
0505 1754 3619 6232 7967 9223
0618 1798 3636 6424 7983 9335
0711 1861 3691 6751 8047 9387
0746 1913 4196 6892 8086 9523
0756 1990 4971 6909 8309 9560
0910 2056 5013 6923 8316 9673
1071 2084 5111 6925 8342 9678
1100 2354 5191 7028 8584 9737
1209 2371 5319 7083 8608 9901
1243 2534 5426 7225 8816
1435 2556 5454 7234 8880

6th Prize Rs.50/-
0057 2017 3657 5245 7194 8358
0165 2039 3769 5504 7364 8710
0232 2051 3803 5688 7369 8717
0482 2062 3882 5769 7372 8754
0522 2089 3895 5866 7384 8772
0668 2160 3946 5869 7470 8860
0803 2305 4082 6061 7515 9262
0920 2457 4390 6180 7590 9271
1110 2513 4435 6356 7605 9296
1326 2561 4530 6501 7798 9320
1343 2616 4565 6618 8065 9392
1501 2719 4876 6746 8068 9535
1634 2892 4878 6788 8124 9717
1953 3411 4898 6833 8181 9783
1955 3515 5031 6838 8278 9832
1980 3537 5140 6994 8288
1985 3580 5172 7033 8309


# ప్రైవేటు భాగస్వామ్యం

>> భావిస్తోంది.ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ గతంలో ఆర్‌అండ్‌బీ ముఖ్య కార్యదర్శిగా ఉన్నప్పుడు ఆయన నేతృత్వంలో రహదారుల అభివృద్ధికి ఓ నివేదిక రూపొందించారు. గనులు, రవాణాశాఖల ద్వారా ప్రభుత్వానికి వచ్చే రాబడిలో చెరో 10 శాతం చొప్పున రహదారుల అభివృద్ధికి కేటాయించాలని సూచించారు. అలాగైతే అన్ని రహదారులను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయొచ్చని 2018-19 లో నివేదిక రూపొందించారు. ఇప్పుడీ నివేదిక అంశాన్ని కూడా త్వరలో సిఎం వద్ద జరిగే సమావేశంలో ప్రస్తావించే అవకాశం ఉందని తెలుస్తోంది. సిఎం చంద్రబాబు ఆదేశాలను అనుసరించి అధికారులు వీటిపై పలు ప్రతిపాదనలు సిద్ధంచేస్తున్నారు. ముఖ్యంగా వాహన రద్దీ ఎక్కువగా ఉన్న రోడ్లను ఎంపికచేసి, వాటిని 7-10 మీటర్ల మేర విస్తరించేందుకు ప్రతిపాదిస్తున్నారు. టెండర్లు పిలిచి, గుత్తేదారులకు ఆయా రహదారుల విస్తరణతోపాటు కొంతకాలం నిర్వహణ కూడా అప్పగించనున్నారు. ఇందుకయ్యే వ్యయాన్ని గుత్తేదారు టోల్ రూపంలో వసూలు చేసుకునేందుకు వీలుకల్పించే అవకాశాలను పరిశీలిస్తున్నారు. ఒక వేళ విస్తరణకు అయ్యే వ్యయం మేరకు టోల్ వచ్చే అవకాశం లేకపోతే ఆ మిగిలిన మొత్తాన్ని వయబులిటీగ్యాప్ ఫండ్ రూపంలో ప్రభుత్వం సర్దుబాటు చేసేలా చూడాలని భావిస్తున్నారు. రాష్ట్ర రాహదారుల్లో కొన్నింటి పునరుద్ధరణకు కూడా పిపిపి విధానం అమలుచేస్తే ఎలాఉంటుందనేది పరిశీలిస్తున్నారు. జాతీయ అనుసంధాన రహదారులు, ప్రధాన పట్టణాలు,నగరాలకు మధ్య రహదారుల విషయంలోను ప్రభుత్వం చర్యలు చేపట్టింది

**దళితులకు ఆర్థిక భద్రత కల్పించే కార్యక్రమాలు చేపట్టండి**

ఆర్థికంగా అత్యంత వెనుకబాటులో ఉండే దళిత వర్గాలకు ఆర్థిక భద్రత కల్పించే కార్యక్రమాలు రూపొందించాలని అధికారులకు సిఎం చంద్రబాబు నాయుడు సూచించారు. సోషల్ వెల్ఫేర్ శాఖపై ముఖ్యమంత్రి సచివాలయంలో రివ్యూ చేశారు. ఈ సందర్భంగా శాఖ పనితీరు, వివిధ పథకాల అమలుపై అడిగి తెలుసుకున్నారు. 2014 నుంచి 2019 మధ్య తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిథి, సివిల్ సర్వీస్ శిక్షణ కోసం ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం, బెస్ట్ అవెయిలబుల్ స్కూల్స్, చంద్రన్న పెళ్లికానుక వంటి పథకాల ద్వారా వేల కుటుంబాలకు లబ్ధి చేకూరిందని అయితే తరువాత వచ్చిన వైఎస్సార్సీ ప్రభుత్వం ఈ పథకాలను నీరుగార్చిందని సిఎం అన్నారు. బడుగు, బలహీన వర్గాలను ఆర్థికంగా నిలబెట్టేందుకు ఉపయోగపడే వారిని పేదరికం నుంచి బయటపడేసే పథకాలను రద్దు చేయడం వల్ల ఆ వర్గానికి తీరని నష్టం జరిగిందని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సోషల్ వెల్ఫేర్ శాఖకు కేటాయించిన నిధుల్లో 83 శాతం ఖర్చు చేస్తే వైఎస్సార్సీ ప్రభుత్వంలో కేవలం 67 శాతం మాత్రమే నిధులు ఖర్చు చేశారని అధికారులు వివరించారు. రోజువారీ కష్టంపై బతికే, అత్యంత పేదరికంతో ఉండే ఈ వర్గానికి మళ్లీ ఊతంగా నిలవాల్సిన అవసరం ఉందని వారిని పేదరికం నుంచి బయల పడేసేందుకు అవసరమైన కార్యక్రమాలు రూపొందించాలని సిఎం అన్నారు. విద్య, ఉపాధి అవకాశాల ద్వారా వారి జీవితాల్లో మార్పులు తేవచ్చని సిఎం అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి, అధికారులు పాల్గొన్నారు.

**ఇన్నర్‌రింగ్ రోడ్డు ప్రతిపాదనను పరిశీలిస్తున్న ప్రభుత్వం**

ఎపి రాజధాని అమరావతిపై దృష్టి సారించిన ప్రభుత్వం తాజాగా మరో కీలక ప్రతిపాదనలను పరిశీలిస్తోంది.ఆ దిశలో సిఎం చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా అధికార యంత్రాంగం నగరానికి శోభను తీసుకుని వచ్చే రీతిలో ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం అంశంపై దృష్టి సారించింది. విజయవాడ తూర్పు బైపాస్‌కి ఎడంగా, కనీసం 20 కిలో మీటర్లు దూరం నుంచి ఇన్నర్ రింగ్ రోడ్డు వెళ్లే విధంగా ఎలైన్‌మెంట్ సిద్ధం చేయనుంది.ఇందుకు సంబంధించి భూసేకరణ విధానంలోను మార్పుల దిశగా యోచన చేస్తోంది.టిడిపి 2014-19 మధ్య అధికారంలో ఉన్న సమయంలో సుమారు 180 కిలో మీటర్లు అమరావతి రింగ్‌రోడ్డుతో పాటు సుమారు 97.5కిలో మీటర్లు పొడవైన ఇన్నర్‌రింగు రోడ్డు ప్రతిపాదనలు సిద్ధం చేసారు.అమరావతి, విజయవాడ చుట్టూ,తాడేపల్లి.,మంగళగిరిలతో పాటు,ఉమ్మడి కృష్ణా.గుంటూరు జిల్లాల పరిధిలోని పలు గ్రామాలు ఐఆర్‌ఆర్‌ఆర్ లోపలికి వచ్చేలా ప్లాన్స్ సిద్ధం చేసారు.తరువాత ఈ అంశాలకు అనంతరం వచ్చిన ప్రభుత్వం బ్రేక్ వేసింది.కొత్త ప్రభుత్వం తిరిగి ఐఆర్‌ఆర్‌పై దృష్టి పెట్టింది.

# నిత్యావసరాల ధరలు

>> ఆర్డీవోలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

స్థానికం ఉండే మిల్లర్లు, హాల్‌సెల్, రిటైల్ వ్యాపారులను సమన్వయం చేసుకుని ధరలను నియంత్రించే దిశలో చర్యలు చేపట్టాలన్నారు.ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిత్యావసర వస్తువులను తగ్గించడం ఇది రెండవ పర్యాయం.ప్రస్తుతం బియ్యం,కందిపప్పు ధరలను అదుపులో చేసిన ప్రభుత్వం ఉల్లి, టమోటో,మంచినూనె చింతపండు ధరలను తగ్గించి విక్రయించే దిశలో చర్యలు తీసుకుంటుంది. ప్రజలు నిత్యావసర వస్తువుల కొనుగోలుకు ఇబ్బంది పడకుండా,వారికి ఆర్థిక భారం తగ్గించే దిశలో కార్యచరణ చేపట్టింది.

## వారం - వర్జ్యం

తేది : 01-08-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
ద్వాదశి మ.3.29
మృగశిర ఉ.10.23
వర్జ్యం రా.6.59-8.38
దు.ఉ.10.12-11.04,
2) మ.3.22-4.14
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** ఆరోగ్యం పట్ల మెలకువ చాలా అవసరం. మాటల చాతుర్యంతో వ్యవహరించి పనులు పూర్తి చేస్తారు.

**వృషభం :** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుండును.దీర్ఘకాలిక సమస్యలు కొంతవరకు తీరుతాయి.

**మిథునం:** భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం లభిస్తుంది

**కర్కాటకం :** సంతానం అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు.

**సింహం :** జీవిత భాగస్వామి నుండి సహాయ సహకారాలు అందిస్తారు. తండ్రి నుండి ఆస్తి లాభం పొందుతారు.

**కన్య :** సన్నిహితుల నుండి ఆహ్వానాలు అందుతాయి. గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

**తుల :** చాకచక్యంగా మాట్లాడి ముందుకు సాగుతారు. చేపట్టిన పనులు నిదానంగా పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. పెట్టుబడులకుతగిన లాభాలు పొందుతారు.

**ధనుస్సు:** ఆర్థిక వ్యవహారాలలో లాభాలు పొందుతారు. నూతన పనులకు శ్రీకారం చుడతారు.

**మకరం:** రుణాలు తీరి ఊరట చెందుతారు. భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**కుంభం :** వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి చెందుతారు. ఉద్యోగాలలో ఇంక్రిమెంట్లు పొందుతారు.

**మీనం :** రాజకీయ, కళారంగాల వారికి యోగదాయకం వుంటాయి. బాకీలు వసూలవుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

1-8Pg3exHMNWJQEKLR.qxd:1-8Pg3exHMNWJQEKLR.qxd 1/1/02 6:31 AM Page 1



# మచిలీపట్నం బీచ్‌కి జాతీయ స్థాయి గుర్తింపు

## గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర



మంగినపూడి బీచ్‌ను పరిశీలిస్తున్న గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ, జూలై 31, ప్రభాతవార్త ప్రతినిధి:** మచిలీపట్నం(బందరు)కు మణిహారంగా నిలిచే మంగినపూడి తీరాన్ని దేశంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలకు పోటీగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రతినిధి కిరణ్ తో కలిసి మంగినపూడి బీచ్ సందర్శించారు. వసతులు, రక్షణ చర్యలు గురించి పర్యాటకులను అడిగి తెలుసుకున్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో బీచ్‌లో అనేక అభివృద్ధి పనులు చేయకపోగా ఉన్న పనుల్ని కూడా నాశనం చేశారు. మట్టి అమ్ముకుని బీచ్ పరిసరాలను నాశనం చేశారు. తీర ప్రాంతంలో విధ్వంసం సృష్టించారు. కూటమి అధికారంలోకి వచ్చాక మంగినపూడి బీచ్ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నాం అన్నారు. త్వరలోనే ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో బీచ్ పరిసరాల్లో సదుపాయాలు కల్పిస్తాం అన్నారు. అవసరమైన మేరకు హోటల్స్, రెస్టారెంట్స్, బీచ్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం, భద్రతతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. వచ్చే జగన్ పాలనలో పర్యాటకాన్ని పడకేయించారు. అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ అథారిటీతో కలిసి వసతులు కల్పిస్తాం దేశంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలకు పోటీగా మంగినపూడి బీచ్ అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.



## భక్తుల సౌకర్యార్థం డిజిటల్ సదుపాయం, పొదుపునకు సోలార్ విధానం

### శ్రీకాళహస్తీశ్వరాలయంలో సమూల మార్పులు - శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,జూలై 31 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలో వెలసిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాబోవు రోజుల్లో భక్తుల సౌకర్యార్థం డిజిటల్ టిక్కెట్లు కొనుగోలుతో పాటు ఆన్ లైన్ సదుపాయం కల్పిస్తున్నామని అలాగే దేవస్థానానికి విద్యుత్ బిల్లు తడిసిమోపెడంత వస్తుండటంతో పొదుపు దృష్ట్యా సోలార్ సిస్టంను అమలుకు చర్యలు తీసుకుంటున్నామని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన ఆలయ పరిపాలనా భవనంలో అధికారులతో సమీక్షించారు. వివిధ అంశాలకు సంబంధించి అభివృద్ధికి సంబంధించి సమీక్షించారు. మాస్టర్ ప్లాన్ అమలుకు సంబంధించిన అవరోధాలను అమలుకు సంబంధించిన అంశాలను ఇంజనీరింగ్ విభాగం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.దేశ విదేశాల్లో శ్రీకాళహస్తీశ్వరుని ప్రాశస్త్యం మెరుగుపరుదేలా అధికారులుసిబ్బంది పని చేయాలని సూచించారు. ఇక్కడ పని చేసే వారిలో భక్తి భావం ఉండాలి తప్ప వ్యాపారధోరణి ఉండరాదన్నారు. భక్తుల్ని భగవంతులుగా చూసినపుడు ఆయనే మనకు సకల సంపద వరాలిస్తాడని గుర్తించాలన్నారు. శ్రీకాళహస్తీశ్వరుడు భోళాశంకరుడు మొక్కిన్లోని వారికి వరాలిచ్చే దేవుడని గుర్తించుకోవాలని సునిశితంగా హెచ్చరించారు. శ్రీకాళహస్తీశ్వ రాలయానికి సంబంధించి కొందరు భక్తుల్ని మోసం చేస్తున్నట్లు ఆరోపణలు వెలుగు చూస్తున్నాయి. అయితే ఈ మోసాలను అరికట్టడానికి దేవస్థానం త్వరలో డిజిటల్ విధానాన్ని అమలు పరచుటకు నివేదికలు రూపొందిస్తున్నట్లు వివరించారు. టిక్కెట్లను కూడా డిజిటల్ విధానంలో అమలుకు సూచిదామన్నారు. రేణిగుంట విమానాశ్రయం లోనే భక్తులు సేవా,పూజా టిక్కెట్లు కొనుగోలు చేసుకునేందుకు 'ప్రత్యేక కౌంటర్ ఏర్పాటుకు' చర్యలు తీసుకుంటున్నామని సుధీర్‌రెడ్డి వివరించారు. విమానం దిగుతూనే సేవల టిక్కెట్లు కొనుగోలు చేసి నేరుగా దేవస్థానం వచ్చి పూజలు జరుపుకునే విధానం సమాచారాన్ని కల్పిస్తున్నట్లు వివరించారు. ప్రస్తుతం శ్రీకాళహస్తీశ్వ రాలయంలో రోజుకు రాహుకేతుదోష నివారణ పూజలు 5 నుంచి 10 వేల లోపల జరుగుతున్నాయని వాటిని 50వేలకు పెంచుటకు అవసరమైన వేదికను రూపొందిస్తున్నట్లు తెలిపారు.

# ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను కలిసిన సుగాలీ ప్రీతి తల్లి పార్వతి



ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు తమ సమస్యను వివరిస్తున్న సుగాలీ ప్రీతి తల్లి పార్వతి కుటుంబసభ్యులు

**విజయవాడ,జూలై31,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించి సుగాలీ ప్రీతిపై అత్యాచారం. దారుణ హత్య ఘటనల్లో తమకు న్యాయం జరుగలేదని ఆమె తల్లి పార్వతి ఆవేదన వ్యక్తం చేసింది.సీబీఐ ఎంక్వరీ జీవోకే పరిమితమైనట్లు తెలిపింది.పార్వతి ఈ విషయంపై ఉప ముఖ్యమంత్రిపవన్ కళ్యాణ్‌ని కలిసి వినతి పత్రం అందించారు. తమ అమ్మాయి సుగాలీ ప్రీతిపై అఘాయిత్యానికి పాల్పడి హత్య చేసిన కేసును సీబీఐకి అప్పగిస్తూ గత ప్రభుత్వం జీవో ఇచ్చింది. అయితే సీబిఐ వరకూ కేసు వెళ్లలేదు అని సుగాలీ ప్రీతి పార్వతి కన్నీటి పర్యంతమవుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి వినతి పత్రం అందించారు.మంగళగిరిలో పవన్ కళ్యాణ్ ని తన కుటుంబంతో కలసి వినతి పత్రం ఇచ్చి ఆవేదన వ్యక్తం చేశారు. తమ బిడ్డకు జరిగిన అన్యాయం మరే ఆడ బిడ్డకు జరగకుండా చూడాలని కోరారు. సీబీఐ దర్యాప్తు ప్రారంభించేలా చర్యలు, తీసుకోవాలని ఎన్నోసార్లు విజ్ఞప్తి చేసినా స్పందన రాలేదన్నారు. ఈ కేసు విషయంలో తమకు న్యాయం చేయాలని కోరారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందిస్తూ సుగాలీ ప్రీతి కేసు విషయంలో ఆమె తల్లి పార్వతి పోరాటానికి అండగా నిలుస్తానని స్పష్టం చేసారు. ఈ విషయంపై పోలీసు అధికారులతో మాట్లాడతానని తెలిపారు. ఈ కేసుపై తన అవగాహన ఉందన్నారు, గత ప్రభుత్వ చిత్తశుద్దిలోపానికి సుగాలీ ప్రీతి ఉదాంతం ఉదాహరణ అన్నారు.ఈ కేసును తాను చాలా సీరియస్ తీసుకుంటానన్నారు.తప్పకుండా సుగాలీ ప్రీతి కుటుంబానికి న్యాయం చేస్తానని ఆమె తల్లికి పవన్ తెలిపారు.

## నందిగాం గురుకులంలో విద్యార్థిని ఆత్మహత్య

**శ్రీకాకుళం, జూలై 31 ప్రభాతవార్త** శ్రీకాకుళం జిల్లా నందిగాం అంబేద్కర్ గురుకులంలో ఇంటర్ విద్యార్థిని ఉరి వేసుకుని బుధవారం ఆత్మహత్యకు పాల్పడింది. కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం సీఈసీ చదువుతున్న అక్షిత (16) అనే విద్యార్థిని వసతి గృహం కిటికీకి చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది ఆమెది కొత్తూరు మండ లం పారాపురం కొత్తూరు సమీపంలో మహా సింగి గ్రామం కాగా వసతి గృహం మరుగు దొడ్ల సమీపంలో ఆత్మహత్య చేసుకుంది. వెం టనే పోలీసులకు సమాచారం అందించగా పోలీ సులు వచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఇంటర్నేషనల్ స్టూడెంట్ సెల్ డైరెక్టర్‌గా పద్మావతి

## - ఉమెన్స్ స్టడీస్ డైరెక్టర్‌గా పద్మజ - కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్స్‌గా శివప్రసాదరావు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూలై 31,ప్రభాతవార్త :** వరి ్సటీలోని ఇంటర్నేషనల్ స్టూడెంట్ సెల్ (ఐఎస్‌సి) నూతన ఇన్‌చార్జీ డైరెక్టర్‌గా ప్రొఫెసర్ పి.పదా ్మవతి (జువాలజీ), ఉమెన్స్ స్టడీస్ సెంటర్ ఇన్‌చార్జీ డైరెక్టర్‌గా డాక్టర్ ఈ.వి.పద్మజ(హిస్టరీ)లు నియమితు లయ్యారు.ఈ మేరకు బుధవారం ఇన్‌చార్జీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కె.గంగాధరరావు నియామక ఉత్తర్వులు అందజేశారు. అలాగే కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ (సిఈ) గా ఆలపాటి శివప్రసాద ్‌రావును నియమించారు. తమపై నమ్మకంతో పదవీ బాధ్యతలు అప్పగించిన విసి ప్రొఫెసర్ గంగాధరరావుకు, రెక్టార్ ప్రొఫెసర్ కె. రత్న షీలామణి లకు ధన్యవాదాలు తెలిపారు. యూనివరి ్సటీ అభివృద్ధికి కృషిచేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో నూతన రైలు మార్గాలకు తుది భూ సేకరణ సర్వే

## - రైల్వే బోర్డుకు ప్రతిపాదనలు..

**గుంతకల్లు రైల్వే, జులై 31 ప్రభాతవార్త** విభజిత తెలుగు రాష్ట్రాల అభివృద్దిని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ వివిధ ప్రాంతాలను కలుపుతూ నూతన రైలు మార్గాలను నిర్మించేందుకు శ్రీకారం చుట్టింది.



రైలు మార్గాల ఇమేజ్

**పురోగతిలో ఉన్న రైలు మార్గాల సర్వేలు :** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో పురోగతిలో ఉన్న తుది భూ సేకరణ సర్వేపురోగతిలో ఉన్న రైలు మార్గాల వివరాలు ఇలా ఉన్నాయి. ముద్దనూరు-పులివెందుల-ముదిగుబ్బ-సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి)ల మధ్య 110 కిలోమీటర్లు, కర్నూలు-అనంతపురం జిల్లాలోని ఎర్రగుడి-గుత్తియార్డ్‌ల మీదుగా 12 కి.మీల రైల్ ఓవర్ రైల్ (ఆర్ఓఆర్) నిర్మాణపు పనులు, ఓబుళవారిపల్లి-గుంతకల్లు మధ్య 256 కిలోమీటర్ల మేర మూడు,నాల్గవ రైలు మార్గాలను, గుంతకల్లు-వాడి మధ్య 230 కిలోమీటర్ల మర మూడవ, నాల్గవ రైలు మార్గాలను, గుంతకల్లు-బళ్లారిల మధ్య 50 కిలోమీటర్ల మూడవ, నాల్గవ రైలు మార్గాలను, సూలేహళ్లి-షాహాబాద్‌ల మధ్య 13 కిలోమీటర్లు, హద్దినగుడు-బళ్లారి కంటోన్‌మెంట్‌ల మధ్య 50 కిలోమీటర్లు, మల్లప్పగేట్ నుంచి (ముంబై-చెన్నై ప్రధాన రైలు మార్గాల మీదుగా ) పడమటి గుంతకల్లు మధ్య 10 కిలోమీటర్ల మేర ఫ్లైఓవర్ (రైలు ఓవర్ రైల్) నిర్మానానికి సంబంధించి సమగ్రసర్వేను నిర్వహించి రూ. 204.55 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టేందుకు రైల్వే బోర్డుప్రతిపాదనలు పంపారు. ఓర్వకల్లు, హుస్సేనాపురం, బుగ్గానిపల్లి సిమెంట్ నగరలను కలుపుతూ దూపాడు-బేతంచెర్ల మధ్య 47.61 కిలోమీటర్ల నూతన రైలు మార్గం నిర్మించేందుకు రైల్వే శాఖ సన్నాహాలు చేస్తోంది.

**రైల్వే బోర్డుకు సమర్పించిన సర్వే నివేదికలు : గద్వాల-మాచర్ల మధ్య 184.2 కి.మీ నూతన రైలు మార్గం :** విష్ణుపురం(మాచెర్ల)-వినుకొండ-65.98 కి.మీల మధ్య నూతన రైలు మార్గం, జగ్గయ్య పేట టౌన్(మాతంపల్లి)-మిర్యాలగూడల మధ్య 36.7 కి.మీల నూతన రైలు మార్గం, తెనాలి-రేపల్లె 33.85 డబ్లింగ్ లైన్ నిర్మాణానికి, నర్సాపూర్-మచిలీపట్నం మధ్య 73.99 కి.మీల నూతన రైలు మార్గానికి రూ.1540.62 కోట్ల రూపాయల వ్యయంతో, మహబూబ్‌నగర్-గుత్తి మధ్య 213.41కి.మీల డబుల్ లైన్ రైలు మార్గానికి, సింగరాయకొండ-కనిగిరి-66.53 కి.మీల నూతన రైలు మార్గానికి కడప బైపాస్ లైన్ 5,885, ధర్మవరం-బళ్లారిల మధ్య 124.70 కి.మీటర్ల నూతన రైలు మార్గానికి సంబంధించిన సర్వేలను పూర్తి చేసి, పనులు చేపట్టేందుకు రూ.3557.92 కోట్ల రూపాయల అంచనాలతో ఆమోదం నిమిత్తం రైల్వే బోర్డుకు పంపినట్లు రైల్వే మార్గాల సమాచారం.

# 96 మంది డీఎస్పీలు బదలీ, 57 మంది డిఎస్పీలకు పోస్టింగ్ నిల్

**విజయవాడ.జూలై31,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారీగా డీఎస్పీలను బదిలీ చేసింది. మొత్తం 96 మంది డిఎస్పీలను ప్రభుత్వం ట్రాన్స్ ఫర్ చేసింది.గత ప్రభుత్వంలో పలు ఆరోపణలను ఎదుర్కొన్న 57మంది డిఎస్పీలను హెడ్ క్వార్టర్‌కు రిపోర్టు చేయాలని ఆదేశించింది. ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు ఆ మేరకు ఉత్తర్వులు జారీ చేసారు.గత ప్రభుత్వహయంలో ఆధికార పార్టీ నేతలతో చనువుగా వ్యవహారించడంతో పాటు,వారి చెప్పుచేతల్లో ఈ 57 మంది డిఎస్పీలు ఉండేవారనే అభియోగాలున్నాయి.అధికార పార్టీ నేతలు చెప్పినట్లు విపక్షాలు వేధింపులకు గురిచేసిన వారి జాబితాను స్దానచలనం నివేదికతో జతపర్చినట్లు చెబుతున్నారు.మొత్తంగా 96 మందిని స్దానం చలనం చేయగా వారిలో వివాద రహితమైన అధికారులకు డీఎస్పీలు,ఇతర పోలీసు విభాగాల అధికారులుగా ప్రభుత్వం నియమించింది.డీజీపీ బదిలీ చేసిన వారిలో సీఐడీ. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సు మెంట్‌తో పాటు ఇతర విభాగాల అధికారులు ఉన్నారు.ఏపీ ప్రభుత్వం ఇప్పటికే గత ప్రభుత్వంలో వివాద స్పదంగా వ్యవహరించిన ఐపీఎస్.ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది.దగ్గర,దగ్గర రెండు క్యాడర్‌లకు చెందిన 40 మందిని సాధారణ పరిపాలన విభాగ పరిధిలోకి తీసుకుంది.

BAJAJ FINSERV

## బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన

### బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

### రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యూవెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.
(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.
(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(10-08-24) అనకపల్లి - భార్గవి ప్లాజా; PBV8SGL7914455, 7942969, 7971401, 8016361, 8030286, 8057038, 8129374, 8171694. గుంటూర్ - అరుండేల్‌పేట్; PEK1SGL7762106, 7818833, 7818451, 7829572, 7971852, 8041897, 8090810. హిందూపూర్ - ధన లక్ష్మి రోడ్; PEG4SGL7760870, 7929146, 8135365, 8156711. నెల్లూరు; P468SGL7791402, 7791698, 7784147, 7791557, 7830129, 7857418, 7928946. రైల్వే - కోడూరు నేతాజీ రోడ్; PW04SGL7792106, 7829450, 7844736, 7844574, 8023544, 8169749. రాజమండ్రి - దేవీ చౌక్; P467SGL7755968, 7829422, 7875537, 7957507, 8087983, 8149665. తిరుపతి - తిలక్ రోడ్; PMB9SGL7759505, 7820538, 7822867, 7835428. వైజాగ్ - హెచ్‌బీ కాలనీ; PI58SGL7775323, 7900956, 8063723, 8093721, 8130808, 8131845, 8147360. (12-08-24) భీమవరం - ప్రకాష్ చౌక్; PEG7SGL7775290, 7790299, 7819862, 7915553, 8094911, 8121896. గుంటూర్ - కొత్తపేట; P73FSGL7906828, 7932565, 7954603, 7956521, 7965452, 8106250, 8107132, 8107424. నెల్లూరు - నవాబ్‌పేట్; PXB4SGL7192148, 7376390, 7390338, 8014224, 8108679, 8117218, 8125847, 8136235. పీలేరు - కడప రోడ్; PEG3SGL7892548, 7936544, 7958128, 8106158, 8163575, 8171777. శ్రీకాకుళం - రామలక్ష్మణ జంక్షన్; P525SGL7761554, 7761374, 7768944, 8022262, 8069632. శ్రీకాళహస్తి - మైన్ రోడ్; PX96SGL7507502, 7627662, 7660772, 7847853, 7885790, 8000994, 8042375. తుని - సినిమా రోడ్; P6I3SGL7762947, 7790657, 7791495, 7856849, 7953312, 8068783, 8158915, 8167893. విజయవాడ - గవర్నర్‌పేట్; PMB7SGL7837486, 7837906, 8064128, 8108468, 8119629. విజయవాడ - గురునానక్ కాలోనీ; PA76SGL7661317, 8080843, 8080698, 8080548, 8080151. (13-08-24) అమలాపురం - మైన్ రోడ్; P5T2SGL7770327, 7792638, 7787054, 7816163, 7835145, 7841904, 7971452, 8015960, 8022261. అనంతపూర్ - సుభాష్ రోడ్; P567SGL7806162, 7837264, 7917570, 7932664, 7932053, 7953970, 7952847, 7993263, 8000371, 8091069, 8104073, 8175052. కడప - భాగ్యనగర్ కాలనీ; P583SGL7842024, 7880753, 7887644, 7887874, 7939346, 8000241, 8025078, 8055458, 8055912. కాశీబుగ్గ - కేటీ రోడ్; P6X9SGL7783913, 7801240, 7956842, 7966307, 8091037, 8138994, 8138812, 8150849. నెల్లూరు - వేదయపాలెం; PXB5SGL7783964, 7808441, 7808804, 7808223, 7808637, 7941415, 7940854, 7941178, 7979603, 8001825, 8055148, 8054624, 8091920, 8094399, 8152446, 8176112. ఒంగోలె అద్దంకి - బస్ స్టాండ్ సెంటర్; P564SGL7775717, 7791828, 7875782, 7888221, 7888018, 7940205, 7936415, 7940060, 7939813, 8000415, 8160412. తిరుపతి - ఆర్‌సీ రోడ్; PNB2SGL7049713, 7902660, 7915452, 7956533, 7970361, 7992634, 8102256, 8149793. వైజాగ్ - మద్రిపాలెం; PI94SGL7756813, 7816613, 7943363, 7943208, 7973124, 7970096, 7996502, 7999316, 8006374, 7999648. వైజాగ్ - కొత్త గాజువాక; PI53SGL7719278, 7758208, 7758402, 7757954, 7784795, 7878618, 7877903, 7989425, 7995796, 8107269, 8120223, 8122386, 8135254, 8169303. (14-08-24) ఏలూరు - వసంత్ మహల్ స్ట్రీట్; PEG8SGL7760146, 7812712, 7850005, 8041749, 8061537, 8091442, 8148870. కాకినాడ - జగన్నాయిక్‌పూర్; P469SGL7761304, 7814925, 7904726, 8024418, 8041532, 8083475, 8108116, 8108257, 8131614, 8142915. మదనపల్లె - ఎన్‌టీఆర్ సర్కల్; P6Q8SGL7485109, 7495478, 7606016, 7744719, 7744878, 7760776, 7794248, 7835140, 7847935, 7894816, 7928819, 7954606, 7954337, 7995599, 7996129, 8035557, 8105797, 8122315, 8151989, 8152176, 8174434, 8174227. సూళ్లూర్‌పేట - పాండు రంగ స్ట్రీట్; PBW7SGL7776350, 7784161, 7814477, 7856365, 7860720, 7877864, 7940106, 7943663, 7938674, 7940387, 7937137, 7966589, 7996117, 7996376, 8006514, 8021649, 8022228, 8081758, 8144197, 8170906. తాడిపత్రి - యల్లనూర్ రోడ్; P6F5SGL7812541, 7855383, 7855907, 7960148, 8003685, 8025049, 8028081, 8040667, 8050374, 8049795, 8104163, 8100258, 8107955, 8122005, 8120980, 8145919, 8143575. తెనాలి - గాంధి చౌక్; P5L0SGL7807249, 7807521, 7807616, 7807146, 7800134, 7807339, 7816186, 7814197, 7848244, 7991352, 8080954. తిరుపతి - బైరాగి పట్టెడ; PMB8SGL7468260, 7905777, 7918876, 7919232, 7919045, 7919361, 7918711, 7942531, 8000446, 8000659. విజయవాడ - భవానీపురం; PMB1SGL7843402, 7861870, 7860489, 7890324, 7893881, 7889417, 7891664, 7895226, 7942760, 8030285, 8053947, 8172636. వైజాగ్ - కంచర పాలెం; PI54SGL7537033, 7770306, 7788963, 7799545, 7836685, 7913597, 7933392, 8000806, 8014283, 8024404, 8083054, 8132358, 8161606, 8175703, 8176517, 8170770. (16-08-24) చీరాల - సంత బజార్; P6R9SGL7759475, 7754833, 7774838, 7863305, 7880368, 7886178, 7902481, 7927563, 7927923, 7957784, 7994818, 7995928, 7996220, 7994492, 8133641. గుడివాడ; P563SGL6282590, 7872999, 7892426, 7917474, 7991193, 7991426, 8001300, 8055380, 8104208, 8117524, 8133952, 8148575. తణుకు - వేల్పూరు రోడ్; P6I4SGL7759306, 7755151, 7804023, 7819746, 7821696, 7813562, 7820596, 7816152, 7955342, 7953487, 8151251. విజయవాడ - చిట్టి నగర్; PMB3SGL7776125, 7793628, 7806264, 7837390, 7837100, 7837255, 7891168, 8014252, 8017598, 8017432, 8022280, 8120422. (17-08-24) విజయవాడ - సత్యనారాయణపురం; PMB4SGL7834837, 7918550, 7912525, 7918637, 7919008, 7918448, 7918800, 7912421, 8079944, 8082755, 8082597, 8082168, 8092574. వైజాగ్; P408SGL7760564, 7761253, 7757324, 7776456, 7774073, 7785799, 7785407, 7786699, 7786527, 7789906, 7791942, 7786265, 7819976, 7813895, 7820271, 7818837, 7814204, 7818219, 7819093, 7827816, 7829542, 7833017, 7846725, 7845820, 7846272, 7849877, 7848996, 7847234, 7847439, 7863394, 7861744, 7859420, 7864567, 7859554, 7861457, 7861399, 7861999, 7881283, 7878090, 7877478, 7881806, 7881509, 7876253, 7877815, 7887155, 7886786, 7887360, 7887530, 7888167, 7887893, 7887761, 7887658, 7887996, 7903478, 7916018, 7918553, 7918453, 7939925, 7939700, 7940679, 7936933, 7956129, 7956046, 7956355, 7956825, 7955869, 7981042, 7979746, 7978153, 7978003, 7990317, 8006522, 8011647, 8043467, 8038186, 8051104, 8050006, 8082371, 8082580, 8081052, 8091177, 8112592, 8111303, 8111041, 8106427, 8102737, 8111100, 8110348, 8124002, 8123865, 8123688, 8136711, 8132309, 8144570, 8148562, 8143517, 8146422, 8149264, 8173833, 8169799, 8173627, 8173415. విజియనగరం - పోర్ట్ ఏ జీ రోడ్; P470SGL7457343, 7481442, 7703955, 7770612, 7803099, 7829209, 7829960, 7851320, 7876965, 7895506, 7888100, 7904679, 7899851, 7973056, 7995233, 8031717, 8061716, 8117694, 8173332. (20-08-24) విజయవాడ - అజీత్ సింహ్ నగర్; PLB9SGL7757945, 7801930, 7830100, 8089232. విజయవాడ - ఎలూరు రోడ్; PMB2SGL7820814, 7838139, 7844525, 7889694, 8005480, 8174270. వైజాగ్ - పెందుర్తి; PI92SGL7763112, 7773292, 7837346, 7872069, 7886610, 7929613, 7959585, 7953438, 7966845, 7977787, 8002979, 8056035, 8048077, 8093037, 8092857, 8093856, 8102469, 8119331, 8119600, 8118773, 8129159, 8135638, 8136941, 8136033, 8149666, 8148423, 8161012, 8161837, 8161370, 8156202, 8172298, 8167836. వైజాగ్ - రవీంద్ర నగర్; PI95SGL7758407, 7754440, 7770120, 7806519, 7904532, 7991413, 8003145, 8010771, 8030849, 8038971, 8047999, 8047944, 8054223, 8065094, 8068683, 8123391, 8123687, 8169894, 8174208. (21-08-24) జంగారెడ్డిగూడెం - ఏలూరు మైన్ రోడ్; PU29SGL7774005, 7817559, 7818105, 7832107, 7834599, 7844995, 7880615, 7954778, 7966485, 7981899, 7989267, 8001683, 8077461, 8075452, 8119197, 8145455, 8149015, 8145271, 8143079, 8156869. మార్కాపూర్; PW03SGL7268576, 7438097, 7966954. నరసారావుపేట్ - అరుండేల్‌పేట్; P6W7SGL7193670, 7384429, 7411331, 7595431, 7608196, 7791180, 7851860, 7860493, 7932260, 7932507, 7940417, 7940742, 7941011, 7940907, 7995742, 8037871, 8037478, 8037294, 8041567, 8036970, 8081349, 8083477, 8089595, 8089071, 8101433, 8124984. రాయచోటి - బంగ్లో రోడ్; PBW4SGL7794348, 7799421, 7842002, 7842195, 7863001, 7861248, 7889877, 7899458, 7916829, 7928041, 7929124, 7925544, 7939405, 7939884, 7956878, 7969521, 7969316, 7976951, 7989273, 7993140, 8012803, 8029719, 8049178, 8064073, 8101897, 8109738, 8118556, 8129643, 8128945, 8135964, 8150307, 8149856, 8147152, 8164167, 8162127, 8157163, 8161469, 8173205. శృంగవరపు - కోట; P25WGOL7801372, 7800978, 8149965. విజయవాడ - మోఘల్‌రాజ్‌పురం; P409SGL7762022, 7783951, 8148675. విజయవాడ - రామవరపాడు; PMB5SGL7858808, 7941530. వైజాగ్ - డాబాగార్డెన్స్; PI55SGL7762520, 7969126, 8147014. వైజాగ్ - గోపాలపట్నం; PB91SGL7156803, 7464497, 7799446, 7799057, 7818069, 7821956, 7815037, 7821409, 7833367, 7881249, 7879122, 7880801, 7880605, 7881439, 7889507, 7905837, 7927739, 8006659, 8042128, 8050359, 8051760, 8050725, 8051558, 8051441, 8051677, 8050481, 8094492, 8136767, 8129959, 8133645. వైజాగ్ - పాత గాజువాక; PB47SGL7770280, 7772340, 7785129, 7786945, 7787039, 7804585, 7804812, 7815385, 7814761, 7832452, 7846526, 7844402, 7849439, 7879558, 7890414, 7890658, 7899354, 7915810, 7994457, 8009569, 8009688, 8022974, 8030349, 8048062, 8050368, 8056467, 8107545, 8117899, 8147637, 8162148, 8156044, 8155940, 8170400. (22-08-24) గూడూర్; P5N7SGL7928695, 7928406, 8027933. కర్నూల్ - గాంధీ నగర్; PBW2SGL7758907, 7758555, 7758824, 7759007, 7758275, 7758734, 7758096, 7758408, 7930929, 8011673, 8078477, 8159165. విజయవాడ - ఇబ్రాహింపట్నం; PMB6SGL7758289, 7787369, 7857925, 7877792, 7879544, 7879972, 7877703, 7878092, 7877966, 7879813, 7877887, 7877590, 7955318, 8027429, 8049938, 8080748, 8090394, 8087783, 8111205, 8121508, 8144646, 8164749, 8163739, 8164275, 8164662. వైజాగ్ - అక్కయ్యపాలెం; PI90SGL7786420, 7958290, 7966006, 8020590, 8026631, 8063281, 8111410, 8159442, 8159582, 8173245, 8174158. వైజాగ్ - మధురవాడ; PI93SGL7759101, 7764504, 7775769, 7776986, 7775901, 7792714, 7793273, 7793015, 7793111, 7821862, 7864505, 7903273, 7914184, 7925805, 7926277, 7954652, 7958805, 7958429, 7958359, 7958908, 7960444, 7958219, 8022720, 8034903, 8054381, 8101070, 8119122, 8123406, 8136691, 8136429, 8136928, 8145206, 8171414. వైజాగ్ - పెద్దవాల్తైర్; PI56SGL7899836, 7929355, 7931963, 7928769, 7994604, 7994245, 7993393, 8002678, 8001966, 8002470, 8017647, 8016449, 8016137, 8017326, 8024355, 8095028, 8131137, 8151762, 8157823. (23-08-24) నంద్యాల్ - శ్రీనివాస్ నగర్; P4J5SGL7774067, 7773547, 7877417, 7872172, 7902843, 7903109, 7980186, 7979816, 8009913, 8027270, 8035679, 8054104, 8079302, 8092505, 8119362, 8150052, 8147555, 8157348, 8157435. నెల్లూరు - కనకమహల్ సెంటర్; P19ISGL7470243, 7506907, 7759639, 7807714, 7808147, 7808492, 7822477, 7844772, 7859732, 7859411, 7855703, 7885769, 7899214, 7937887, 7954506, 7965770, 8010890, 8029786, 8026177, 8104376, 8135563, 8145860, 8155981, 8175522, 8173263. తిరుపతి; P442SGL7768219, 7771506, 7790888, 7814210, 7822677, 7813430, 7858177, 7889103, 7889865, 7889655, 7889439, 7890084, 7893127, 7892905, 7888776, 7893417, 7893572, 8000757, 8052595, 8088765, 8130505. వైజాగ్ - ద్వారకానగర్; PI52GOL7762418, 7793529, 7801451, 7805851, 7805362, 7806005, 7819071, 7836246, 7875167, 7889138, 7895576, 7900184, 7908346, 7931727, 7932209, 7932420, 7939466, 7938341, 7938191, 7958436, 7965984, 7982102, 7977662, 7981988, 7994713, 7999714, 8012398, 8010911, 8011197, 8038952, 8053035, 8071041, 8109567, 8106426, 8121551, 8122803. వైజాగ్ - కూర్మన్నపాలెం; PI57SGL7771501, 7800369, 7800568, 7817838, 7818198, 7905577, 7904942, 7914411, 7919490, 7954754, 8016071, 8016168, 8038417, 8041398, 8043327, 8041596, 8053307, 8068870, 8062219, 8105486, 8106485, 8123030, 8136420, 8150211, 8142950, 8160016, 8156409, 8172853, 8169064.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్



రాజధాని నిర్మాణానికి సీఎం చంద్రబాబుకు విరాళం అందిస్తున్న ఎన్ఆర్ఐ తుమ్మల మధుస్మిత

# రాజధాని అమరావతికి రూ.4 లక్షల విరాళం

**విజయవాడ,జూలై 31,ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి రాజధాని నిర్మాణానికి భారీగా విరాళాలు వస్తున్నాయి,సామాన్యులనుంచి అన్ని స్థాయిల వారు అమరావతి పునర్‌నిర్మాణానికి తమ వంతు సాయం అందిస్తున్నారు.ఈ నేపథ్యంలో రాజధాని అమరావతికి అమెరికాలోని న్యూజెర్సీలో పనిచేస్తున్న తుమ్మల మధుస్మిత అనే మహిళ రూ.4లక్షలు విరాళంగా అందించారు. సచివాలయంలో ఆమె సీఎం చంద్రబాబును కలిసి ఈ మేరకు చెక్ అందించారు. మధుస్మిత మీడియాతో మాట్లాడుతూ అమరావతి అభివృద్ధి చెందితే యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. విద్యాసంస్థలు,వాణిజ్యవ్యవస్థ బాగుపడుతుందన్నారు. రాజధాని నిర్మాణానికి తన వంతు సహకారంగా ఈ విరాళాన్ని అందించినట్టు ఆమె తెలిపారు. ఈ సందరభంగా మధుస్మితను ముఖ్యమంత్రి అభినందించారు. ప్రతి ఒక్కరూ రాజధాని నిర్మాణంలో భాగస్వాములవ్వాలని సీఎం పిలుపునిచ్చారు. రాష్ట్రాభివృద్ధిలో ప్రజాభాగస్వామ్యం అత్యావసరమన్నారు.

# టిబి నిర్మూలనకు పటిష్టమైన చర్యలు

## పెద్దలకు టిబి, బిసిజి టీకాల లక్ష్యాన్ని చేరుకోవాలి

## ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ సి.హరికిరణ్

**సచివాలయం. జూలై 31. ప్రభాతవార్త.** పెద్దలకు టీబీ బిసిజి టీకాలు వేయడంలో నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని అధికారులను ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ సి.హరికిరణ్ ఆదేశించారు. బుధవారం మంగళగిరిలోని ఎపిఐఐసి టవర్స్ లోని వైద్య ఆరోగ్య శాఖ ప్రధాన కార్యాలయంలో బుధవారం జాతీయ టీబీ నిర్మూలనా కార్యక్రమంపై అధికారులతో కమీషనర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ సి.హరికిరణ్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 17.78 లక్షల మందికి టీబీ బిసిజి టీకాలు వేశారని, 50 లక్షల మందికి టీకాలు వేయాలన్న లక్ష్యాన్ని చేరుకునేందుకు మరింత కృషి చేయాలని సూచించారు. టీబీ పెషెంట్లకు అదనపు పోషకాహారాన్ని పంపిణి చేసేందుకు గాను పలు పారిశ్రామిక వేత్తల్ని సంప్రదించాలన్నారు. జిల్లా పరిశ్రమ అధికారుల సహాయాన్ని తీసుకోవడం ద్వారా మరింత విస్తృతంగా దీన్ని అమలు చేయాలన్నారు. సబ్ సెంటర్‌లో కూడా టీబీ శాంపిళ్లను సేకరించాలన్నారు. టీబీ పరీక్షలు నిర్వహించేందుకు ఇప్పటికే ఉన్న ల్యాబ్‌లతో పాటు ఇంకా అవసరమైన ల్యాబ్‌ల విషయమై ప్రతిపాదనలు సిద్దం చేయాలన్నారు. రాష్ట్రంలో టీబీ నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. టీకాలు వేసేటప్పుడు ఆయూష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ గుర్తింపు సంఖ్యను కూడా ఎఎన్ఎంలు క్రియేట్ చేయాలన్నారు. ప్రాధమిక దశలోనే టీబీని గుర్తించడం ద్వారా మరింత సమర్థవంతంగా టీబీని నిర్మూలించవచ్చని అభిప్రాయపడ్డారు. టీబీ రోగులకు సరిపడా మందుల్ని అందుబాటులో ఉంచాలన్నారు. ఎక్కడా మందుల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. దేశ వ్యాప్తంగా 35 నుండి 40 శాతం వరకు టీబీ బారిన పడుతున్నారన్నారు. 2025 నాటికి టీబీ రహిత రాష్ట్రంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేంకు అన్ని విధాల చర్యలు తీసుకోవాలన్నారు. టీబీ విభాగంలో ఖాళీ పోస్టుల భర్తీకి ప్రదిపాదనల్ని సిద్దం చేయాలన్నారు. గత ఏడాది 84 వేల టీబీ కేసుల్ని గుర్తించగా, ఈ ఏడాది జనవరి నుండి జూన్ వరకు 43 కేసుల్ని గుర్తించామని, రాష్ట్ర టీభీ అధికారి జేడీ డాక్టర్ టి.రమేష్ వివరించారు. 94 శాతం మంది టీబీ రోగులకు విజయవంతంగా చికిత్స అందించి స్వస్థత చేకూర్చామన్నారు. స్టేట్ కన్సల్టెంట్లు, ఐటి నిపుణులు తదితర అధికారులు ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

# వంద రోజుల్లో స్నేహపూర్వక పారిశ్రామిక విధానం

## - రాష్ట్ర పారిశ్రామిక,వాణిజ్య,ఆహారశుద్ధి శాఖమంత్రి టి.జి.భరత్



పబ్లిసిటీ సెల్లో మాట్లాడుతున్న పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్

**సచివాలయం,జూలై 31,ప్రభాతవార్త :** రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అవసరమైన పెట్టుబడులను పెద్దఎత్తున ఆకర్షించి తద్వారా నిరుదోగ్య యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రానున్న వందరోజుల్లో స్నేహపూర్వక పారిశ్రామిక విదానాన్ని రూపొందించనున్నట్లు రాష్ట్ర పారిశ్రామిక,వాణిజ్య,ఆహార శుద్ధిశాఖ మంత్రి టి.జి.భరత్ తెలిపారు.బుధవారం రాష్ట్ర సచివాలయం 4వ బ్లాకు పబ్లిసిటిసెల్లో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ నేటి ఉదయం సీఎం చంద్రబాబునాయుడు పరి శ్రమల శాఖాధికారులతో సుదీర్ఘంగా చర్చించి రాష్ట్రంలో నూతన పరిశ్రమల ఏర్పాటుకు తీసుకురావాల్సి న నూతన పాలసీలపై పలు అదేశాలు జారీచేసినట్లు తెలిపారు.డ్రాఫ్ట పాలసీలను రానున 15రోజుల్లో రూపొందించి ఆ డ్రాఫ్ట పాలసీలపై స్టేక్ హోల్డర్లు అందరితో పూర్తిస్థాయిలో చర్చించి దేశంలోనే ఉత్తమమైన పాలసీలను రూపొందించడం జరుగుతుందని మంత్రి తెలిపారు.రాష్ట్రానికి సీఎం నారా చంద్రబాబునాయుడే పెద్ద బ్రాండ్ అని ఆయన మీదున్న అపారమైన విశ్వాసంతో రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు తరలి వస్తాయనే ఆశాభావాన్ని మంత్రి వ్యక్తంచేశారు.రాష్ట్ర రాజధాని అమరావతికి దగ్గర్లో ఉన్న కృష్ణాజిల్లా మల్లవల్లి పారిశ్రామిక వాడలో తమ ప్రభుత్వ హాయాంలో ఎకరం రూ.8నుంచి 16లక్షల వరకు ఉంటే,గత ప్రభుత్వం ఆ ధరను రూ.85నుంచి 90లక్షల వరకు పెంచడం జరిగిందన్నారు.పారిశ్రామిక వాడలో భూముల రేట్లు తగ్గించి, పెట్టుబడులకు ఊతం ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారని ,అందుకు తగ్గట్టుగా కూడా తగు చర్యలు తీసు కుంటామన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఒర్వకల్లు, కృష్ణపట్నం,ఏపి బల్క్ డ్రగ్ పార్క్,కొప్పర్తి క్లస్టర్లు ఉన్నాయని వాటికి అదనంగా నూతనంగా మరో నాలుగు పారిశ్రామిక క్లస్టర్లను కుప్పం,లేపాక్షి సత్యసాయి జిల్లా,శ్రీకాకుళం జిల్లా మూలపేట, ప్రకాశం జిల్లాలోని దొనకొండల్లో అభివృద్ధి పర్చాలని ముఖ్యమంత్రి ఆదేశించారని,రానున్న రోజుల్లో వాటిని కూడా అభివృద్ధి పర్చనున్నట్లు తెలిపారు.రానున్న ఏడాదిలో రూ.1350కోట్లతో చిత్తూరు రోడ్డును అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.రూ.75వేల కోట్లతో పెట్టుబడులతో బిపిసీఎల్ రాష్ట్రానికి రాబోతుందని,అయితే దాన్ని ఎక్కడ పెట్టాలనే విషయాన్ని ముఖ్యమంత్రి 90రోజుల్లో నిర్ణయించనున్నట్లు తెలిపారు.గత పదేళ్ళ కాలంలో ఎంఎస్ఎంఈలకు ప్రోత్సాహకాలను అందజేసే విషయాన్ని పరిశీలిస్తే 2014-19మధ్యకాలంలో 66శాతం మేర ప్రోత్సాహకాలను విడుదల చేయడం జరిగితే,గత ప్రభుత్వ హాయాంలో కేవలం 34శాతం ప్రోత్సాహకాలనే విడుదల చేయడం జరిగిందన్నారు.ఎం.ఎస్.ఎం.ఈ, టెక్స్‌టైల్ రంగాలకు సంబంధించి దాదాపు రూ.5వేల కోట్లు మేర ప్రోత్సాహకాలను చెల్లించాలిస ఉందని,వచ్చే ఐదేళ్ళకు మరో రూ.5వేల కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు.ఈ ప్రోత్సాహకాలను అన్నింటిని ఏ విధంగా అయినా చెల్లించేందుకు తగు చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారన్నారు.రాష్ట్ర పరిశ్రమల శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎన్.యువరాజ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# రిటైరైన ఉద్యోగులకు ఘన సత్కారం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూలై 31,ప్రభాతవార్త :** వరిస్టీలో వివిధ హోదాల్లో విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ చేసిన 24మంది అధ్యాపకేతర సిబ్బందికి బుధవారం ఇన్‌చార్జీ విసి ప్రొఫెసర్ గంగాధరరావు ఘన సత్కారం చేశారు.బుధవారం వికాస ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో అధ్యాపక ఇతర సిబ్బంది ఉద్యోగ విరమణ వేడుకను డైట్‌మన్ ఆడిటోరియంలో నిర్వహించారు.ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ వర్సిటీ అభివృద్ధికి అధ్యాపకులతో పాటు అధ్యాపకేతర సిబ్బంది సహకారం ఎంతో అవసరం అన్నారు.రెక్టార్ ప్రొఫెసర్ కె.రత్న షీలా మణి మాట్లాడుతూ ఉద్యోగ విరమణ చేసిన అధ్యాపకేతర సిబ్బంది భావి జీవితం సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.రిజిస్ట్రార్ సింహాచలం మాట్లాడుతూ ఉదో్యగులు సహకారంతో వర్సిటీ అభివృద్ధి వేగంగా పెరిగిందని ఒకేసారి ఇంతమంది ఉద్యోగులు ఉద్యోగ విరమణ చేయడం లోటుగానే భావిస్తున్నట్లు పేర్కొన్నారు.వికాస,అధ్యక్ష కార్యదర్శులు టి.అనిల్‌కుమార్,కావూరి శ్రీనివాసరావులు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.చాలామంది ఉద్యోగులు సర్వీస్ విషయంలో న్యాయస్థానాల్లో కేసులు పెండింగ్ ఉన్నాయని అవి క్లియర్ అవగానే వారికి పెండింగ్‌లో ఉన్న వాటిని పరిష్కరించాలని విన్నవించారు.



చిలుక వాహనంపై సుబ్రమణ్య స్వామి దివ్యదర్శనం

# చిలుక వాహనంపై దేవేరితో చిద్విలాసం

**శ్రీకాళహస్తి,జూలై 31 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయం, విజ్ఞానగిరిపై వెలసిన కుమారస్వామి ఆలయంలో జరుగుతున్న ఆడికృత్తిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామి చిలుక వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు.ఆలయంలోని అలంకార మండపంలో వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామిని చక్కగా రాజేష్ గురుకుల్, సూరిగురుకుల్స్ ముస్తాబు చేసారు. మంగళవారం రాత్రి తెప్పోత్సవానికి తీర్చి దిద్దిన శూలం అలంకారంలో తీర్చి దిద్దారు. ఉదయం ఆలయంలోని అలంకార మండపంలో స్వామి అమ్మవార్లను చక్కగా అలంకరించారు. ఆలయ ఇఒ ఎస్వియస్ఎన్ మూర్తి హాజరై హార తులివ్వగా ఉత్సవ మూర్తులను బోయిలు మోసుకొని వచ్చి వాహనాల మండపం వద్ద చిలుక వాహనంపై స్వామి అమ్మవార్ల ప్రతిష్టించారు. ఆలయాధికారి టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్, దఫేదార్ రాజా వెంటరాగా ఉత్సవం మేళ తాళాలతో ముందుకు సాగింది. బుధవారం కావటంతో స్థానిక భక్తులతో పాటు తమిళనాడు,కర్నాటకల నుంచి వచ్చిన భక్తులు దర్శించుకున్నారు.

ఉత్సవం తేరువీధి, నెహ్రూ వీధి, సినిమావీధి, బాబు అగ్రహారం, నగరి వీధి, బజారువీధుల మీదుగా సాగి ఆలయానికి చేరింది. భిక్షాల గాలిగోపురం వద్ద నాయి బ్రాహ్మణుల సంగీత నీరాజనం భక్తుల్ని ఆకట్టుకుంది.

# పాడేరులో అతిసార విజృంభణ

## మంత్రి ఆనం చొరవతో గ్రామంలో మెడికల్ క్యాంప్

**చేజర్ల జులై 31 ప్రభాతవార్త :** చేజర్ల మండలం పాడేరు గ్రామంలో అతిసార విజృంభణతో విలవిలలాడుతున్నారు. అతిసారా వ్యాధి గత వారం రోజులుగా ఈగ్రామాన్ని పట్టి పీడిస్తుంది. అతిసార కారణంగా గ్రామానికి చెందిన షేక్.ఖాజంభీ అనే వృద్దురాలు మృతి చెందింది. మరో 50 మంది వ్యాధి బారిన పడి బాదపడుతున్నారు. వీరంతా ఆత్మకూరు, పొదలకూరు, నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలలు, ప్రవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. గ్రామంలో అతిసార సోకి గ్రామస్తులు బాధ పడుతున్నట్లు బుధవారం రాష్ట్ర దేవాదాయ ధర్మదాయశాక మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళడంతో వెంటనే ఆయన అధికారులతో మాట్లాడుతు గ్రామంలో వైద్యధికారులతో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు.గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటుచేసి బాధితులకు చికిత్స చేస్తున్నారు. అతి సార సోకిన వారికి సెలైన్లు కట్టడంతోపాటు, అవసరమైన మందులు అందజేస్తు న్నారు. చిత్తలూరు ప్రాధమిక వైద్యధికారి నవీన్,చేజర్ల వైద్యాధికారణి మొహతాబ్ పర్యవేక్షణలో మెడికల్ సిబ్బంది మెడికల్ క్యాంపు నిర్వహించారు. అలాగే గ్రామంలో ప్రతి ఇల్లు తిరిగి అతి సారకు సంబందించిన వివరాలు స్వీకరించారు. అతిసార సోకి సీరియస్‌గా ఉన్న వారిని నెల్లూరు జిజిహెచ్ ప్రభుత్వ వైద్యశాలకు పంపిస్తున్నారు. అలాగే మిగిలిన వారికి మందులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నెల్లూరు వైద్యశాలలో చికిత్స పొందుతున్నవారు కోలుకుంటున్నారని తెలిపారు. ఇది ఇలా ఉండగా గ్రామస్తులు మాత్రం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.తాము పెద్దవాళ్ళం కాబటి కోలుకుంటున్నామని పిల్లలకు వస్తే ఏలా అని భయాందోళనకు గురౌతున్నారు.తమకు మెరుగైన వైద్యసౌకర్యాలు అందించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామంలో మరుగుదొడ్లు లేకపోవడం వల్ల గ్రామస్తులు ఆరు బయట మలవిసర్జన చేయడం వల్ల అతిసార విజృంబిస్తుందని వైద్యాధికారులు తెలిపారు. అంతే కాకుండా గ్రామంలో ఒక వ్యక్తి చేపల కూర తినడంతో అతి సార సోకిందని వైద్యాధికారులు తెలిపారు.

# రవాణాశాఖ అక్రమాలపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలి: జెసి ప్రభాకర్ రెడ్డి ఫిర్యాదు

**విజయవాడ, జులై 31, ప్రభాతవార్త :** రవాణాశాఖలో నెలకొన్న అక్రమాలపై సమగ్ర దర్యాప్తు చేపట్టి అందుకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని టిడిపి నేత మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆ మేరకు బుధవారం రవాణాశాఖ మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డికి ఒక లేఖ రాశారు. రాష్ట్ర రవాణా శాఖలో అక్రమాలకు అంతేలేదని, రవాణాశాఖ ప్రధాన కార్యాలయం నియామకంలో జూనియర్ అసిస్టెంట్ మనోజ్ అనే వ్యక్తి ఉద్యోగంలో చేరి, పరీక్ష రాయకుండానే డిగ్రీ ధృవీకరణం సంపాదించి పదోన్నతి పొందారని లేఖలో ఫిర్యాదు చేశ్యారు. దీనికి అప్పటి అసిస్టెంట్ సెక్రటరీ మణికుమార్, జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమీషనర్ రమాశ్రీ, అడిషనల్ ట్రాన్స్‌పోర్టు కమీషనర్ ప్రసాదరావు మాజీ రవాణా కమీషనర్ పిఎస్ఆర్ ఆంజనేయులు అనుంగు శిష్యులు ఒకే సామాజిక వర్గానికి చెందినవారని పేర్కొన్నారు. వారంతా ప్రలోభాలకు అడ్డగోలుగా పదోన్నతులు కల్పించారన్నారు. గతంలోనే ఈ సమస్యను అధికారులు దృష్టికి తీసుకెళ్లినా స్పందించలేదన్నారు. ఈ ఫిర్యాదుపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేసుంటే మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లినట్లు జెసి ప్రభాకర్‌రెడ్డి గుర్తుచేశారు. ఎక్కడైనా చిన్న అధికారి తప్పు చేస్తే వారిపైన ఉన్నతాధికారిని విచారణాధికారిగా వేస్తారని వివరించారు. ఈ విషయంలో జాయింటు ట్రాన్సుపోర్టు కమీషనర్‌పై కిందస్థాయి అధికారిని విద్యారణాధికారిగా నిర్వహించడంఒ అర్ధరహితమన్నారు. తక్షణమే అవినీతి వ్యవహారంలో బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# గంజాయి రవాణా చేస్తున్న ముఠా అరెస్ట్

## - 8 మందిని అరెస్ట్ చేసిన సింగరాయకొండ పోలీసులు - 40 కేజీల గంజాయి స్వాధీనం



**సింగరాయకొండ,జూలై 31,ప్రభాతవార్త** అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఎనిమిది మంది ముఠా సభ్యులను బుధవారం సింగరాయకొండ పోలీసులు అదుపులోనికి తీసుకున్నట్లు ఒంగోలు డిఎస్పీ ఎం.కిషోర్‌బాబు తెలిపారు. బుధవారం సాయంత్రం స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డిఎస్పీ కిషోర్‌బాబు మాట్లాడుతూ కర్నూల్ జిల్లాకు చెందిన కోలా వినోద్‌కుమార్,నెల్లూరు జిల్లాకు చెందిన గోకుల రాజశేఖర్ ,తమిళనాడుకు చెందిన అరుజ్జున్ జెమినీలు ముఠాగా ఏర్పడి అక్రమంగా గంజాయిని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. వీరు వైజాగ్‌కు చెందిన దినేష్ అనే అతని వద్ద గంజాయిని కొనుగోలు చేసి ఒంగోలు,నెల్లూరు ,తమిళనాడు తదితర ప్రాంతాల్లో ఏజెంట్లకు విక్రయిస్తుంటారు. అదే క్రమంలో బుధవారం వైజాగ్ నుండి 40 కిలోల గంజాయి వారు ప్రయాణిస్తున్న కారును స్వాధీనం చేసుకున్నారు. వీరు గత కొంతకాలంగా గంజాయిని సప్లై చేస్తున్న వివిధ ప్రాంతాలకు చెందిన మరో ఐదుగురు యువకులను అదుపులోనికి తీసుకొని కోర్టులో హాజరుపరచనున్నట్లు డిఎస్పీ కిషోర్‌బాబు తెలిపారు. గంజాయి ముఠాను అదుపులోనికి తీసుకోవడంలో ప్రత్యేక ప్రతిభకనబరిచిన డిఎస్పీ ఎం.కిషోర్‌బాబు సింగరాయకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.రంగనాథ్, ఎస్సై శ్రీరామ్ ,ఏఎస్ఐ శేషారెడ్డి ,కానిస్టేబుళ్ల తిరుపతిస్వామి,శ్రీనివాసరావు ,శ్రీమన్నారాయణ , శ్యాంసుందర్‌లను జల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు.

# తిరుమల సమాచారం

## బాలాజీనగర్‌లో రూ.50లక్షలతో సచివాలయం

**తిరుమల,జులై 31ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో స్థానికులు నివాసముంటున్న బాలాజీనగర్‌లో వారి సౌలభ్యంకోసం 50లక్షల రూపాయలతో సచివాలయం నిర్మిస్తున్నట్లు తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు.ఎన్నికల హామీల్లో భాగంగా తిరుమలవాసులకు సచివాలయంసేవలను మరింత చేరువ చేస్తామని చెప్పడంతో ఆ హామీని నెరవేరుస్తూ బుధవారం ఉదయం బాలాజీనగర్‌లో భూమిపూజ చేపట్టారు. తిరుమలనుండి ప్రక్షాళనలో భాగంగా సచివాలయం ఏర్పాటు, స్థానికుల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారన్నారు. స్థానిక సమస్యలపై టిటిడి ఇఒ, అదనపు ఇఒల దృష్టికి తీసుకెళ్ళామన్నారు. ఆగస్టు 5వరకు జనసేన సభ్యత్వనమోదు జరుగుతోందన్నారు. తిరుమలలో స్థానికులకు అందుబాటులో ఉంటానని, వారికి చిన్న సమస్య వచ్చినా పరిష్కరించేందుకు సిద్దమన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఇన్‌ఛార్జి సుగుణమ్మ, వట్టికుంట శంకరనారాయణ,శ్రీధర్‌వర్మ, నరసింహయాదవ్, మురళి ,రాజారెడ్డి స్థానికులు పాల్గొన్నారు.



## ఆగస్టు 27న కృష్ణాష్టమి -వేడుకగా ఉట్లోత్సవం



**తిరుమల,జులై 31ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో శ్రావణమాసంలో అష్టమిఘడియల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు జరుగుతాయి. సాక్షాత్తు ద్వాపరయుగంలో శ్రీకృష్ణుడే కలియుగంలో శ్రీవేంకటేశ్వరస్వామి అవతారంగా భావించి కృష్ణాష్టమి ఆస్థానం నిర్వహించడం పరిపాటి. ఆగస్టు 27వతేదీ మంగళవారం ఈ వేడుకలు ఉదయం నుండి సాయంత్రం వరకు కన్నులపండువగా చేపడతారు. 27వతేదీ ఉదయం బంగారు వాకిలిలో ఈ ఆస్థానం జరుగుతుంది. అదేరోజు ఉదయం గోగర్భమ్‌డ్యామ్‌లోని కాళీయమర్ధన కృష్ణుడికి విశేష అబిషేకాలు జరిపిస్తారు. ఉదయం మహంతుల సంప్రదాయాలు, మలయప్పస్వామి ఉభయదేవేరులతో కలసి మాఢవీధుల్లో ఊరేగుతూ ఏర్పాటుచేసిన ఉట్లను భక్తుల చేత కొడుతూ ఆలయానికి చేరుకుంటారు.

## ఆగస్టు 15నుండి వెంకన్న పవిత్రోత్సవాలు -14న అంకురార్పణ

**తిరుమల,జులై 31ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ద పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మూడు రోజులు పవిత్రోత్సవాలు వేడుకగా జరగనున్నాయి. ప్రతి ఏటా శ్రావణ మాసంలో శుక్లపక్షంలో వచ్చే ఏకాదశి, ద్వాదశి,త్రయోదశిరోజు మూడు రోజులు శ్రీవారి ఉత్సవ మూర్తులకు పవిత్రోత్సవాలను నిర్వహిస్తారు. సంవత్సరంలో ప్రతిరోజూ స్వామివారి ఆలయంలో జరిగే పూజలు, అర్చనలు, ప్రత్యేక ఆరాధన సమయంలో భక్తుల నుండిగానీ, ఆలయ అర్చకులు, సిబ్బందివల్లగానీ కొన్ని పొరబాట్లు జరిగే అవకాశం ఉంటుంది. దీనివల్ల శ్రీవారి ఆలయానికి ఉన్న పవిత్రతకు ఏదైనా లోపం జరిగే అవకాశం ఉందని ప్రతి ఏటా ఈ పొరబాట్లు తొలగిపోవాలని ఆగమోక్తంగా నియమాలను అనుసరించి పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. ఈ పవిత్రోత్సవలకు ఆగస్టు 14వతేదీ బుధవారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహిస్తారు.



## ఆగస్టులో రెండు గరుడసేవలు - శ్రీవారి భక్తులకు శుభవార్త



**తిరుమల, జులై 31ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్ప గరుడసేవకు ఎంతో విశిష్టత ఉంది. గరుడసేవలో స్వామివారు లక్ష్మీకాసులహారం, పచ్చలహారం, మరిన్ని అమూల్యమైన ఆభరణాలు ధరించి ఆలయ మాఢవీధుల్లో భక్తులకు కటాక్షిస్తారు. ఏటా బ్రహ్మోత్సవాల్లో గరుడసేవకు లక్షలాదిమంది భక్తులు ఆంధ్ర,తమిళనాడు,కర్నాటక రాష్ట్రాల నుండి భారీగా తరలిరావడం పరిపాటి. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తిరుమలలో ప్రతినెలా పౌర్ణమిరోజున గరుడసేవ నిర్వహిస్తారు. ఆగస్టునెలలో రెండుసార్లు గరుడసేవ జరగనుంది. 108 వైష్ణవదివ్యదేశాలలో గరుడసేవకు విశిష్టత ఉంది. ఈ కారణంగా ఆగస్టులో 9వతేదీ శుక్రవారం గరుడపంచమి పర్వదినం కావడంతో ఆరోజు శేషాద్రివాసుడు గరుడవాహనంపై ఊరేగుతారు. ఆరోజు సాయంత్రం 7గంటలకు మలయప్ప వాహనంపై అధిరోహించి భక్తులకు అభయమిస్తారు. అలాగే ఆగస్టు 19వతేదీశ్రావణపౌర్ణమి పర్వదినం సందర్భంగా ఆరోజు రాత్రి గరుడసేవ జరుగుతుంది. భక్తులు ఈ విషయం తెలుసుకుని గరుడసేవ వీక్షించాలని టిటిడి విజ్ఞప్తి చేసింది. వ్యాసపూర్ణిమ సందర్భంగా ఆదివారంరాత్రి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్పస్వామికి గరుడవాహనసేవ వేడుకగా నిర్వహించారు. సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగించుకున్న స్వామివారిని వాహనమండపం వద్ద గరుడవాహనంపై ఆలయ అర్చకులు వేంచేపుచేశారు. అక్కడ వేదమంత్రాలు, కర్పూరహారతులు సమర్పించిన అనంతరం భక్తుల గోవిందనామస్మరణల మధ్య స్వామివారి వాహనం ఊరేగింది. ఆలయ మాఢవీధుల్లో భక్తులు అడుగడుగునా కర్పూర హారతులిచ్చారు. ప్రతినెలా పౌర్ణమిన విశేషాభరణాల అలంకృతుడై మలయప్ప భక్తులకు కటాక్షించడం పరిపాటి. ఈ వాహనసేవలో టిటిడి ఇఒ జె.శ్యామలరావు, జెఇఒ వీరబ్రహ్మాం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు పాల్గొన్నారు.

## ఆగస్టు 2న డయల్ యువర్ 'టిటిడి ఇఒ'



**తిరుమల,జులై 31 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరు పతి దేవస్థానం ఇఒగా బాద్యతలు చేపట్టిన జె.శ్యామల రావు ఆగస్టు 2వతేదీ (రేపు) ఉద యం తొలిసారిగా "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం నిర్వ హిస్తున్నారు. ఇఒగా బాద్యతలు చేపట్టిన తరువాత పూర్తిస్థాయిలో తిరుమలలో భక్తుల సౌకర్యాలు, భక్తులకు అందుతున్న సదుపాయాలు తదితర వాటిపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేశారు. దీంతో నెలరోజుల తరువాత ఇఒ శ్యామలరావు రేపు ఉదయం తిరుమలలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం చేపడుతున్నారు. శుక్రవారం ఉదయం 9నుంచి 10గంటల వరకు 0877-2263261 ఫోన్‌ద్వారా దేశవిదేశాల్లోని భక్తులు తమతమ ఫిర్యాదులు, సూచనలను ఇఒకు నేరుగా తెలియజేయవచ్చు.

తిరుమలకు వచ్చిన భక్తులకు వెంకన్న దర్శనంలోగానీ, వసతి కల్పనలో ఎదురైన అనుభవాలు, ఇబ్బందులు, తమతమ సూచనలు,సలహాలు తెలిపే అవకాశం కలుగుతుంది.

1-8pg5.qxd:1-8pg5.qxd 1/1/02 5:59 AM Page 1



# అసెంబ్లీ ఎన్నికల్లోను మనదే విజయం



## అతివిశ్వాసానికి పోవద్దు.. ఎన్డీయే వైఫల్యాలు ఎండగడదాం
### పార్లమెంటరీ పార్టీ సమావేశంలో సోనియాగాంధీ

**న్యూఢిల్లీ,జూలై 31:** ప్రధానమైన రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలు వస్తున్నందునపార్టీ కేడర్‌ను క్షేత్రస్థాయినుంచి చైతన్యం చేసేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు అవసరమని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీచైర్‌పర్సన్‌సోనియా గాంధీ అభిప్రాయపడ్డారు. ప్రజల మద్దతు మనవైపే ఉందని, మనకు వాతావరణం సానుకూలంగా ఉందని అలా అని మితిమీరిన విశ్వాసం వద్దని ఆమె నాయకులకు సూచించారు. లోక్‌సభ ఎన్నికల్లోనే మనపట్ల ప్రజలకు ఉన్న అభిమానం ద్యోతమకమయందని అలాగని అతివిశ్వాసంతో వెళ్లవద్దన్నారు. క్షేత్రస్థాయినుంచి మళ్లీ పార్టీని బలోపేతం చేసుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెపుతూ అధికార పార్టీ వైఫల్యాలను కూడా ఆయా రాష్ట్రాల్లో ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. మనం కష్టపడి పనిచేస్తే అసెంబ్లీ ఎన్నికల్లో కూడా విజయం మనదేనని ఆమె ధృఢంగా పలికారు. పార్టీఅనేక స్థానాల్లో ఓటమి చెందినప్పటికీ నరేంద్రమోడీ ప్రభుత్వం, ఆపార్టీ ఇప్పటికీ పాఠాలు నేర్చుకోలేదని లోక్‌సభ ఎన్నికల్లో వారి క్షీణత ఇందుకు నిదర్శనమని సోనియా అన్నారు. మతాలను విభజించి విద్వేషాలను రెచ్చగొట్టడం, విభిన్న మతాలను వేరుచేసి విద్వేషాలు రగిలించడం ఆపార్టీప్రధాన లక్ష్యం అన్నారు.

అదృష్టం కొద్దీ సుప్రీంకోర్టు సరైన సమయంలో జోక్యంచేసుకుందని ఆమె అన్నారు. ఉత్తరప్రదేశ్; ఉత్తరాఖండ్‌ప్రభుత్వాలు కన్వర్ యాత్రపరంగా జారీచేసి ఉత్తర్వులను సుప్రీం అడ్డుకోవడం కొంత ఊరటనిచ్చిందని అన్నారు. అయితే ఇది కేవలం తాత్కాలికం మాత్రమేనని ఇపుడు నిబంధనలు ఎలా ఆకస్మికంగా మారాయో చూడాలని ఆమె సూచించారు. ప్రభుత్వంలో పనిచేస్తున్న ఉద్యోగులుసైతం ఆర్‌ఎస్‌ఎస్ కార్యకలాపాల్లో పాల్గొనవచ్చన్న సరళీకృత ఉత్తర్వులు జారీ చేయడం వెనుక మతపరమైన ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడమే లక్ష్యంగా ఉందన్నారు. నాలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నాయని పార్టీ నాయకులు లోక్‌సభ ఎన్నికల్లో పార్టీకి లభించిన ప్రతిష్టను మరింత ఇనుమడింపచేస్తే కచ్చితంగా గెలుపు మనదేనన్నారు.

హర్యానా, మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీలతో పాటు జమ్ముకాశ్మీర్‌లకు కూడా ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందున రాష్ట్ర పార్టీ యూనిట్‌లను మరింతగా పటిష్టంచేయాలన్నారు. కేంద్ర బడ్జెట్‌ను ఆమె నిశితంగా విమర్శించారు. రైతులు, యువత డిమాండ్లను నిర్లక్ష్యంచేసిందని, వారి ఆశలనుపూర్తిగా నిరాశపరిచిందన్నారు. దేశం మొత్తం లక్షలాది మంది ప్రజలు నిరుద్యోగం,ధరల పెరుగుదలతో సతమతం అవుతుంటే ప్రధానిమోడీ, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌లు మాత్రం బడ్జెట్ భేషుగ్గా ఉందని, అన్నివర్గాలప్రజల సంక్షేమానికి రూపొందించామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటుగా ఉందన్నారు.



## కేరళకు కొండచరియల ముప్పు
# ముందే హెచ్చరించాం
### రాజ్యసభలో హోంశాఖ వివరణ

**న్యూఢిల్లీ,జూలై 31:** భారీ వర్షాలు వరదల కారణంగా కేరళలో కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని ఈనెల 23వ తేదీనే కేరళ ప్రభుత్వాన్ని హెచ్చరించామని రాజ్యసభలో కేంద్ర హోంశాఖమంత్రి అమిత్‌షా వెల్లడించారు. కేరళ ప్రభుత్వాన్ని వారం క్రితమే కేంద్రం హెచ్చరించిందని వాయనాడు వంటిప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ ముందస్తుహెచ్చరికలతోనే కేంద్రం ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలను కేరళకు పంపించిందని దక్షిణాది రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందన్న వాతావరణ హెచ్చరికలు కూడా తెలియజేసినట్లు తెలిపారు. కేరళకు ముందుగానే తొమ్మిది ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలను పంపించినట్లు తెలిపారు. కేరళ ప్రభుత్వం సకాలంలో అక్కడి జనావాసాలనుంచి ప్రజలను ఖాళీ చేయించడంలో విఫలం అయిందని అమిత్‌షా రాజ్యసభలో తెలిపారు. ప్రపంచంలో నాలుగు దేశాల్లోనే ఎప్పటికప్పుడు ప్రకృతి వైపరీత్యాల ముప్పును ముందుగానే గుర్తించే వ్యవస్థలున్నాయని, కనీసం వారం రోజులు ముందుగానే సమాచారం తెలుసుకునే వ్యవస్థలు మనకు ఉన్నాయని, ఆ నాలుగుదేశాల్లో భారత్‌కూడా ఒకటని కేంద్రమంత్రి వివరించారు. ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలు వచ్చిన వెంటనే కేరళప్రభుత్వం ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుని ఉండి ఉంటే భారీస్థాయి ప్రాణాపాయంనుంచి తప్పుకునే అవకాశం ఉండదని అమిత్‌షా వివరించారు. కేరళ ప్రభుత్వానికి నరేంద్రమోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని, వయనాడు ప్రమాదంనుంచి బయటపడేందుకు అన్ని విధాలుగా సహకరిస్తామని సాయం అందిస్తామని తెలిపారు. కేంద్ర మంత్రి జార్జికురియన్ ఇప్పటికే వాయనాడును సందర్శించారని, ప్రధానిమోడీ వాయనాడు పరిస్థితిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారని హోంమంత్రి తెలిపారు.

ఉన్నతస్థాయిలో కేంద్ర ప్రభుత్వం పర్యవేక్షణ చేస్తోందని, ప్రధానిమోడీ స్వయంగా సమీక్షిస్తున్నారని, అంతేకాకుండా ముప్పు, ముంపు ప్రాంతాలకువెళ్లాలని ఆదేశం చారని హోంశాఖలో రెండు కంట్రోల్‌రూమ్‌లు కూడా ఏర్పాటు చేసామని, నిరంతరం పనిచేస్తుం టాయని ఆయన అన్నారు. ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్ సహాయక చర్యల్లో నిమగ్నంఅయ్యాయని, ఆర్మీ సిబ్బంది ఎక్కువ సంఖ్యలోపంపించారని, రెండు ఎయిర్‌ఫోర్స్ హెలికాప్టర్లు కూడా అక్కడకు చేరుకుని సహాయ చర్యల్లో పాల్గొన్నట్లు తెలిపారు.



## వీధికుక్కల ఏరివేతకోసం
# టర్కీలో కొత్త చట్టం
### ప్రతిపక్షాలు, జంతుప్రేమికుల నిరసన

**అంకారా, జులై 31:** టర్కీ వీధుల్లో మిలియన్ల కొద్దీపెరిగిపోతున్న వీధి కుక్కలను తొలగించేందుకు టర్కీ ప్రభుత్వం కొత్త చట్టం అమలుకు తెచ్చింది. టర్కిష్ గ్రాండ్ నేషనల్ అసెంబ్లీ ఈ చట్టాన్ని యుద్ధప్రాతిపదికన ఆమోదించింది. వచ్చే వేసవిలోపే ఈ చట్టం అమలుకు తీసుకు వచ్చే లక్ష్యంతో టర్కీ అధికార ప్రభుత్వం ఈ జాగిలాల తొలగింపు చట్టాన్ని ఆమోదించింది. దీనిపై జంతుప్రేమికులు, హక్కుల కార్యకర్తలు భారీ ఎత్తున నిరసన ప్రకటించారు. ఈ చట్టం అమలుకువస్తే వీధి శునకాలను తొలగించడం లేదా చంపడం నిర్మూలించడం వంటిపనులు విధిగాచేస్తారని అందుకు ప్రభుత్వం మూల్యం చెల్లించాల్సి ఉంటుందంటూ నిరసన తెలిపారు. ఈచట్టాన్ని వెంటనే రద్దుచేయాలని లేనిపక్షంలో ప్రభుత్వం అందుకు మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరించారు. అధ్యక్షుడు ఎర్డొగాన్ మాట్లాడుతూ దేశంలో పెచ్చుమీరుతున్న వీధి కుక్కల బెడదను నివారించేందుకు ఈ కొత్తచట్టం అనివార్యం అవుతున్నదని పేర్కొన్నారు. అయితే వీధి కుక్కల పెరుగుదల అంశం మాత్రం ఈ బిల్లులోప్రస్తావన చేయలేదు. ఇస్తాంబుల్‌లోని ఇసషేన్ స్క్వేర్‌లో వందలాదిమంది గుమికూడి ప్రభుత్వానికి నిరసన తెలిపారు. ఈ చట్టాన్ని మేం వీధుల్లో రాస్తామని, వీధి జాగిలాలపట్ల సానుభూతి ప్రజల్లో పెంచుతామని అన్నారు. అలాగే రాజధాని అంకారా నగరంలో జంతుప్రేమికులు మున్సిపల్ కార్యాలయాల ఎదుట భారీ స్థాయిలో నిరసన ప్రదర్శించారు.

# విషాదం జరిగిన తర్వాతనే రెడ్‌అలర్ట్



### అమిత్‌షా వ్యాఖ్యలపై కేరళ సిఎం విజయన్ కౌంటర్

**తిరువనంతపురం, జులై 31:** కేరళలో భారీ వర్షాలు కొండచరియలు విరిగిపడటం గురించి ముందుగానే రెడ్ అలర్ట్ పంపించామని ఆరాష్ట్రం పట్టించుకోలేదని కేంద్రహోంమంత్రి అమిత్‌షా ప్రకటించడంపై కేరళముఖ్యమంత్రి పినరయి విజయన్ ఖండించారు. వయనాడు దుర్ఘటన జరిగిన కొన్ని గంటల తర్వాత రెడ్ అలర్ట్‌లు వచ్చాయని తెలిపారు. అయితే రెస్క్యూవర్క్ కొనసాగుతున్న తరుణంలో ఇది నిందించుకునే సమయం కాదని ఆయన హితవు పలికారు. వయనాడులో 115 నుంచి 204 మిల్లీమీటర్ల వర్షాలు కురుస్తాయని కేంద్ర ప్రభుత్వ వాతావరణ శాఖ హెచ్చరిక జారీచేసిందని విజయన్ తెలిపారు.

తర్వాత 48 గంటల్లో 572 మిల్లీమీటర్ల వర్షం కురిసిందన్నారు. కొండచరి యలు విరిగిపడిన రోజు కేవలం ఆరెంజ్ అలర్ట్ మాత్రమే జారీచేసారన్నారు. విషాదం సంభవించే ముందు ఆప్రాంతంలో ఒక్కసారి కూడా రెడ్ అలర్ట్ ప్రకటించలేదని, కొండచరియలు విరిగి పడిన తర్వాత మాత్రమే ఉదయం ఆరు గంట లకు వారు రెడ్ అలర్ట్‌ప్రకటించారన్నారు. ఈనెల 30,31 తేదీల్లోనే గ్రీన్‌అలర్ట్‌ను జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఈనెల 29న జారీ చేసిందన్నారు. చిన్నపాటి కొండచరియలు విరిగిపడటం రాళ్లపేలుళ్లు సంభవించే అవకాశం ఉందని చెప్పిందన్నారు.

అయితే అప్పటికే భారీ వర్షం కురిసిందని, కొండచరియలు విరిగిపడ్డాయన్నారు. 23నుంచి 29వరకూ వరద హెచ్చరికలు జారీచేసే బాధ్యత ఉన్న కేంద్ర జలసంఘం, ఎలాంటి హెచ్చరికలు జారీచేయలేదని ఈ వాస్తవాలకు విరుద్ధంగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పార్లమెంటుకు సమాచారం ఇచ్చారని విజయన్ విమర్శించారు. కాగా ఈప్రమాదంలో ఇప్పటివరకూ 144 మందిమృతదేహాలు వెలికితీసామని, 191 మంది ఆచూకీ లభించలేదని అన్నారు. 5500 మందిని రక్షించామన్నారు 8వేలమందికిపైగా బాధితులను 82 శిబిరాలకు తరలించినట్లు వెల్లడించారు.

# వయనాడులో పోర్టబుల్ వంతెనలు
### రెండో ప్రపంచ యుద్ధంలో వాడిన బెల్లీ బ్రిడ్జిలు

**న్యూఢిల్లీ, జులై 31:** భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడి భీభత్సం సృష్టించడంతో కేరళలోని వయనాడు అతలాకుతలం అయింది. కొండచరియలు విరిగిపడిన ప్రాంతాలనుంచి ప్రజలను రక్షించేందుకు సహాయక బృందం తాత్కాలిక వంతెనలను ఉపయోగిస్తోంది. రోడ్డు మార్గాలు ధ్వంసమై రాకపోకలకు వీలులేని ప్రాంతాల నుంచి వీటిద్వారా ప్రజలను తరలిస్తున్నారు. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో ఉపయోగించిన వీటిని బేలీ వంతెనలు అని పిలిచేవారు. వయనాడులోని ప్రభావితప్రాంతాలకు ఈపోర్టబుల్ వంతెన నిర్మాణానికి కావాల్సిన పరికరాలను ఢిల్లీ, బెంగళూరులనుంచి రప్పించారు. ఆర్మీబృందం బ్రిడ్జల నిర్మాణంచయేపట్టిందని కేరళ మంత్రి కె రాజన్‌మీడియాకు తెలిపారు. సహాయక చర్యలకు ఇవి ఎంతో కీలకమన్నారు. కొండచరియలు విరిగిపడటంతో రోడ్డుమార్గాలు ధ్వంసమైన ప్రాంతాల్లో చిక్కుకున్న ప్రజలను తరలించేందుకు పోర్టబుల్‌బ్రిడ్జలను వాడిన దృశ్యాలు కూడా ఆర్మీ ఇపుడు సోషల్ మీడియాలో పోస్టుచేసింది. రెండోప్రపంచ యుద్ధంలో బ్రిటిషన్లు ఈ పోర్టబుల్ వంతెనలను అభివృద్ధిచేసారు. వీటిలో ఉపయోగించే పరికరాలను ఒక ప్రాంతంనుంచి మరొక ప్రాంతానికి సులువగా సరఫరాచేయవచ్చు. వాటిని



అసెంబుల్‌చేసేందుకు ప్రత్యేక టూల్స్ అవసరం ఉండదు. ప్రకృతి విపత్తు సమయంలో తాత్కాలిక నడక మార్గాలుగా ఉపయోగిస్తున్నారు. యుద్ధం సమయంలో ఈ వంతెనలను రూపొందించడంలో కీలకంగా వ్యవహరించిన బ్రిటిష్ వార్ ఆఫీస్‌లోని సివిల్ షర్వెంట్ డొనాల్డ్ బెలీపేరుమీదుగా వాటిని అలా పిలుస్తున్నారు. అప్పుడు నిర్మించిన ఈ వంతెనలు ట్యాంకుల బరువును కూడా మోయగలిగే సామర్థ్యంతో ఉన్నాయని అవిలేకపోతే మనంయుద్ధం గెలిచే వారమే కాదని బ్రిటన్ ఫీల్డ్ మార్షల్ విస్కౌంట్ బెర్నార్డ్ మోంటహ్‌గొమెరీ అభిప్రాయం వ్యక్తంచేసారు.

# ఇరాన్‌లో హమాస్ ఛీఫ్ హనియా హత్య!



**టెహ్రాన్, జులై 31 :** హమాస్‌కు భారీ ఎదురు దెబ్బ తలింది. ఆ సంస్థ ఇస్మాయిల్ హనియా ఇరాన్ టెహ్రాన్‌లో జరిగిన దాడిలో మరణించాడు. గత కొన్ని నెలలుగా ఇజ్రాయెల్‌తో పోరాటం చేస్తున్న హమాస్‌కు భారీ ఎదురు దెబ్బ తగిలింది. ఈ సంస్థ చీఫ్ ఇస్మాయిల్ హనియా ఇరాన్‌లో హత్యకు గురయ్యాడు. ఈ విషయాన్ని ఇరాన్ ప్రభుత్వం మీడియా సంస్థ ప్రెస్ టీవీ బుధవారం ప్రకటించింది. ఇస్లామిక్ కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించింది. దీనిని ఇజ్రాయెల్ దాడిగా అభివర్ణించింది. టెహ్రాన్‌లోని ఇంటి వద్ద జరిగిన దాడిలో హనియా, ఆయన బాడీగార్డ్ మృతి చెందినట్లు పేర్కొంది. ఆయన ఇరాన్ నూతన అధ్యక్షుడు మసూద్ పెజిష్కియాన్ ప్రమాన స్వీకార కార్యక్రమానికి హాజరై ఇంటికి వచ్చిన తర్వాత దాడి జరిగినట్లు చెబుతున్నారు. ఈ ఘటనపై దర్యాప్తు మొదలైంది. హనియా మరణంపై హమాస్ పొలిటికల్ బ్యూరో సభ్యుడు మూసా అబు మర్జుక్ ఓ ప్రకటన విడుదల చేశారు. 'ఇది కుట్రపూరితమైన చర్య. దీనికి బదులు తప్పదు' అంటూ ఇజ్రాయెల్‌పై ప్రతీకార హెచ్చరికలు చేశాడు.

ఇజ్రాయెల్ వైమానిక దాడిలో తమ చీఫ్ మృతి చెందాడని హమాస్ ఆరోపించింది. అటు ఈ హత్య ఘటనను పాలస్తీనా అధ్యక్షుడు అబ్బాస్ తీవ్రంగా ఖండించారు. హనియా మృతి వార్తల కథనాలను అమెరికా అధ్యక్ష భవనం వైట్ హౌస్ తెలుసుకుంది. అయితే వాటిపై స్పందించేందుకు మాత్రం శ్వేతసౌధం అధికారి ప్రతినిధి నిరాకరించారు. మరోవైపు ఇజ్రాయెల్ మాత్రం ఈ ఘటనపై ఎటువంటి ప్రకటన చేయలేదు. హనియా 1963లో గాజా సిటీకి సమీపంలో ఓ శరణార్థి శిబిరంలో జన్మించాడు. 1980ల చివర్లో తొలి ఇంతిఫాదా సమయంలో హమాస్‌లో చేరాడు. 1990 తొలిసారి హనియా పేరు వెలుగులోకి వచ్చింది. హమాస్ వ్యవస్థాపకుడు అహ్మద్ యాసిన్‌కు ఇతడు అత్యంత సన్నిహితుడు. రాజకీయ పరమైన సలహాలిస్తూ ఆయనకు కుడిభుజంగా మారాడు. అంచెలంచెలుగా ఎదుగుతూ సంస్థలో అనేక ర్యాంక్‌లు చేపట్టాడు. 2004లో ఇజ్రాయెల్ దాడుల్లో అహ్మద్ యాసిన్ హతమైన తర్వాత హమాస్‌లో కీలక పాత్ర పోషించాడు. 2006లో పాలస్తీనాస్టేట్ ప్రధానిగా ఎంపికైన గాజా పట్టిని పాలించాడు. అయితే, 2007 జూన్ పాలస్తీనా నేషనల్ అథారిటీ అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్ అతడిని పదవి నుంచి తొలగించారు.



## బీరుట్‌పై ఇజ్రాయెల్ దాడి!

**టెల్‌అవీవ్, జులై 31 :** హెచ్‌బొల్లాపై ప్రతీకార దాడులు తప్పవని మూడురోజులుగా హెచ్చరిస్తున్న ఇజ్రాయెల్ లెబనాన్ రాజధాని బీరుట్‌పై క్షిపణులు ప్రయోగించింది. తమ దేశంపై ఇటీవల రాకెట్ దాడికి పాల్పడి 12 మంది చిన్నారులు, యువత మృతికి కారణమైన హెజ్‌బొల్లా ఉగ్రవాద సంస్థ కమాండర్ ఫాద్ షుక్ర్ లక్ష్యంగా ఈ దాడి జరిపింది. ఈ దాడిలో పలు భవనాలు ధ్వంసమయ్యాయి.

ఓ గుర్తు తెలియని వ్యక్తి మరణించారని, షుక్రకు ఎలాంటి ప్రాణహాని జరగలేదని హెజ్‌బొల్లా వర్గాలు పేర్కొన్నట్లు సమాచారం. ఫాద్‌ను అంతమొందించడానికి ఇజ్రాయెల్ చేసిన ప్రయత్నం విఫలమైందని అతడు ప్రాణాలతో బయటపడ్డాని లెబనాన్ పలు వార్తసంస్థలు పేర్కొంటున్నాయి. ఓ డ్రోన్ ద్వారా ఇజ్రాయెల్ లక్ష మూడు మిస్సైళ్లను ప్రయోగించిందని లెబనాన్ ఆధ్వర్యంలోని వార్తా సంస్థ ఎన్‌ఎన్‌ఏ వెల్లడించింది. రాజధాని దక్షిణ ప్రాంతంలో శక్తిమంతమైన పేలుడు శబ్దాలు వినిపించాయంది.

ఇరాన్ మద్దతుగల ఉగ్రవాదులకు అది గట్టి పట్టున్న ప్రదేశం. అయితే ఇజ్రాయెల్ ఆక్రమిత గోలన్ హైట్స్‌లో దాడితో తమకు ఎటువంటి సంబంధం లేదని లెబనాన్ హెజ్‌బొల్లా ఉగ్రవాద సంస్థలో దీర్ఘకాలికంగా ఫాద్ షుక్ర్ పనిచేస్తున్నాడు. సంస్థ ప్రధాన కార్యదర్శి హసన్ నస్రల్లాకు సలహాదారుగా వ్యవహరిస్తున్నాడు. 1983లో బీరుట్‌లోని అమెరికా మెరైన్ కార్ప్స్ బ్యారక్స్‌పై దాడిలో కీలక పాత్ర పోషించాడు. అనాటి ఘటనలో 24 మంది అమెరికా సైనిక సిబ్బంది మృతి చెందారు. షుక్ర్ గురించి సమాచారం అందించిన వారికి అయిదు మిలియన్ల రివార్డు అందిస్తామని అమెరికా ప్రకటించింది.

# పూజా ఖేద్కర్‌పై యుపిఎస్‌సి వేటు



### పరీక్షలకు హాజరుకాకుండా జీవితకాలం నిషేధం

**న్యూఢిల్లీ,జులై 31:** మహారాష్ట్ర పూణెకు చెందిన పూజా ఖేద్కర్‌ను ఐఎఎస్‌గా ఎంపికచేయడాన్ని కేంద్రయూనియన్ పబ్లిక్‌సర్వీస్ కమిషన్ రద్దుచేసింది. అంతేకాకుండా జీవిత కాలం పాటు ఆమె యుపిఎస్‌సి పరీక్షలు రాయకుండా నిషేధం విధించింది. ఇప్పటికే ఆమె అనేకసార్లు బోగస్ గుర్తింపుతో పరీక్షలురాయడంతో యుపిఎస్‌సి తీవ్రంగా పరిగణించింది. యుపిఎస్‌సి ఇందుకు సంబంధించి ఒక ప్రకటన విడుదలచేసింది. సివిల్ సర్వీస్ పరీక్షల నియమనిబంధనలను పూజా ఉల్లంఘించిందని ఇందుకు సంబంధించి షోకాజ్ నోటీసును కూడా జారీచేసామని యుపిఎస్‌సి వెల్లడించింది. పూజా మనోరమా, దిలీప్ ఖేద్కర్‌లు సివిల్‌సర్వీస్‌పరీక్షలు 2022లో ఈ అభ్యర్థిని సిఫారసుచేసారని ఇందుకు సంబంధించి ఆమె అక్రమమార్గాల్లోనే లబ్ధిపొందినట్లు విచారణలో రుజువయిందని అన్నారు. బోగస్ గుర్తింపు ధృవీకరణను జతచేసినట్లు విచారణలో తేలిందని యుపిఎస్‌సి వెల్లడించింది. 34 ఏళ్ల పూజాఖేద్కర్ ఈనెల 25వ తేదీ నోటీసుకు వివరణ పంపించారని అయితే ఆగస్టు 4వ తేదీవరకూ తనకు గడువు కోరారని యుపిఎస్‌సి ఇందుకు సంబంధించి ఆమెకు ఈనెల 30వ తేదీవరకూ మాత్రమే గడువు ఇచ్చినట్లు కూడా వెల్లడించింది. ఇదే చివరి అవకాశమని,ఎలాంటి గడువు పొడిగింపు ఉండదని కూడా స్పష్టంచేసినట్లు తెలిపారు. గడువులోపు స్పందన రానిపక్షంలో యుపిఎస్‌సి చర్యలు తీసుకుంటుందని కూడా తెలిపింది. గడువులోపు ఆమె తన సంజాయిషీ ఇవ్వడంలో విఫలం అయ్యారని ఇందుకు సంబంధించి నియమించిన ప్యానెల్ వివరించింది. యుపిఎస్‌సి వద్ద అందుబాటులో ఉన్న రికార్డులను జాగ్రత్తగా పరీక్షించిందని, సిఎస్‌ఇ 2022 నిబంధనలు పూర్తిగా ఉల్లంఘించారని యుపిఎస్‌సి వెల్లడించింది. అన్ని అంశాలను పరిశీలించిన తర్వాత సిఎస్‌ఇ2022లో ఆమె అభ్యర్థిత్వాన్ని రద్దుచేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే యుపిఎస్‌సి పరీక్షలకు హాజరుకాకుండా ఆమెను శాశ్వతంగా డీబార్‌చేసినట్లు ప్రకటించింది.

పూజాఖేద్కర్ వ్యవహారంతో మొత్తం 15వేల మంది అభ్యర్థుల డేటాను పరిశలించింది. 2009 నుంచి 2023వరకూ ఎంపికయిన ఐఎఎస్ అభ్యర్థుల డేటాను మొత్తం పరిశీలించారు. పూజా మనోరమ దిలీప్ ఖేద్కర్ తప్ప మరే ఇతర అభ్యర్థులు కూడా సిఎస్‌ఇ నిబంధనలప్రకారం అనేకసార్లు పరీక్షలకు హాజరు కాలేదని అన్నారు. పూజా మనోరమ దిలీప్ ఖేద్కర్ వ్యవహారంలో యుపిఎస్‌సి వద్ద ఉన్న ప్రామాణిక విధానం ప్రకారం ఆమె అనేకసార్లు పరీక్షలకు వచ్చినట్లు గుర్తించలేక పోయిందని ఆమె పేరును మార్చుకోవడమే కాకుండా ఆమె తల్లితండ్రుల పేర్లుకూడా మార్చివేసిందని యుపిఎస్‌సి గుర్తించింది. ఈ ప్రామాణిక స్క్రీనింగ్ వ్యవస్థను పరీక్షించేందుకు మరింత కట్టుదిట్టం చేసినట్లు తేలింది. ప్రతి ఏటా అభ్యర్థులు సమర్పించే వేలాది సర్టిఫికేట్లు సమగ్ర తనిఖీ చేయడం కూడా కష్టమేనని వాటి సహేతుకతను నిర్ధారించడం కూడా సంక్లిష్ట వ్యవహారమని వెల్లడించింది.

# హారిస్‌తో చర్చిస్తానో.. లేదో



### అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్

**న్యూయార్క్, జులై 31:** అధ్యక్ష ఎన్నికల బరిలో ప్రత్యర్థి కమలా హారిస్‌తో చర్చిస్తానో లేనో చెప్పలేనని రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒక వార్త ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఈ భేటీకి ఉన్న విలువెంత అని ఆయన ప్రశ్నించారు. 'చర్చిస్తే చర్చిస్తాను. లేదంటే అలా చేయకుండా ఉండటానికి కారణాన్ని చెబుతాన్ను' అని అన్నారు. విలేకరి పదే పదే నొక్కి అడిగినప్పుడు ఆయన ఈ మేరకు స్పందించారు. తానెవరో, హారిస్ ఏమిటో అందరికీ తెలుసునన్నారు. రాష్ట్రాల్లో ఓటింగ్ మొదలయ్యేందుకు ముందే ఎలాంటి ముఖాముఖి అయినా జరగాల్సిన అవసరం ఉందని చెప్పారు. కమలా ముఖాముఖి చర్చకు ట్రంప్ భయపడుతున్నారని ఆమె ఎద్దేవా చేస్తోంది. ఈ సారి తాను ఎన్నికైన తర్వాత క్రైస్తవులు ఇకపై ఎంతమాత్రం ఓటు వేయడానికి వెళ్లాల్సిన అవసరం ఉండదని ఒక కార్యక్రమంలో చేసిన వ్యాఖ్యలపై ట్రంప్ సమాధానం చెప్పాల్సి రావడం కూడా మరో కారణమని పేర్కొంటోంది. తనపై జరిగిన హత్యాయత్నాన్ని టీవీలో ప్రత్యక్ష ప్రసారంలోచూపితన సతీమణి మెలనియా ఆందోళనక గురయ్యారని, కాసేపు ఏమీ మాట్లాడలేకపోయారని ట్రంప్ చెప్పారు. ఆ ఘటన తర్వాత కూడా తాను బహిరంగ ర్యాలీల విషయంలో వెనకడుగు వేయనని స్పష్టం చేశారు. పౌరహక్కుల కోసం ఉద్యమించడంలో అగ్రగణ్యురాలైన ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ స్ఫూర్తిదాయక నేత అని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పేర్కొన్నారు.

# కేరళ సిఎం సహాయ నిధికి అదానీ, విక్రమ్ భారీ విరాళాలు

**తిరువనంతపురం, జులై 31:** వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన ఘటనలో దాదాపు 180 మందికిపైగా మృతిచెందినఘటన యావత్ దేశాన్ని కలిచి వేస్తోంది. ఈ క్రమంలో బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వంతో పాటు దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు ముందుకు వస్తున్నారు. వయనాడ్ విషాదంపై అదానీ గ్రూప్ తీవ్ర విచారం వ్యక్తం చేసింది. ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ప్రముఖ పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీ ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఇలాంటి సమయంలో కేరళ ప్రజలకు అదానీ గ్రూప్ అండగా నిలబడుతుందని అన్నారు. బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు రూ.5 కోట్ల విరాళం ప్రకటించారు. అదానీ గ్రూప్‌తో పాటు, ఆర్పీ గ్రూప్ రవి పిళ్లై, లూలు గ్రూప్ ఇంటర్నేషనల్ ఛైర్మన్ ఎంఎయూసఫ్, అలీ, కల్యాణ్ జువెలర్స్ ఛైర్మన్ ఎండి టిఎస్ కల్యాణ రామన్‌లు కూడా ఒక్కొక్కరూ రూ.5 కోట్ల విరాళాన్ని సిఎం సహాయనిధికి అందిస్తున్నట్లు ప్రకటించారు. వయనాడ్ ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను ఆదుకునేందుకు సిఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.20లక్షలు విరాళంగా ఇస్తున్నట్లు నటుడు విక్రమ్ ప్రకటించారు.

# పాలస్తీనాను పోలియో మహమ్మారి ప్రాంతంగా ప్రకటించిన గాజా!

**గాజా, జులై31:** పాలస్తీనా ప్రాంతలో పోలియో మహమ్మారి కలకలం రేపుతోంది. పాలస్తీనా ప్రాంతాన్ని పోలియో మహమ్మారి ప్రాంతంగా గాజా ఆరోగ్యశాఖ ప్రకటించింది. ఇజ్రాయెల్ సైనిక చర్య వల్ల ఇక్కడ ఆరోగ్య మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయని.. ఈ పరిస్థితులు వైరస్ పునరుజ్జీవానికి దారి తీశాయిని ఆరోపించింది. దక్షిణ ఖాన్ యూనిస్ ప్రాంతంలో సేకరించిన మురుగు నీటి నమూనాల్లో సిపివి2 రకం కనిపించిందని ఆరోగ్యశాఖ ప్రకటించింది. ఏవైనా పోలియో కేసులు నమోదయ్యాయా అనే వివరాలను వెల్లడించలేదు. అయితే వైరస్ ఉనికి, గాజా స్ట్రిప్ సహా పొరుగు దేశాల్లోని నివాసితులకు ఆరోగ్యముప్పు. ప్రపంచ పోలియో నిర్మూలన కార్యక్రమానికి ఎదురుదెబ్బ అని పేర్కొంది.

## చింతపల్లి ఇంటర్ గిరిజన విద్యార్థికి పాడేరు జిజిహెచ్‌లో అత్యవసర వైద్యచికిత్స

### డిడి కొండలరావు ప్రత్యేక చర్యలు



పాడేరు,జులై31,ప్రభాతవార్త

చింతపల్లి గిరిజన సంక్షేమశాఖ పోస్టుమెట్రిక్ వసతి గృహంలో ఉంటూ స్థానిక జూనియర్ కళాశాలలో సీఈసీ గ్రూప్ ద్వితీయ సంవత్సరం విద్యనభ్యసిస్తున్న ఎస్.గణేష్ మలేరియా, పచ్చకామెర్లతో నొకడంతో చింతపల్లి సిహెచ్‌సిలో చికిత్సలు పొందుతున్నారు. దీంతో ఈ సమాచారం తెలుసుకున్న పాడేరు గిరిజన సంక్షేమశాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు చింతపల్లి నుంచి అత్యవసర వైద్యపరీక్షల నిమిత్తం పాడేరు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి గణేష్‌ను తరలించి అత్యవసర చికిత్సలు దగ్గరుండి పర్యవేక్షిస్తూ వైద్యపరీక్షలు అందేలా చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం విద్యార్థి ఆరోగ్య పరిస్థితి బాగానే ఉన్నా విద్యార్థికి మలేరియా, పచ్చకామెర్లు పూర్తిగా నయం అయ్యే వరకూ వైద్యులు, వైద్య సిబ్బంది శ్రద్ధ తీసుకోవాలని డ్యూటీ డాక్టర్లను సిబ్బందిని డిడికొండలరావు సూచించారు.

## కూనవరం మండలంలో వరద బాధితులకు ప్రభుత్వం తక్షణ సహాయం

### బాధిత కుటుంబానికి 3 వేల నగదు, 5 కిలోల బియ్యం పంపిణీ



కూనవరం, జులై 31, ప్రభాతవార్త

వరద బాధితులకు ప్రభుత్వం తక్షణ సహాయం క్రింద కుటుంబానికి 3వేల నగదు, 25 కిలోల బియ్యం పంపిణీ కార్యక్రమం అల్లూరి జిల్లా కూనవరం మండలంలో అధికారులు నిర్వహించారు. మండలంలోని 11 సచివాలయాల పరిధిలోని గ్రామాల్లోని 9995 వరద బాధిత కుటుంబాలకు పంపిణీ కార్యక్రమం జరుగుతుంది. రేషన్ కార్డులున్న 8519 కుటుంబాలకు, పెండ్లి అయ్యి రేషన్ కార్డులేని 1491 కుటుంబాలకు పంపిణీ చేయనున్నారు. బుధవారం రోజున 7284 బాధిత కుటుంబాలకు పంపిణీ చేశారు. టిడిపి నాయకులు బరపాటి ప్రకాష్, ఎలకాని ఉమ, సర్పంచ్ హేమంత్, జనసేన నేతలు బందారు సాంబశివరావు పాల్గొన్నారు.

## మాకవరపాలెం ఎంపిపి సత్యనారాయణ పదవికి రాజీనామా



మాకవరపాలెం జులై 31 ప్రభాతవార్త

మాకవరపాలెం ఎంపిపి పదవికి రుత్తల సత్యన్నారాయణ రాజీనామా చేసారు. ఈమేరకు బుధవారం విశాఖపట్నంలోని జిల్లాపరిషత్ కార్యనిర్వహణ అధికారికి తన రాజీనామా పత్రాన్ని అందజేసారు. మాకవరపాలెం మండల పరిషత్ అధ్యక్షులు రుత్తల సత్యన్నారాయణ నియామక సమయంలో అప్పటి ఎమ్మెల్యే ప్రస్తుత మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ మాకవరపాలెం ఎంపిపి పదవి కేటా రెండున్నర ఏళ్ల కాలపరిమితో ఎమ్మెల్యే సాక్షిగా జరిగిన ఒప్పందం ప్రకారం సత్యన్నారాయణ తన ఎంపిపి పదవికి రాజీనామా చేసారు.

## గ్రేడ్-1 పంచాయితీ అధికారి బాలదొరకు కార్యదర్శి సంఘం సత్కారం



మాకవరపాలెం జులై 31 ప్రభాతవార్త

మాకవరపాలెం మండలంలో తామరం పంచాయితీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ గ్రేడ్-1 పంచాయితీ అధికారిగా పదోన్నతిపొందిన సేవా బాలదొరను మండల కార్యదర్శులు సంఘం ఘనంగా సత్కరించారు. ఈమేరకు బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో పంచాయితీ కార్యదర్శుల సంఘం తరుపున ఎంపిడిఓ చంద్రరావు ఇఓపిఆర్డి సీతామహాలక్ష్మి బాలదొరను పూలమాలలువేసి శాలువతో సత్కరించారు. కార్యదర్శులు సంఘం తరుపున రాచపల్లి పంచాయితీ కార్యదర్శి నాగేశ్వరరావు మాట్లాడుతూ తనతోపాటు మండలంలో తామరం పంచాయితీ కార్యదర్శిగాపనిచేస్తూ మేజర్ పంచాయితీ మాకవరపాలెం గ్రేడ్-1 పంచాయితీ అధికారిగా బాలదొర పదోన్నతి పొందడం ఎంతో గర్వంగా ఉందన్నారు.

## నేడు 6,454 మంది పింఛన్ల సొమ్ము పంపిణీకి ఏర్పాట్లు

రాజవొమ్మంగి, జులై 31, ప్రభాతవార్త



గురువారం మండలంలో గల 16 సచివాలయాల పరిధిలో ఉన్న 6,454 మంది పించనుదారులకు ఒక్క రోజునే సొమ్ములను ఇంటింటికీ వెళ్ళి పంపిణీ చేయడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు రాజవొమ్మంగి ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. 120 మంది సచివాలయ ఉద్యోగులుతో రూ.2కోట్ల 64 లక్షల 13 వేలు 500లు నగదును అందించడం జరుగుతుందన్నారు. సచివాలయాలు వారీగా వివరాలు ఇలా ఉన్నాయి. అమీనాబాద్ 292 మందికి రూ.12,04,000లు, బడదనాంపల్లి 330 మందికి రూ.13,10,500లు, చెరుకుంపాలెం 339 మందికి రూ.13,81,000లు, చికిలింత 347 మందికి రూ.14,24,500లు, దూసరపాము 365 మందికి 15,13,000లు, గడుఓకుర్తి 253 మందికి రూ.9,94,000లు, జడ్డంగి 562 మంది రూ. 22,93,500లు, కింద్ర 445 మంది రూ.17,89,000లు, లబ్బర్తి 627 మందికి రూ.25,33,500లు, లోదొడ్డి 162 మందికి, రూ.6,58,000లు, రాజవొమ్మంగి.1 సచివాలయం పరిధిలో 599 మందికి రూ.25,04,500లు, రాజవొమ్మంగి.2 సచివాలయం పరిధిలో 457మందికి రూ.18,41,500లు, శరభవరం 377 మందికి రూ.15,58,500లు, తంటికొండ 468 మందికి రూ.19,77,000లు, వాతంగి సచివాలయం పరిధిలో 375 మందికి రూ.15,18,000లు, వంచంగి 469 మందికి రూ.19,13,000లునగదు బట్వాడా జరుగుతుందన్నారు.

## ఉపాధిహామీ సామాజిక తనిఖీకి రికార్డులను సిద్ధం చేయండి : ఏపిఓ సురేష్‌కుమార్



రాజవొమ్మంగి, జులై 31, ప్రభాతవార్త

ఉపాధిహామీ సామాజిక తనిఖీకి వనులు వారీగా రికార్డులను సిద్ధం చేయాలని రాజవొమ్మంగి ఉపాధిహామీ ఏపిఓ సురేష్‌కుమార్ టిఏలు, పీల్డ్‌అసిస్టెంట్లుకు సూచించారు.బుధవారం మండల ఉపాధి హామీ కార్యాలయంలో వారంతపు ప్రగతిపై సమావేశాన్ని నిర్వ హించారు. ఏపిఓ సురేష్‌కుమార్ మాట్లాడుతూ 100 రోజులు పని దినాల కల్పన లక్ష్యం పూర్తి కావాలన్నారు. ఏపిఓ సురేష్‌కుమార్, జెఇ శ్రీనివాస్‌రెడ్డి, టిఏలు పెంటన్నదొర, సుబ్బారెడ్డి, లక్ష్మమ్మ, బిఎఫ్‌టిలు రాజబాబు, దుర్గాశ్రీను, తులసి తేజస్విని, లోవకుమారి, ఫీల్డ్‌అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## విద్యాకమిటీల ఎన్నికలపై అందరికీ తెలుపండి : ఎంఇఓ. 1 రాంబాబు

రాజవొమ్మంగి, జులై 31, ప్రభాతవార్త



వచ్చే నెల ఎనిమిదో తేదీన నిర్వహించాల్సిన విద్యాకమిటీల ఎన్నికలపై అందరికీ తెలియజేయాలని ప్రధానో పాధ్యాయులకు రాజవొమ్మంగి .1 రాంబాబుసూచించారు. బుధవారం రాజవొమ్మంగి మండల విద్యావనరులు కేంద్రంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులుతో సమావేశాన్ని నిర్వహించారు. యంఇఓ.2 సూర య్యరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు హాజరు ప్రతీ రోజూ 9.30 ని.లోపు ఆన్‌లైన్ చేయాలన్నారు. రోజువారీ మధ్యాహ్న బోజన మోనూను అప్‌లోడ్ చేయాలన్నారు. యంఇఓ.1 ఎల్. రాంబాబు, యంఇఓ.2 టి.సూరయ్యరెడ్డి, సిఆర్పీలు ఆదినారాయణరెడ్డి, శ్రీనివాస్, సతీష్, మంగరాజు, విష్ణువర్ధన్, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది సుజాత, ఉష, అంటెండర్ ఏసుబాబు పాల్గొన్నారు.

## తిరుపతిలో వెలమ వసతి భవనం



విశాఖపట్నం,జులై 31 ప్రభాతవార్త

వెలమ కులస్తులసౌకర్యార్థం తిరుపతిలో వెలమ వసతి భవనం నిర్మాణం కోసం ప్రయత్నిస్తున్నాట్లు ఆల్ వెలమ సమన్వయకర్త అల్లు శంకరరావు తెలిపారు. ఈమేరకు వెలమ సంక్షేమ సంఘం సెంట్రల్ ఆర్గనైజర్ విశాఖపట్నం అధ్యక్షులు చుక్కా చిన్నబాబు ఆధ్వర్యంలో వసతి భవనం కోసం తిరుపతి వాస్తవ్యులు కర్రి సతీష్‌తో సమావేశం అయ్యారు. ఈ భవనం ఎవిధంగా నిర్మించాలి వాటి వలన ఉపయోగం ఏమిటి వెలమ కులస్తులకు దైవదర్శనం కోసం వెళ్ళినప్పుడు ఎంత వరకు ఉపయోగపడుతుందనే విషయంపై చర్చించారు. సెంట్రల్ కమిటీ కార్యదర్శి బండారు రామకృష్ణ, సిరికి పోతురాజు, కింజరపు సూర్యనారాయణ ,గురూరు రమేష్, మరడాన శేషగిరిరావు, రంధి బుజ్జి, గుండ్రెడ్డి లక్ష్మణ,గుఖపూరు సింహాచలం పాల్గొన్నారు.

## ఉత్కంఠ రేపుతున్న ఉప ఎన్నిక

అనకాపల్లి, జులై 31, ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖ జిల్లాలో ఖాళీగా ఉన్న ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఉత్కంఠ రేపుతోంది ఇందుకు సంబందించి ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింద ఆగస్టు 6వ తేదీన నోటిఫికేషన్ జారీ అవుతుంది. 13వ తేదీ వరకూ నామినేషన్లు స్వీకరణ 14న పరిశీలన 16వ తేదీన ఉపసహరణ 30తేదీన ఓట్లు లెక్కింపు జరుగుతుంది 6వ తేదీన ఎన్నికల ప్రక్రియ ముగుస్తుంది. అంతరవకూ విశాఖ, అనకాపల్లి అల్లూరి జిల్లాలో ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుంది. కాగా రెండు ఎమ్మెల్సీ స్థానాలకు గానూ మూడేళ్లక్రితం స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలల్లో వైసీపీ నుంచి వంశీకృష్ణ శ్రీనివాస్ , వరుదు కళా్యణి ఎన్నికయ్యారు గత ఏడాది నవంబర్‌లో వంశీకృష్ణ వైసీపీ ని వీడి జనసేన పార్టీలో చేరారు. పార్టీ ఫిరాయింపుల నేపధ్యంలో శాసనమండలి చైర్మన్ వంశీకృష్ణ పై అనర్హత వేటు వేయడంతో ఈ స్థానానికి ఇప్పుడు ఉప ఎన్నిక నిర్వహిస్తున్నారు.

### రేసులో గండి బాబ్జీ, నాగిరెడ్డి, బూడి

ఈ ఉప ఎన్నికపై ఇటు కూటమి పార్టీలు అటువైసీపీ దృష్టి సారించి గెలుపే ధ్యేయంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. వాస్తవానికి ఈ ఎన్నికల్లో కూడా వైసీపీ విజయం సాధించాల్సి ఉంది. ఎందుకంటే స్థానిక సంస్థల కోటలో మొత్తం 830మంది సభ్యులు ఉండగా వైసీపీ 650మంది కూటమికి 180మంది మాత్రమే ఉన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది కనుక చాలామంది వైసీపీ ని వీడి అటు జంప్, అయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. 416ఓట్లను ఎవరు సాధిస్తారో వారిని విజయం వర్తింది జీవీఎంసీ కార్పొరేటర్లు, ఎలమంచిలి, నర్సీపట్నం మున్సిపల్ కౌన్సిలర్లు మూడు జిల్లాల్లో స్థానిక సంస్థల ప్రజాపతినిధులకు ఓటు హక్కు ఉంటుంది. వీరికి అధికశాతం మంది కూటమి పార్టీల వైపు చూస్తున్నందున వైసీపీకి గెలుపు అవకాశాలు తక్కువగా కనిపిస్తున్నాయి, సహజంగ్గఅ ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ప్రజాప్రతినిధులు అటు మొగ్గు చూపుతారు. ఈకారణంగా వైపీపీఇక సంఖయ బలం ఉన్నప్పటికి గెలుపు అవకాశాలు కూటమి పార్టీలదే కాగా కూటమి నుంచి విశాఖ సిటీ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు మాజీ మాజీ ఎమ్మెల్యే గండీబాబ్జి పేరు అధ్యక్షుడు పేరు ప్రధానంగా వినిపిస్తోంది జరిగిన ఎన్నికల్లో తన సీటును త్యాగం చేయడమే కాకుండా పార్టీ బలోపేతానికి బాబ్జీ విశేష కృషి చేశారు. బాబ్జీ అభ్యర్థిత్వం పట్ల కూటమి నేతలు సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది కాగా వైసీపీ నుంచి గాజువాక నుంచి మాజీ ఎమ్యెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయడు పేర్లు వినిపిస్తున్నాయి అర్ధికంగా బలియమైన స్థితిలో ఉన్న మాజీ మంత్రి ఉండి ఉమ్మడి జిల్లాలో ఎవరికి అందుబాటులో లేకపోవడం పలు అవినితి ఆరోపణలు ఎదుర్కోవడం వంటివి ఇపుడు తెరమీదకు వస్తున్నాయి అలాగే గాజవాక నియోజకవర్గంలో బలీయమైన స్థితిలె ఉన్న నాగిరెడ్డి దేవన్‌రెడ్డిలను కాదని, ముఖ్యమంత్రిపై ఒత్తిడి తీసుకువచ్చి టిక్కెట్ దక్కించుని పోటీ చేసి పరాజయం పాలయ్యారు. ఈఎన్నికల్లో సొంతపార్టీకి చెందిన స్థానిక ప్రజాప్రతినిధులే అమర్‌కు సహకరించలేదు. నాగిరెడ్డి కుటుంబానికి గాజువాక నియోజకవర్గంలో గట్టి పట్టుంది గత ఐదేళ్లఓ దేవన్‌రెడ్డి నియోజకవర్గం అభివృద్ధికి మంచి కృషి చేసిన కాలంలో ఎటువంటి అవినీతి మరకలు లేకుండా మంచిపేరు తెచ్చుకున్నారు. కనుకనే పవన్‌కళ్యాణ్ వంటద పెద్ద సినీ హీరో ను ఓడించగలిగారు. వైసీపీ సభ్యులలో అధిక శాతం నాగిరెడ్డి వైపు మొగ్గు చూపుతున్నారు. ఆర్థికంగా కూడా బలీయమైన స్థితిలో ఉండడం కలిసివచ్చే అంశంగా చెప్పవచ్చు ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు సౌమ్యుడు జగన్‌కు అత్యంత సన్నిహితుడు కనుక ఆయన పేరు కూడా రేసులో ఉంది.



## సేఫ్టీ విషయంలో మెడికవర్ హాస్పటల్స్ ప్రత్యేక శ్రద్ధ

### మెడికవర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హరికృష్ణ

ఆరిలోవ, జులై 31, ప్రభాతవార్త

వెంకోజీపాలెం మెడికవర్ హాస్పటల్స్‌లో సోమవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదాన్ని నివారించడంలో మెడికవర్ హాస్పటల్స్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో పెనుప్రమాదం తప్పిందని మెడికవర్ ఎగ్జిక్యూటివ్ హరికృష్ణ, రీజనల్ డైరెక్టర్ పద్మజ అన్నారు. ఈ మేరకు మంగళవారం మెడికవర్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశం వాళ్ళు మాట్లాడుతూ సోమవారం రాత్రి 11 గంటలకు విద్యుత్ సంబంధించిన యుపిఎస్ బ్యాటరీలో నుంచి పొగరావడంతో ఆసుపత్రి వర్గాలు గుర్తించి జిల్లా అగ్నిమాపక సిబ్బందికి ఫిర్యాదు చేయడంతో పది నిమిషాల వ్యవధిలో హాస్పటల్‌కు చేరుకొని మంటలను అదుపు చేశారన్నారు. ఆసుపత్రి సిబిఓ డా.మహేష్, యూనిట్ డా.అరుణ్‌కుమార్, డా.నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## 'యాంటీర్యాగింగ్, మోటార్ వాహనాల చట్టం మాదకద్రవ్యాలపై అవగాహన




విశాఖపట్నం, జులై 31, ప్రభాతవార్త

విద్యార్థుల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంతో ఆంధ్రాయూనివర్శిటీ ఇంజనీరింగ్ కళాశాలలో 'యాంటీ ర్యాగింగ్, మోటారు వాహనాల చట్టం, 'హెల్మెట్లు ధరించడం, మాదకద్రవ్యాలపై అవగాహన' అనే అంశంపై ప్రత్యేక సెషన్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీమతి అల్లు నేతృత్వం వహించారు. ఎం.వెంకటేశమ్మ, సీనియర్ సివిల్ జడ్జి మరియు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి పార్థసారథి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ 3టౌన్ పోలీస్ స్టేషన్ విశాఖపట్నం. ఐటీఈఎల్ ఆంధ్రా యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో చేరిన మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం ఓరియంటేషన్ ఇండక్షన్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఈ సెషన్ జరిగింది. శ్రీమతి ఎం.వెంకట శేషమ్మ విద్యాసంస్థల్లో ర్యాగింగ్‌రహిత వాతావరణం ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ర్యాగింగ్ విద్యార్థులపై చట్టపరమైన పరిణామాలు, మానసిక ప్రభావాన్ని ఎత్తిచూపారు. సురక్షితమైన మరియు సమ్మిళిత క్యాంపస్ సంస్కృతిని ప్రోత్సహిస్తూ, తోటివారి గౌరవం, గౌరవాన్ని నిలబెట్టాలని ఆమె కొత్తగా ప్రవేశించిన వారిని కోరారు. శ్రీపార్థసారది మోటారు వాహనాల చట్టం యొక్క లోతైన అవలోకనాన్ని అందించారు. ట్రాఫిక్ నియమాలు, బంధనలకు కట్టుబడి ఉండాల్సిన కీలకమైన అవసరాన్ని నొక్కి చెప్పారు. ద్విచక్రవాహనాలు నడుపుతున్నప్పుడు హెల్మెట్ ధరించడం యొక్క ప్రాణాలను రక్షించే ప్రాముఖ్యతను మరియు పాటించని చట్టపరమైన రిమానాలను తను ప్రత్యేకంగా నొక్కి చెప్పారు.

## ఎన్డీఏ కూటమి గెలుపుతో రాష్ట్రం గాడిన పడింది : తెలుగుశక్తి అధ్యక్షుడు బివి.రామ్

విశాఖపట్నం,జులై 31 ప్రభాతవార్త



వైసీపీ పాలనలో రాష్ట్రం విధ్వంసమై పోతే తిరోగమనంలో పయనించిందని కూటమి గెలుపుతో రాష్ట్రం తిరిగి గాడిన పడిందని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి 50రోజులు పూర్తవుతున్న సందర్భంగా ఆగస్టు ఒకటో తేదీన అంటే గురువారం బాబుపాలన రాష్ట్ర పురోగతి అంశం పై సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సదస్సుకు అన్ని రంగాల నుండి నిపుణులు హాజరై రాష్ట్ర పురోగతి అంశం సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ఈసదస్సుకు అన్ని రంగాల నుండి నిపుణులు హాజరై రాష్ట్ర పురోభివృద్ధికి అవసరమైన సలహాలు సూచనలు ఇస్తారని పేర్కొన్నారు. ఈ సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు చేతు కొరకు ఇప్పటికే పోస్టర్ ను ఆవిష్కరించామని బి.వి.రామ్ పేర్కొన్నారు. ఈ సదస్సులో అన్ని రంగాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గురువారం హోటల్ దసపల్లా వేదికగా ఉదయం 10గంటలకు సదస్సు ప్రారంభం అవుతుందన్నారు. గడచిన ఐదేళ్లలో రాష్ట్రం అన్ని రంగాలలోనూ సర్వనాశనం అయిందని ఈ పరిస్థితుల్లో చంద్రబాబు నాయుడు పరిపాలనను సజావుగా సాగేందుకు సూచనలు ఇచ్చి రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావలసిన సమయం అసన్నమైందన్నారు. భావి తరాల బంగారు భవిష్యత్తు కోసం తెలుగుశక్తి చేస్తున్న మహా యజ్ఞంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రామ్ పిలుపునిచ్చారు.

## నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ అప్పగించాలి .. ఎమ్మెల్యేకు వినతి



ఆరిలోవ, జులై 31, ప్రభాతవార్త

ఆరిలోవ ముస్తఫాకాలనీలో నూతనంగా నిర్మించినటువంటి కమ్యూనిటీ హాల్‌ను మస్జిద్ కమిటీకి అప్పగించాలని బుధవారం తూర్పు నియోజకవర్గం శాసనసభ్యుల వెలగపూడి రామకృష్ణబాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ ప్రాంతంలో సుమారు ఐదు మసీదుల్లో 1500 కుటుంబాలు ఉన్నాయని, ముస్లీంల కొరకు ఆ కమిటీ హాల్లో ముస్లిం మహిళలకు టైలరింగ్‌తో పాటు స్వయం ఉపాధి పథకాలను సంబంధించి ట్రైనింగ్ సెంటర్లు మసీద్ ద్వారా ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. మసీదు ఈ ముస్తఫా ఆరిలోవ అధ్యక్షులు షేక్ యాసిన్ సాహెబ్ బాబా, షేక్ కలిసా, వార్డు ఇంచార్జు రాగతి అచ్యుతరావు, వార్డు అధ్యక్షులు మగడ రాజారావు, 12వ వార్డు అధ్యక్షులు గాడి సత్యంతో పాటు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

## కంచర్లకు సినారె పురస్కారం ప్రదానం



### అతిథులుగా ఎమ్మెల్యేలు గంటాశ్రీనివాస్, విష్ణుకుమార్‌రాజు

జగదాంబ, జూన్ 31,ప్రభాతవార్త

సమాజ సేవకు విశేష సేవలందిస్తున్న కంచర్ల అచ్యుతరావుకు సినారె ఆత్మీయ పురస్కారం అందచేయడం హర్షణీయమని మాజీ మంత్రి గంటాశ్రీనివాసరావు అన్నారు. జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత డా.సి.నారాయణరెడ్డి జయంతి సందర్భంగా డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఆత్రేయ స్మారక కళాపీఠం ఉపకార్ ట్రస్ట్‌చైర్మన్ డా.కంచర్ల అచ్యుతరావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గంటాశ్రీనివాసరావు మాట్లాడుతూ సాహిత్యం ద్వారా తెలుగు పాఠకు జీవం పోసిన మహనీయులు ఆత్రేయ, సినారె అని కొనియాడారు. ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, మాజీ ఎంపి జివిఎల్ నరసింహారావు మాట్లాడుతూ విశ్వవ్యాప్తంగా ఖ్యాతి గాంచిన గాయకులతో పాడించి ఆకట్టుకోవడంలో నిర్వాహకుల కృషిని అభినందించారు.

## నోయిడా ఫ్యాక్టరీని సందర్శించిన శాంసంగ్ వైస్ చైర్మన్

ఆరిలోవ, జులై 31, ప్రభాతవార్త

శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ వైస్ చైర్మన్, సీఈఓ హెడ్ – డివైస్ ఎక్స్‌పీరియన్స్ (డిఎక్స్) జోంగ్–హీ(జెహెచ్) హాన్ ప్రస్తుతం భారతదేశంలో ఈ సంవత్సరం తన పర్యటన రెండవ పర్యటనలో ఉన్నట్లు శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ కో–లిమిటెడ్ ప్రకటించింది. ఈ పర్యటన దక్షిణ కొరియా దిగ్గజ సంస్థ కోసం భారతదేశం పెరుగుతున్న ప్రాముఖ్యతను సూచిస్తుంది.శాంసంగ్ స్మార్ట్‌ఫోన్లు, టాబ్లెట్‌లు, రిఫ్రిజిరేటర్ లను తయారు చేస్తోన్న కంపెనీ నోయిడా ఫ్యాక్టరీని హాన్ సందర్శించారు. ప్రపంచవ్యాప్తంగా అతిపెద్ద, వేగంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో భారతదేశం ఒకటి, శాంసంగ్‌కు భారీ అవకాశాన్ని అందిస్తుందని హాన్ అన్నారు. నోయిడా ఫ్యాక్టరీ మా అతిపెద్ద సదుపాయా లలో ఒకటిగా ఉద్భవించినందుకు నేను సంతోషిస్తున్నానని, ఇది భారతదేశానికి మాత్రమే కాకుండా ప్రపంచానికి ఉత్పత్తి చేస్తుందని తెలిపారు.



## పదవీ విరమణ చేసిన రవిని సత్కరించిన కలెక్టర్

విశాఖపట్నం,జులై 31 ప్రభాతవార్త

తహసీల్దార్ కార్యాలయంలో ల్యాండ్ ప్రొటెక్షన్‌గా పనిచేసి బుధవారం పదవీ విరమణ చేసిన ఏంఎస్.రవిని జిల్లా కలెక్టర్ ఎం.యస్. హరేంధిర ప్రసాద్ సత్కరిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనేక ఏళ్ళు ప్రభుత్వానికి సేవలు అందించి న రవి ఇకపై తమ కుటుంబసభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఆయన ఆరోగ్యంగా ఉండాలని ఆరోగ్యానికి జాగ్రత్తగా చూసుకోవాలని రవికి సూచిం చారు. విశాఖ జిల్లా రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు యస్.ఏ.త్రినాద్, వెంకట రమేష్ కార్యదర్శి సభ్యులు కార్యాలయ సిబ్బంది పాల్గొని రవికి శుభాకాంక్షలు తెలిపారు.

## దక్షిణ నియోజకవర్గం అభివృద్ధికి కృషి

విశాఖపట్నం, .జులై 31, ప్రభాతవార్త

విశాఖ దక్షిణ నియోజకవర్గంలో కాలుష్య సమస్యపై ఇటీవలెనే అసెంబ్లీలో ప్రస్తావన వచ్చిందని కాలుష్య పోర్టు సమస్యపై ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం బుధవారం నిర్వహించారు.దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోర్టు అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భం గా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రయత్నంతో పోర్టు అధికారుల్లో కదలిక వచ్చిందని అన్నారు. కులష్య నివారణతో పాటు దక్షిణ నియోజకవర్గం అభివృద్ధికి పోర్టు హామీ ఇచ్చిందన్నారు.స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి మెడికల్ క్యాంపులు నిర్వహించాలి సిఎస్ఆర్ ఫండ్స్ అధిక శాతం సొత్ నియోజకవర్గం అభివృద్ధికి కేటాయించాలి దక్షిణ నియోజకవర్గం ఏర్పడిన తరువాత నియోజకవర్గం సమస్యలపై మొట్ట మొదటి సారిగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ గళం విప్పారు. కాలుష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారని వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు. దీనిపై ఉప ముఖ్య మంత్రి పర్యావణ శాఖా మంత్రి పవన్‌కళ్యాణ కూడవా స్పందించి తాను కూడా నియోజకవర్గంలో పర్యటిస్తా నని హామీ ఇచ్చారు అసెంబ్లీలో ప్రకటనతో పోర్టు అధికారుల్లో సైతం చలనం వచ్చింది. దీంతో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఓ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని పోర్టు బోర్డు రూంలో నిర్వహించారు. ఈసందర్భంగ దక్షిణ నియోజకవర్గం ముఖ్యంగా ఒన్‌టౌన్ ప్రాంతంలోని పలు సమస్యలను శాసనసభ్యులు పోర్టు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.ముఖ్యంగా ఎస్‌ఆర్ కాలువ చుట్టూ అపరిశుభ్ర వాతావరణం నెలకొందని వెంటనే ఆ పరిసరాలను క్లీన్ చేయించాలని ఆయన పోర్టు అధికారులను కోరారు అంతే కాకుండా కాలువ చుట్టూ పచ్చదనాన్ని పెంపొందించే చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుత అరిశుభ్ర వాతావరణంతో దోమలు వ్యాప్తిస్తున్నాయని పరిసర ప్రాంతాల దోమలు వ్యాప్తిస్తున్నాయని పరిసర ప్రాంతాల ప్రజలు కంటిమీద కునుక లేకుండా ఉంటున్నారని ఎమ్మెల్యే సమస్యను వెలుగులోకి తీసుకువచ్చారు. అంతే కాకుండా పోర్టు కాలుష్యం వల్ల తన నియోజకవర్గంలోని ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని అందువల్ల వెంటనే అక్కడి ప్రజలకు ఆరోగ్య సదుపాయాలను అందించేలా హెల్త్ క్యాంపులను నిర్వహించాలని సూచించారు. భారీ వాహనాల రాక పోకల వల్ల ఒన్‌టౌన్ ప్రాంతంలో ఇబ్బందులు ఎదురువుతున్నాయని సమస్యను పరష్కరించాలని కోరారు. వెంకటేశ్వరస్వామి ఆలయానికి వెళ్లేందుకు పెద్ద వయసు వారు ఇబ్బందులు పడుతున్నందున ఒక లిఫ్ట్‌ను ఏర్పాటు చేస్తే బాగుంటుందని సూచించారు. దీంతో పాటుగా ఒన్‌టౌన్ ప్రాంతంలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించాలని కోరారు. దీంతో పాటుగా యువతకు నైపుణ్య శిక్షణ కల్పించాలని కోరారు. ఒన్‌టౌన్ ప్రాంత ప్రజలకు కమ్యూనిటీ హాల్‌ను నిర్మించి ఇస్తే వారికి ఉపయోగకరంగా ఉంటుందని మెడికల్ క్యాంపులు నిర్వహించాలని స్థానికులకు ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే సూచిం చారు. పోర్టు అధికారులు వేణుగోపాల్ శ్రీరామచంద్ర మూర్తి పలువురు సిపిపి ఆపరేటర్లు జివిఎంసీ జోనల్ కమిషనర్‌ల సిబ్బంది పోల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి కూడా ఎమ్మెల్యే వంశీకృష్ణ సూచనలు చేశారు.

## మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో మెగా క్యాంపస్ డ్రైవ్

విశాఖపట్నం, జులై 31, ప్రభాతవార్త

మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్ ఆధ్వర్యంలో ఈనెల 2న మెగా క్యాంపస్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు సెంట్రల్ మేనేజర్ వరద రవికుమార్ బుధవారం ప్రకటించారు. ఈమేరకు తన కార్యాలయంలో క్యాంపస్ డ్రైవ్ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. ఆరోవాన ఇంజనీరింగ్ సర్వే సర్వీసు ఇండియా ప్రైవేటు లిమిటెడ్ ద్వారా నిర్వహించే క్యాంపస్ డ్రైవ్ అర్హులైన నిరుద్యోగ విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ డ్రైవ్ ద్వారా దాదాపు 10మందికి ఉపాధి అవకాశాలు లభిస్థాయిని ఆయన పేర్కొన్నారు. అనంతరం సొల్యూ షన్స్ హెచ్‌ఆర్ మేనేజర్ బి.రమ్య మాట్లాడుతూ డిప్లోమా, బి.టెక్ విద్యార్థులు 60శాతం ఆటోకాడ్‌లో మంచి నైపుణ్యం ఉన్న వారు డ్రైవ్‌కు అర్హులన్నారు. ఏఆర్‌సిజిఐఎస్, ఏఆర్‌సి మాప్ ఏఆర్‌సిక్యాట్‌లాగ్ మ్యాపింగర్‌తలలో అనుభవం ఉన్న విద్యార్థులకు ఆదనపు ప్రయోజనం ఉంటుందని ఆమె తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు ఆగస్టు 2 ద్వారకానగర్‌లోని వారి క్యాంపస్‌కి నేరుగా లేదా రెజ్యూమ్‌లను హెచ్‌ఆర్ ఎట్‌దిరేట్ ఆఫ్ మిలినియం సాఫ్ట్ సోల్యూషన్.కమ్‌కు పంప వచ్చని ఆమె తెలిపారు. ఈ డ్రైవ్‌కు ఎటువంటి రిజిస్ట్రేషన్ ఫీజులేదని గరిష్టంగా విద్యార్థులు అ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,రాబోయే 2 వారాల్లో మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ మెగా ఐటి కంపెనీలతో క్యాంపస్ డ్రైవ్‌ను నిర్వహించబోతున్నట్లు వెల్లడించారు. అభ్యర్థులు వారి వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.మిలినియం సాఫ్ట్‌వేర్‌సోల్యూషన్స్.కమ్‌ని లేదా 9248753098లో సంప్రదించవచ్చు.కె.దివ్య హెచ్‌ఆర్ ఎగ్జిక్యూటివ్ ఇతరుల సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ

విశాఖపట్నం, జులై 31, ప్రభాతవార్త

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి సంబంధిత అధికారులంతా ప్రత్యేక చొరవ చూపాలని బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. పరిహారం చెల్లింపు ప్రక్రియలో జాగురూకతతో వ్యవహరించాలని నిర్ణీత కాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఇతర అధికారులతో కలిసి కలెక్టరేట్ మీటింగ్ హాలులో బుధవారం ఉదయం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్టుపై డిస్ట్రిక్ట్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. వివిధ అంశాలపై చర్చించారు. కేసుల పరిష్కారానికి అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. సమావేశంలో భాగంగా సాంఘిక సంక్షేమశాఖ ఉపసంచాలకులు రామారావు గత సమావేశంలో చర్చించి తీసుకున్న చర్యల గురించి వివరించారు. ఇప్పటి వరకు అండర్ ఇన్వెస్టిగేషన్‌లో 138కేసులు, కోర్టు ట్రైల్ రన్‌లో 699 కేసులు పెండింగ్ ఉన్నాయని తెలిపారు. పలు అంశాలపై స్పందించిన కలెక్టర్ ఆయా అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై దిశ నిర్దేశం చేశారు. ఎస్సీ ఎస్టీలపై జరుగుతోన్న దాడులను ఇతర చర్యలను ముందు గానే పసిగట్టి నివారించాలని పేర్కొన్నారు. సివిల్ రైట్స్ పై ఎస్సీ ఎస్టీలకు పూర్తిగా అవగాహన కల్పించాలని వారు నివాసముండే చోటుకు అధికారులు వెళ్లి ప్రత్యేక అవగాహన శిబిరాలు నిర్వహించాలని సూచించారు. కేసుల పరిష్కారంలో పరిహారం చెల్లింపుల్లో బాధితులకు అండగా నిలవాలని సూచించారు. ఐటీడీఏ కాలంలో అధికార యంత్రాంగం చేపడుతున్న చర్యల వల్ల కేసులు తగ్గుముఖం పడుతున్నాయని ఈ పరిస్థితి మరింత మారాల్సి ఉందని పేర్కొన్నారు. పోలీసు శాఖ పరిధిలో కోర్టుల పరిధిలో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరిస్తూ కేసులను త్వరితగతిన పరిష్కరిస్తూ బాధితుల్లో విశ్వాసం నింపాల్సిన బాధ్యత మనందరి పైనా ఉందని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. సమావేశంలో పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్ పోలీస్ జాయింట్ కమిషనర్ ఫక్కీరప్ప డీసీపీ క్రైం రత్నం ఇన్‌ఛార్జ్ డీఆర్వో శ్రీరామమూర్తి ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ టివిఆర్ మూర్తి సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు రామారావు, ఇతర విభాగాల జిల్లా స్థాయి అధికారులు డీసీపీలు ఏసీపీలు పాల్గొన్నారు.

## CLASSIFIEDS

### CHANGE OF NAME

I, ARELLI NAGASWARRAO S/O ARELLI BALAYYA, R/O 10-185, PEDDA HARIJANAPETA, KARAPA, KAKINADA, AP changing my name from ARELLI NAGASWARRAO to ARELLI NAGESWARA RAO S/O ARELLI BALAYYA henceforth being called as ARELLI NAGESWARA RAO for all purposes. (Ro.No.17768)

I, NUNNA PADMA SATYA SRI LAXMI W/O NUNNA VENU GOPAL R/O 31-29-1/10, SF-2, BLOCK-C,KALYAN ENCLAVE, KURMANNAPALEM, VIZAG, changing my name from NUNNA PADMA SATYA SRI LAXMI to PASAGADA PADMA SATYA SRILAKSHMI W/O NUNNA VENU GOPAL henceforth being called as PASAGADA PADMA SATYA SRILAKSHMI for all purposes. (Ro.No.17667)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## ఇండియన్ బ్యాంక్ — విశాఖపట్నం శాఖ

30-9-3, శారదా వీధి, దాబా గార్డెన్స్, విశాఖపట్నం, ఫోన్.0891-2568910

### స్వాధీనత ప్రకటన

రూలు 8(1) ప్రకారం (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **ఇండియన్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్స్ 8 మరియు 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు / హామీదారులు: 1. మెస్సర్స్ టీమ్ జెఇసి ప్రోజెక్ట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, మేనేజింగ్ డైరెక్టర్ : శ్రీ ఎస్. నాగభూషణం,** 7-14-60, రామాలయం వీధి, పాత గాజువాక, విశాఖపట్నం – 530026 **(ఋణగ్రహీత). 2. శ్రీ నొట్ల నాగభూషణం,** తండ్రి : నూకరాజు, 63-3-3/84, ఫ్లాట్ నెం.501, 4వ ఫ్లోర్, ఎల్‌జి ఎమరాల్స్, జవహర్ నగర్ రోడ్డు, శ్రీహరిపురం, విశాఖపట్నం – 530026 **(మేనేజింగ్ డైరెక్టర్, హామీదారు & తనఖాదారు). 3. శ్రీ పోతనపల్లి సుధాకర్,** తండ్రి : శ్రీరాములు, 7-14-60, రామాలయం వీధి, పాత గాజువాక, విశాఖపట్నం – 530026 **(డైరెక్టర్ & హామీదారు). 4. శ్రీమతి నొట్ల లలిత రాణి,** భర్త : ఎస్. నాగభూషణం, 63-3-3/84, ఫ్లాట్ నెం.501, 4వ ఫ్లోర్, ఎల్‌జి ఎమరాల్డ్, జవహర్ నగర్ రోడ్డు, శ్రీహరిపురం, విశాఖపట్నం – 530026 **(హామీదారు & తనఖాదారు)** వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.5,58,73,741/-** (అక్షరాల ఐదు కోట్ల యాభై ఎనిమిది లక్షల డెబ్బై మూడు వేల ఏడు వందల నలభై ఒక్క రూపాయలు మాత్రమే) మరియు అంగీకరించిన రేటు ప్రకారం వడ్డీ మరియు డిమాండ్ నోటీసు తేదీ నుండి ఈ తేదీ వరకు ఛార్జీలు నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.09-05-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 మరియు 9 ప్రకారము **తేది.26-07-2024**న దిగువ పేర్కొన్న ఆస్థిని స్వాధీనత తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్థి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది.25.07.2024** నాటికి **రూ.5,39,30,293/–** (అక్షరాల ఐదు కోట్ల ముప్పై తొమ్మిది లక్షల ముప్పై వేల రెండు వందల తొంభై మూడు రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

షెడ్యూలు ఆస్తులు దిగువ పేర్కొన్న సౌకర్యాలకు కూడా పొడిగించబడినాయి.

| వ. సం. | ఖాతా నెం. | సౌకర్యం స్వభావం | పరిధి (లక్షలలో) | బ్యాలెన్స్ (రూ.) (తేది.25.07.2024 నాటికి) |
|---|---|---|---|---|
| 1 | 6317349835 | IBHL | 28.00 | 24,10,403.00 |
| 2 | 6317350851 | IBHL | 28.00 | 24,09,469.00 |
| | | మొత్తం | రూ.56.00 | 48,19,872.00 |

**తనఖా ఆస్తులు – షెడ్యూలు**

**ఐటమ్ నెం.1 (గోపాలపట్నం ఎస్ఆర్ఓ వద్ద రిజిష్టర్డు కాబడిన డాక్యుమెంట్ నెం.7165/2005 ప్రకారం):** పెందుర్తి రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ మరియు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, వార్డు నెం.1, చినముషిడివాడ గ్రామం వద్ద టి.ఎస్.నెం.199/పి లోని ప్లాట్ నెం. ఎల్‌ఐజి-22లో 657.27 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో నిర్మించిన ఇంటి నెం.ఎల్‌ఐజి-22తో గల 111.11 చ॥గ॥లు లేదా 92.96 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఆస్తి. **హద్దులు : తూర్పు :** ఓపెన్ స్పేస్, **దక్షిణం :** ఎల్‌ఐజి ఇ.నెం.23, **పడమర :** రోడ్డు, **ఉత్తరం :** ఎల్‌ఐజి ఇ.నెం.21 ఉమ్మడి గోడ. **ఆస్తి యజమాని : శ్రీమతి ఎస్. లలిత రాణి, భర్త : నాగభూషణం.**

**ఐటమ్ నెం.2 (సబ్బవరం ఎస్ఆర్ఓ వద్ద రిజిష్టర్డు కాబడిన డాక్యుమెంట్ నెం.2117/2006 ప్రకారం):** లంకలపాలెం రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ మరియు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, లంకలపాలెం గ్రామం, నెం.191/3 లోని ఎ.0.25.5 సెంట్లు లేదా 1234.2 చ॥గ॥ల విస్తీర్ణం గల మెట్ట భూమి యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** డ్రైనేజీ, **దక్షిణం :** రైల్వే ట్రాక్, **పడమర :** వై.వి. నరసింహం గారికి చెందిన మెట్ట భూమి, **ఉత్తరం :** పరదేశమ్మ తల్లి మణ్యంకు చెందిన మెట్ట భూమి మరియు రోడ్డు. **ఆస్తి యజమాని : శ్రీమతి ఎస్. లలిత రాణి, భర్త : నాగభూషణం.**

**ఐటమ్ నెం.3 (లంకెలపాలెం ఎస్ఆర్ఓ వద్ద రిజిష్టర్డు కాబడిన డాక్యుమెంట్ నెం.2056/2011 ప్రకారం):** లంకలపాలెం రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ మరియు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, లంకలపాలెం గ్రామం, పట్టా నెం.309 మరియు సర్వే నెం.190/3 లోని ఎ.0.15 సెంట్లు లేదా 0.060 హెక్టార్లు మరియు నెం.157, సర్వే నెం.191/3 లోని ఎ.0.25.5 సెంట్లు లేదా 0.102 హెక్టార్లు విస్తీర్ణం, రెండు కలిపి ఎ.0.40.5 సెంట్లు లేదా 0.164 హెక్టార్లు లేదా 1960.2 చ॥గ॥లు లేదా 1618.77 చ॥మీ॥ల విస్తీర్ణం గల మెట్ట భూమి యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** డ్రైనేజీ (గెడ్డ), **దక్షిణం :** రైల్వే ట్రాక్, **పడమర :** డ్రైనేజీ (గెడ్డ), **ఉత్తరం :** పరదేశమ్మ తల్లి మణ్యంకు చెందిన మెట్ట భూమి మరియు డ్రైనేజీ. **ఆస్తి యజమాని : శ్రీమతి ఎస్. లలిత రాణి, భర్త : నాగభూషణం & శ్రీ ఎస్. నాగభూషణం, తండ్రి : నూకరాజు.**

**ఐటమ్ నెం.4 (గాజువాక ఎస్ఆర్ఓ వద్ద రిజిష్టర్డు కాబడిన డాక్యుమెంట్ నెం.821/2015 ప్రకారం):** గాజువాక రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ మరియు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, గుల్లలపాలెం గ్రామం, ఎస్.నెం.33/1, జవహర్ నగర్, శ్రీహరిపురం వద్ద ప్లాట్ నెం.14 లోని 533.50 చ॥గ॥లు లేదా 446.075 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణంలోని, 320.1 చ॥గ॥ల మొత్తంలో 53.34 చ॥గ॥లు లేదా 44.59 చ॥మీ॥ల విస్తీర్ణంలోని "ఎల్.జి.ఎమరాల్డ్" నాల్గవ అంతస్తు నందు 1475 చ॥అ॥లు (కామన్ ఏరియాలతో సహా) ప్లింత్ ఏరియాతో మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 60 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో గల ఫ్లాట్ నెం.502 ఆస్తి. **మొత్తం ఆస్తి హద్దులు : తూర్పు:** ప్లాట్ నెం.15, **దక్షిణం:** ప్లాట్ నెం.17, **పడమర :** 60 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం :** 30 అ॥ల వెడల్పు రోడ్డు. **నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం.502 హద్దులు : తూర్పు :** ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్, **దక్షిణం :** కామన్ కారిడార్, **పడమర :** ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్, **ఉత్తరం :** ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్. **ఫ్లాట్ యజమాని : శ్రీ ఎస్. నాగభూషణం, తండ్రి : నూకరాజు.**

**ఐటమ్ నెం.5 (గాజువాక ఎస్ఆర్ఓ వద్ద రిజిష్టర్డు కాబడిన డాక్యుమెంట్ నెం.822/2015 ప్రకారం):** గాజువాక రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ మరియు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, గుల్లలపాలెం గ్రామం, ఎస్.నెం.33/1, జవహర్ నగర్, శ్రీహరిపురం వద్ద ప్లాట్ నెం.14 లోని 533.50 చ॥గ॥లు లేదా 446.075 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణంలో, 320.1 చ॥గ॥ల మొత్తంలో 53.34 చ॥గ॥లు లేదా 44.59 చ॥మీ॥ల విస్తీర్ణంలోని "ఎల్.జి.ఎమరాల్డ్" నాల్గవ అంతస్తు నందు 1475 చ॥అ॥లు (కామన్ ఏరియాలతో సహా) ప్లింత్ ఏరియాతో మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 60 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో గల ఫ్లాట్ నెం.501 ఆస్తి. **మొత్తం ఆస్తి హద్దులు : తూర్పు:** ప్లాట్ నెం.15, **దక్షిణం:** ప్లాట్ నెం.17, **పడమర :** 60 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం :** 30 అ॥ల వెడల్పు రోడ్డు. **నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం.501 హద్దులు : తూర్పు :** ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్, **దక్షిణం :** ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్, **పడమర :** ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్, **ఉత్తరం :** కామన్ కారిడార్. **ఫ్లాట్ యజమాని : శ్రీ ఎస్. నాగభూషణం, తండ్రి : నూకరాజు.**

తేది : 26-07-2024
ప్రదేశం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం శాఖ

## మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో మెగా క్యాంపస్ డ్రైవ్



6లో



జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్‌ను బుధవారం తన ఛాంబర్‌లో జిసిసి ఎండి కల్పనాకుమారి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అరకు కాఫీ, సహజ సిద్ధ తేనె, తదితర కిట్లను అందజేశారు.
- విశాఖపట్నం, ప్రభాతవార్త

# ఉత్కంఠ రేపుతున్న ఉప ఎన్నిక

- ఎమ్మెల్సీ ఎన్నికకు షెడ్యూల్ విడుదల
- రేసులో గండి బాబ్జీ, నాగిరెడ్డి, బూడి
- అమర్‌పై ఆసక్తి చూపని వైసిపి సభ్యులు



6లో

# మోగిన నగారా

- స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు నోటిఫికేషన్
- తక్షణమే అమల్లోకి ఎన్నికల కోడ్ - స్పష్టం చేసిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్
- యంత్రాంగం సిద్ధంగా ఉండాలని ఆదేశాలు - ప్రకటనలకు ముందస్తు అనుమతి తప్పనిసరి
- వెబెక్స్ ద్వారా జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష



9లో

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల ..

## పరిష్కారానికి ప్రత్యేక చొరవ

- సమావేశంలో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్



6లో

## దక్షిణ నియోజకవర్గ అభివృద్ధికి కృషి

- కాలుష్య సమస్యపై పోర్టు ఉన్నతాధికారులతో ఎమ్మెల్యే వంశీకృష్ణ సమీక్ష - సహకరిస్తామని అధికారుల హామీ



6లో



ఏపిఈపిడిసిఎల్ విశాఖపట్నం సర్కిల్ ఆపరేషన్స్ ఎస్ఈగా జి.శ్యాంబాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన మహేంద్రనాథ్ బదిలీపై కార్పొరేట్ కార్యాలయానికి వెళ్లారు.
విశాఖపట్నం , ప్రభాతవార్త

## గంజాయి సాగు చేస్తే చర్యలు

- అల్లూరి కలెక్టర్ దినేష్ కుమార్ - డిఐజి గోపినాథ్ శెట్టి



9లో

## స్థాయి సంఘం నామినేషన్లు అన్నీ సక్రమమే

- జివిఎంసి కమిషనర్ సంపత్‌కుమార్
- ఈ నెల 7వ తేదీన ఎన్నికలు, ఫలితాలు



9లో

సకాలంలో బకాయిలను...

## వసూలు చేయండి

సందర్శకులకు అన్ని సదుపాయాలు కల్పించండి- విఎంఆర్డీఏ కమిషనర్ విశ్వనాథన్




9లో

## చింతూరులో పారిశుధ్య పనులు

- స్వయంగా దగ్గరుండి పర్యవేక్షించిన డిఎల్‌పివో రాఘవన్
- పంచాయతీ కార్యదర్శికి పలు సూచనలు, సలహాలు
- క్లోరినేషన్ పనులు చేపట్టాలని సిబ్బందికి ఆదేశం



8లో

## గంజాయి నిందితులను అరెస్టు చేయాలి




- అనకాపల్లి ఎస్పీ దీపిక పాటిల్
- జిల్లా ఎస్పీ కార్యాలయంలో నేర సమీక్షపై సమావేశం
- త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశం

9లో

## పొంచి ఉన్న ప్రమాదం





9లో

- ఏజెన్సీలో ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలు
- ముంచంగిపుట్టు మండలం బుంగాపుట్టు, లక్ష్మీపురం పంచాయతీల్లోని 30 గ్రామాలకు రాకపోకలు బంద్

## పెండింగ్ కేసులు పరిష్కరించండి

- ఆనందపురం పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన సిపి శంఖబ్రత బాగ్చి



9లో

## పదవీ విరమణ పొందిన ఎస్సై రమేష్ బాబుకు ఘనంగా వీడ్కోలు



**కసింకోట జూలై, 31, ప్రభాతవార్త**

పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్గా పనిచేస్తున్న కే రమేష్ బాబు బుధవారం పదవి విరమణ పొందారు. ఈ కార్యక్రమానికి రసం కోట సీఐ వినోదబాబు పాల్గొని మాట్లాడుతూ ఎస్సై రమేష్ బాబు సమర్థవంతంగా తన విధులను నిమర్వించారని కొనియాడారు. అనంతరం జ్ఞాపకా అందజేసి సాలువ కప్పి పూలదండలతో సిఐ వినోద్ బాబు రమేష్ బాబు దంపతులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఎస్సై జె నాగేశ్వరరావు సిబ్బంది పాల్గొన్నారు.

## యువతే తెలుగుదేశం పార్టీకి పట్టుకొమ్మలు : భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



**భీమునిపట్నం జూలై, 31, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి యువతే ప్రధానభూమిక పోషిస్తుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. భీమిలి జోన్ 3 వ వార్డు తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మారోజు సంజీవకుమార్ 36 వ జన్మదినం సందర్భంగా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అభినందనలు తెలియజేసారు. విశాఖలో ఉన్న ఎమ్మెల్యే నివాసం వద్ద మారోజు సంజీవకుమార్ తో కేక్ కట్ చేయించి దుస్సాలువతో సత్కరించారు. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి యువత పార్టీకి వెన్నెముకగా నిలిచిందని గంటా శ్రీనివాసరావు అన్నారు. నా 25 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో కూడా యువత ప్రత్యక్షపాత్ర పోషించిందని అన్నారు. సంజీవకుమార్ ఇలాంటి జన్మదిన వేడుకలు కుటుంబసమేతంగా మరెన్నో జరుపుకోవాలని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చిక్కాల విజయ్ బాబు, కోరాడ రాజబాబు, గంటా నూకరాజు తదితరులు పాల్గొన్నారు. భీమిలి పార్టీ కార్యాలయంలో కూడా గంటా నూకరాజు ఆధ్వర్యంలో కార్యకర్తలు సమక్షంలో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాసరపు నాగరాజు, సంకురుభుక్త జోగారావు, అప్పికొండ నూకరాజు, కొక్కిరి అప్పన్న, అర్ధపాకల గురునాథ్, గండిబోయిన పోలిరాజు, నొల్లి రమణ, వియ్యపు పోతురాజు, జలగడుగుల మురళి, అప్పికొండ నర్సింగరావు, పైడిపల్లి ఎల్లయ్యమ్మ, శ్రీనివాసరావు మాస్టర్, పైడిపల్లి నర్సింగరావు, కాసరపు ఎల్లాజీ, కర్రి శివ, వాసుపల్లి వంశీ, మహేష్, డింగి సత్యనారాయణ, అడ్వకేట్ యానాపు శ్రీను, వాడమొదలు తవుడయ్య, నాయుడు, చలపతి, సత్తరవు చిన్న, కాసరపు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎటపాక ఎంఇఒ బాలరాజుకు సత్కారం



**ఎటపాక, జూలై, 31, ప్రభాతవార్త**

మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారి నీలి బాలరాజు పదవి విరమణ సందర్భంగా ఆట తరపున మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం నీలి బాలరాజు ని ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ తరపున ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి పూసం శ్రీను మాట్లాడుతూ ఎలాంటి రిమార్క్ లేకుండా 40 ఏళ్లు సర్వీసు పూర్తి చేసుకుని పదవి విరమణ పొందడం చాలా గర్వకారణం అన్నారు. సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా ప్రారంభించి స్కూల్ అసిస్టెంట్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా తదనంతరం మండల విద్యాశాఖ అధికారిగా అంచలంచెలుగా ఎదుగుతూ ఉత్తమ సేవలు అందించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి - 2 సరియం రాజులు,ఆట మండల అధ్యక్షులు కాక రాజు, ప్రధాన కార్యదర్శి కాక శివశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు నూప అనిల్, జిల్లా కార్యదర్శులు పాయం ప్రసాద్, మానే ప్రవీణ్, కట్టం వెంకటేశ్వర్లు, సోడే శ్రీను, పంద కిరణ్ కుమార్, అపక నాగేశ్వరరావు, కుర్సం రాకేష్, కుర్సం పొదయ్య పాల్గొన్నారు.

## ఒడ్డిగూడెం వరద బాధిత కుటుంబాలకు బియ్యం పంపిణీ



**వి.ఆర్.పురం, జూలై, 31, ప్రభాతవార్త**

మండలంలోని ఒడ్డుగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో బుధవారం వరద బాధితులకు వరద సహాయక బియ్యాన్ని సర్పంచ్ సోడి నరసమ్మ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో వి.ఆర్.ఒ వినోద్ కుమార్, స్టోర్ట్ కీపర్ గొర్రె రామారావు, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ బొర్రా నరేష్ కుమార్, టిడిపి మాజీ మండల అధ్యక్షులు, ఆ పార్టీ సీనియర్ నాయకులు బొర్రా నరసింహారావు, మండల నాయకులు ముత్యాల శంకర్రావు, బూత్ ఇన్చార్జులు అచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.

## అపరచితులకు బ్యాంక్ సమాచారం ఇవ్వరాదు



**ఆనందపురం, జూలై, 31, ప్రభాతవార్త**

అపరిచిత వ్యక్తులకు ఆర్థిక లావాదేవీలు వివరాలు ఇవ్వరాదని ఆర్‌బిఐ అక్షరాస్యత అభివృద్ధి అధికారి పార్నిపల్లి పూర్ణిమ చెప్పారు. మండలంలోని లొడగలవానిపాలెం సచివాలయంలో రిజర్వు బ్యాంకు అఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు ఏకీకృత ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డ్వాక్రా మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యమంలో ఆర్థిక అక్షరాస్యత, జిల్లా కౌన్సిలర్ మధు సూదనరావు ఏపీఎం నాగభూషణరావు, సీసీలు భాస్కర్ రావు, అప్పలనాయుడు, కన్నబాబు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయునికి ఘన వీడ్కోలు



**భీమునిపట్నం జూలై, 31, ప్రభాతవార్త**

ఉపాధ్యాయునిగా నిర్విరామంగా సేవలందించి పదవి విరమణ చేయబోతున్న ప్రధానోపాధ్యాయున్ని సన్మానించడం పూర్వజన్మ సుకృతమని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు డిఏఎన్ రాజు(బుజ్జి రాజు) అన్నారు.భీమిలి మండలం తాళ్లవలస పంచాయతీ ఎంపిపి స్కూల్ ప్రధానోపాధ్యాయుడు నిడిగట్టు.అప్పారావు విద్యా కమిటీ చైర్మన్ బోని ఈశ్వర్ కుమార్, నాయకులు,గ్రామస్తులు,విద్యాకమిటీ సభ్యులు ఘనంగా వీడ్కోలు పలికారు. ముందుగా పలువురు దుస్సాలువలు పూలగుచ్చాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. .కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు ఎంఈఓ శివరాణి,ఎంపీటీసీ కోరాడ రమణ, టిడిపి సీనియర్ నాయకులు అనిల్ ప్రసాద్, మాజీ సర్పంచ్ బోని వెంకటరమణ,సాగిరాజు రాంబాబు తదితరులు పాల్గొని ప్రధానోపాధ్యాయుని సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సహచర ఉపాధ్యాయుని శామ్యూల్ రాణి,విద్యా కమిటీ సభ్యులు లచ్చి రమాదేవి, సత్యవతి,మంగవేణి లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు లేని ప్రతి పేద వాడికీ ఇల్లు ఇస్తాం

**మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్:**



**పాడేరు, జూలై, 31, ప్రభాతవార్త**

పేదవాడి సొంత ఇంటి కల తెలుగు దేశం పార్టీ కే సాధ్యం అని మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. బుధవారం పాడేరు క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడారు. పేద మధ్య తరగతి వారి కోసం రూ.4 లక్షలు ఇంటి నిర్మాణానికి అందజేయనున్నట్లు శ్రావణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి బాకూరు సర్పంచ్ వెంకట రమణ రాజు స్టేట్ ఎస్టీ సెల్ కార్యదర్శి సుబ్బారావు హుకుంపేట మండల ప్రధాన కార్యదర్శి సూర్యకాంతం దారెల సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామి హోకొల్ సర్పంచ్ శత భూషణ్ నాయుడు పెదబయలు మండల మహిళా అధ్యక్షురాలు మహేశ్వరి టీడీపీ నాయకులు బోను తిరుపతిరావు మత్స్య రాజు క్లస్టర్ ఇంచార్జ్ మురళి ఐటీడీపీ కన్వీనర్ సాగర్ బుక్కు జగదీష్ తదితరులు పాల్గొన్నారు

## పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య పనులను పరిశీలించిన డి.ఎల్.పి.ఓ



**చింతూరు, జూలై, 31, ప్రభాతవార్త**

చింతూరు మండల కేంద్రంలోని ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల పరిసరాల్లో అపరిశుభ్ర వాతావరణము నెలకొని ఉన్న దృష్ట్యా పారిశుధ్య పనులు చేపట్టారు. బుధవారం చేపట్టిన ఈ పనులను డి ఎల్ పి ఓ రాఘవన్ సందర్శించి పర్యవేక్షించారు. పంచాయతీ కార్యదర్శికి పలు సూచనలు జారీ చేశారు. కుమ్మూరు పంచాయతీ పరిధిలో వాటర్ ట్యాంక్ లో లోకి ఉన్న క్లోరినేషన్ పరిశీలించిన ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే క్లోరినేషన్ పనులు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు చింతూరు పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, ఈవోపీఆర్డీ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

## రేపు మాధవధార పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**మాధవధార, జూలై, 31, ప్రభాతవార్త**

ఆగష్టు 2వ తేది అనగా శుక్రవారం నాడు ఏపీఈపీడిసిఎల్ ఆపరేషన్ డివిజన్ జోన్ 2లో గల 11 కేవి తెన్నేటి నగర్ ఫీడర్ మరియు 11కేవీ కళింగ నగర్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల దృష్ట్యా నిర్వహణ పనుల నిమిత్తం శుక్రవారం నాడు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని స్థానిక జోన్ -2 ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి కె నాయుడు బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.దీంతో కనకదుర్గా ఫంక్షన్ హాల్ జంక్షన్,మాధవధార,గాయత్రి జంక్షన్,మురళీ నగర్ మెయిన్ రోడ్, జనతా గ్యారేజ్ లేన్,గ్యాస్ గోడౌన్ జంక్షన్ మరియు తెన్నేటి నగర్,మాధవస్వామి ఆలయ రోడ్డు,గిరిధర ఎంక్లేవ్,కళింగ నగర్ ప్రాంతాల్లో శుక్రవారం నాడు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు.కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఆకస్మిక తనిఖీ చేసిన శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు

**పాడేరు, జూలై, 31, ప్రభాతవార్త**



పాడేరుమండలం మినుములూరు పంచాయతీ కేంద్రంలో ఉన్న ఆరోగ్య కేంద్రాన్ని పాడేరు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు తనిఖీ చేసి రోగుల స్థితిగతులు మందులు నిల్వ గురించి అడిగి తెలుసుకున్నారు, రికార్డులు పరిశీలించారు. గ్రామల్లో మెడికల్ క్యాంపు నిర్వహించి వైద్య సిబ్బంది పంపించి సేవలు అందించాలని వైద్యులకు ఆయన ఆదేశించారు, అలాగే హాస్పిటల్ సమస్యలు గురించి డాక్టర్ గోపాల్ కృష్ణ తో ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు అదనంగా సిబ్బంది హెల్త్ అసిస్టెంట్ లు కావాలని అడగ్గా, ఈ విషయంపై పై అధికారులతో మాట్లాడతానని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లంకేల చిట్టమ్మ, మాజీ సర్పంచ్ మినుమూల కన్న పాత్రుడు, సీనియర్ నాయకులు శరభ సూర్యనారాయణ, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కూడ సురేష్ కుమార్, నాయకులు మినుముల సత్యనారాయణ, పి. రాంబాబు, కొర్ర రాంబాబు, పాల్గొన్నారు.

## అనుమానాస్పదంగా గిరిజన వివాహిత మృతి



**దుంబ్రిగుడ రూరల్ జూలై, 31, ప్రభాతవార్త**

మండలంలోని పోతంగి పంచాయతీ బల్లుగూడ గ్రామానికి చెందిన గిరిజన వివాహిత బంగురు దేవి (27) అనుమానస్పదంగా మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. బల్లు గూడ గ్రామ సమీపంలో గల పొదల్లో పడి ఉండడం గమనించిన స్థానికులు ఫీడర్ అంబులెన్స్ ని సమాచారం అందించడంతో పీడర్ అంబులెన్స్ హుటాహుటిన వెళ్లి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తరలించడంతో వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహిస్తుండగా మృతి చెందినట్లు వైద్యుడు రాంబాబు నిర్ధారించారు. ఈ మృతి సంఘటనపై స్థానిక ఎస్సై సంతోష్ కుమార్ దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మృతదేయాన్ని పోస్టుమార్టం నిమిత్తం అరకులో ఏరియా తరలించినట్లు వారు తెలిపారు.

## ఆకస్మికంగా ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన డిడి



**దుంబ్రిగుడ జూలై, 31, ప్రభాతవార్త**

దుంబ్రిగుడ జూలై 31 ప్రభత వార్త : మండలంలోని జాముగూడ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల ను బుధవారం పాడేరు గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ (డిడి ) కొండలరావు ఆకస్మితుగా సందర్శించి రికార్డులను పరిశీలించి విద్యార్థులకు పెడుతున్న మెనూ పరిశీలించినాయన ఆయన చేతుల మీదుగా విద్యార్థులకు భోజనాలు వడ్డించారు. అనంతరం పింఛుముండ ఆశ్రమ పాఠశాలలో వైద్య సిబ్బంది వైద్య శిబిరం నిర్వహిస్తుండగా సందర్శించి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. సక్రమంగా మెనూ అమలు చేయాలని డిప్యూటీ వాడన్ ఆదేశించారు.

## సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**ఆనందపురం, జూలై, 31, ప్రభాతవార్త**

ఆనందపురం మండలంలోని ముచ్చర్లలో బుధవారం సత్య సాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం జరిగింది. ఈ శిబిరంలో 150 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. నలుగురికి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థలు జిల్లా అధ్యక్షుడు పిఆర్ఎస్ ఎన్.నాయుడు, మాజీ అధ్యక్షుడు నాగేశ్వరరావు, గొట్టిపల్లి భజన మండలి కన్వీనర్ కోరాడు తమ్మునాయుడు. డి అప్పలరాజు. జిల్లా సేవల కోఆర్డినేటర్ ఆర్య నాయుడు. జిల్లా మెడికల్ కోఆర్డినేటర్ సాయికుమార్, సర్పంచ్ శినగం ఎర్రయ్య, శివ గ్రామస్తులు పాల్గొన్నారు.

## విధుల్లో ప్రతిభ కనబరిచిన ఆరోగ్య సిబ్బందికి అవార్డులు



**ఆనందపురం, జూలై, 31, ప్రభాతవార్త**

విధుల్లో ప్రతిభ కనబరిచిన ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది కీ రెండు అవార్డులు లభించాయి. గిడిజల ఏ ఎ అన్న్ ఎం పొట్నూరి గంగాభవాని, బోయపాలెం ఆశ కార్యకర్త పంపాన వరలక్ష్మీ కీ ఈ అవార్డు లు లభించాయి. జిల్లాకలెక్టర్ ఎం ఎం హరి ఇంద్ర ప్రసాద్ చేతుల మీదుగా ఈ అవార్డులు అందుకున్నారు. బుధవారం విశాఖపట్నం బిల్ జంక్షన్ లో జరిగిన వైద్య అధికారుల సమీక్ష సమావేశం లో జిల్లా కలెక్టర్ వీరికి అవార్డులు అందచేసేరు. జనాభా నియంత్రణ కోసం తాత్కాలిక, శాశ్వత విధానాలు అమలు చేయడంలోనూ , ఆసుపత్రి ప్రసవాలు చేయించడం లోనూ ప్రతిభ కనబరిచిన నందుకు వీరికి ఈ అవార్డులు లభించాయి. అవార్డులను అందుకున్న సిబ్బందిని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జగదీశ్వర రావు, ప్రోగ్రాం అధికారులు జీవనరాణి, ఉమావతి, ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులు డాక్టర్ ఎం గంగు నాయుడు, షహనాజ్ సాధియా, సామాజిక ఆరోగ్య అధికారి పి సాంబమూర్తి, జిల్లా కేంద్రం ఆరోగ్య విస్తరణ అధికారి నాగభూషణం తదితరులు అభినందనలు తెలిపారు

## అన్ని రోగాలకూ ఆయుర్వేదమే ఆయుధం.. ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్.



**చింతూరు, జూలై, 31, ప్రభాతవార్త**

ఆయుర్వేద వైద్యమే సకల రోగాలను తరిమికొట్టే వజ్రాయుధమని ప్రతి ఒక్కరూ వనమూలికా వైద్యం పై అవగాహన కలిగి ఉండాలని చింతూరుకు చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ ఉద్ఘటించారు. తెలంగాణ లోని యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో అఖిలభారత పద్మశాలి అన్నదాన సత్రంలో ఈనెల 29, 30, 31, తేదిల్లో మూడు రోజులు పాటు నిర్వహించిన సాంప్రదాయ వైద్య విజ్ఞాన సదస్సు మరియు శిక్షణ తరగతుల కార్యక్రమానికి జమాల్ ఖాన్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. బుధవారం జరిగిన ఆయుర్వేద వైద్యుల సన్మాన అవార్డు కార్యక్రమంలో జమాల్ ఖాన్ పాల్గొని మాట్లాడినారు. ప్రపంచ దేశాలు నేడు ఆయుర్వేద వైద్యం వైపు చూస్తున్నాయని అల్లోపతి వైద్యంతో నయం కానీ మొండి రోగాలు సాంప్రదాయ ఆయుర్వేద వనమూలిక వైద్యంతో నయమవుతున్న దృష్ట్యా వనమూలికల వైద్యులు అందరూ కలిసి పురాతన సాంప్రదాయ వైద్యాన్ని కాపాడాలని అన్నారు.ఎటువంటి ఆటుపోట్లు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కోవాలని దానికి గాను పారంపర్య తెలంగాణ ఆంధ్ర సంఘం సమిష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం తెలంగాణ పారం పర్య సంఘం అధ్యక్షులు యాత్రి మహాబుషి, ప్రధాన కార్యదర్శి ఆరూరి బాల నరసయ్య, ఉపాధ్యక్షులు శ్రీ రామంచ శ్రీనివాస్, అయితా రాజయ్య జమాల్ ఖాన్ను శాలువా కప్పి మెమొంటోను అందజేసి ఘనంగా సన్మానించారు. మరికొందరి కి మెమొనుటోళ్ళతో పాటుగా శాలువాలతో సత్కరించినారు. ఈ సదస్సులో ముఖ్యఅతిథి మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా మేందర్ గౌడ్, యాదగిరిగుట్ట దేవస్థానం ఏవో ఏ భాస్కర్. టీడీయూ హరి రామమూర్తి (tdu), జిఐఎంపి, సూపరిడెంట్ రిటైర్డ్ డాక్టర్ సురేష్ జెకోటియ, కాళీ చరణ్ ఎస్టర్డే ఐఏఎస్ సెక్రటరీ తెలంగాణ బయో వర్సిటీ, ఆంధ్ర ప్రదేశ్ పారంపర్య వైద్య సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్ రాజు, కోశాధికారి బాలకృష్ణ, జాతీయ పారం పర్య వైద్య మహా సంఘం అధ్యక్షులు ఆనందయ్య, పండిట్ శ్రీనివాస్,శ్రీశైలం భవాని, బి ఎం ఎస్ వైద్యులు ఖాజావలి, ముసద్దిక్, తస్లీమా, హర్షియా, సాయి నికిత ఫరీద్ మరియు ఎస్కే సుబహాని తదితరులు పాల్గొన్నారు.

## కసిమిలో వైద్య శిబిరం.. సీజనల్ వ్యాధులపై అవగాహన



**గొలుగొండ జూలై, 31, ప్రభాతవార్త**

కసిమి పంచాయతీలో బుధవారం చీడిగుమ్మల పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ మధుసూదనరావు ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ముందుగా రోగులు, గ్రామస్తులకు ప్రస్తుత కాలంలో వ్యాప్తి చెందే వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు జ్వరాలతో బాధపడుతున్న రోగులకు రక్త పరీక్షల నిమిత్తం రెట్ట పూతల సేకరించారు. ఈ వైద్య శిబిరంలో ఎం ఎల్ హెచ్ పి వెంకటలక్ష్మి, ఏఎన్ఎం లోవ లక్ష్మి,ఆశా వర్కర్లు, సహాయక సిబ్బంది గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## సప్పర్ల ఆశ్రమ పాఠశాలను పరిశీలించిన ఏటిడబ్ల్యూఓ, ఎంపీడీవో


**విద్యార్థి మృతిలో పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం లేదని నిర్ధారణ**



**గూడెం కొత్తవీధి, జూలై, 31, ప్రభాతవార్త**

మండలంలో గాలికొండ పంచాయితీ సపర్ల గ్రామంలోని గవర్నమెంట్ ఆశ్రమ పాఠశాలను ఏటిడబ్ల్యూఓ జయలక్ష్మి, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు పరిశీలించారు.పాఠశాల విద్యార్థి మృతి పై పత్రికల్లో యాజమాన్యం నిర్లక్ష్యంతో విద్యార్థి మృతి అనే కథనాలకు స్పందించిన పాఠశాలను సందర్శించి విచారణ చేపట్టారు. పాఠశాల నుండి సదరు విద్యార్థి జులై 13 వ తేదీ నుండి 15వ తేదీ వరకు సెలవు తీసుకొని ఇంటికి వెళ్లడం జరిగిందని ఆ సమయంలో విద్యార్థికి ఎటువంటి అనారోగ్య సమస్యలు లేవని స్థానిక విద్యార్థులు తెలపటంతో పాటు, విద్యార్థి యొక్క తల్లితండ్రులు తెలిపినట్లు వివరించారు. సదరు విద్యార్థికి పాఠశాలకు తీసుకురమ్మని ప్రధాన ఉపాధ్యాయుడు తల్లితండ్రులకు సమాచారం అందించగ రెండు వారాలుగా భారీ వర్షాలు కురవడంతో సరైన రవాణా సౌకర్యం లేకపోవడంతో తమ బిడ్డకు బడికి పంపించలేకపోయామని, ఈ సమయంలోనే తమ బిడ్డకు వాంతులు విరోచనాలు రావటంతో జులై 29వ తేదీ సోమవారం రాత్రి ఒంటి గంట సమయంలో హఠాత్మరణం చెందాడని కుటుంబ సభ్యులు తమ విచారణలో తల్లిదండ్రులు వెల్లడించారని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి పాపారావు, డిడిఓ సెక్రెటరీ అరుణ్ కుమార్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ నరసింగరావు ఆధ్వర్యంలో సెల్లూమ్ గ్రామంలో మంచినీటి నాణ్యతా ప్రమాణాల పరిశీలన



**ముంచంగిపుట్టు, జూలై, 31,, ప్రభాతవార్త**

ముంచంగిపుట్టు మండలం ఏనుగు రాయి గ్రామపంచాయతీలో సెల్లూమ్ గ్రామంలో ఏనుగు రాయి పంచాయతీ సర్పంచ్ సిరగం . నరసింగరావు ఆధ్వర్యంలో బుధవారం(స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాంలో భాగంగా వాటర్ టెస్టింగ్ ( మంచినీరు నాణ్యతా ప్రమాణాల పరిశీలన) కార్యక్రమం నిర్వహించారు. సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్‌తో గ్రామంలో మంచినీటి నాణ్యత ప్రమాణాలను పరీక్షించడం జరిగిందని సర్పంచ్ తెలిపారు. 1.5పి.పి.ఎం,2.0 పి.పి.ఎం,3.0 పి.పి.ఎం గల నాణ్యతలేని నీటిని త్రాగకూడదని, గ్రామంలో మంచినీటి నాణ్యత 0.0 పి.పి.ఎం , 0.2 పి.పి.ఎం,0.6 పి.పి.ఎం, 1.0పి.పి.ఎం,కలిగిన నీరు మాత్రమే ( కాచి చల్లార్చి త్రాగాలి ) అని అంగన్వాడి టీచర్ మరియు ఆశ వర్కర్ కు అవగాహన కల్పించారు . అనంతరం ఏనుగు రాయి పంచాయతీ పరిధిలో గల జంగం సరియ గ్రామంలో స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాంలో భాగంగా గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సీజనల్ వ్యాధులపై గ్రామస్తులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. అనంతరం గ్రామంలో గల మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం మట్టిని గ్రామస్తుల సహకారంతో తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేసారు . కార్యక్రమంలో పంచాయితీ సెక్రెటరీ సింహాద్రి పాల్గొన్నారు.

## రచ్చబండ నిర్మాణానికి సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామి శంకుస్థాపన



**ముంచంగిపుట్టు, జూలై, 31,, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం ధారేల పంచాయితి పరిదిలో గల వరండపుట్ గ్రామం లో నుతన రచ్చబండ నిర్మాణానికి దారెల పంచాయితీ సర్పంచ్ పాంగి. పాండురంగ స్వామి శంకుస్థాపన చేసారు, ఇ రచ్చబండ నిర్మాణాలు త్వరగా పూర్తీ చెయ్యాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను, కాంట్రాక్టర్ను సర్పంచ్ పాండు రంగ స్వామి సూచించారు. ఈ కార్య క్రమంలో లో వార్డు మెంబర్ లోలిత్, వాలాంటీఆర్ ఆనంద్, టీడీపి నాయకులు ఆనంద్, గొపాల్ తది తరులు పాల్గొన్నారు.

## ఓపెన్ ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**ఎటపాక, జూలై, 31, ప్రభాతవార్త**

మండల పరిధిలోని నెల్లిపాక ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలో ఓపెన్ ఇంటర్మీడియట్ అడ్మిషన్ ప్రారంభం జరుగుతున్నాయని కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ మీరా తెలిపారు, 2024-25 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ అడ్మిషన్స్ ఆగస్టు తేదీ నుంచి ప్రారంభించడం జరిగిందని తెలిపారు, ఆసక్తిగల విద్యార్థిని విద్యార్థులు నెల్లిపాక కళాశాల సిబ్బందిని సంప్రదించగలరని కోరారు.

## వరద వితరణ కార్యక్రమంలో చింతూరు టీడీపీ



**చింతూరు, జూలై, 31, ప్రభాతవార్త**

చింతూరు మండలం వేగి తోట గ్రామం వద్ద బుధవారం వరద వితరణ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇళ్ల చిన్నారెడ్డి ప్రధాన కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు క్లస్టర్ ఇంచార్జ్ ఓబులేని నరసింహారావు ఇంచార్జ్ తుర్రం సూర్యనారాయణ మండల నాయకులు పసుపులేటి సల్మాల్ రాజు తదితరులు పాల్గొన్నారు

## ఎన్డీయే కూటమి ప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పునరుద్ధరించాలి

**విద్యా శాఖ మంత్రి లోకేష్‌కి బీజేపీ నేతలు డిమాండ్:**

**పాడేరు, జూలై, 31, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన ప్రాంతం లో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పునరుద్దరణ చేసి గిరిజన విద్యర్థులకు ప్రస్తుత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చొరవ తీసుకోవాలి అని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ, బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్,కుడుముల వెంకట రమణ మాస్టారు బుధవారం ఒక ప్రకటన లో కోరారు, 2019 కి ముందు గిరిజన ప్రాంతంల్లో అన్ని వర్గాల ప్రజలకి లాటరీ ద్వారా ఇంగ్లీష్ మీడియం 3, 5,8,వ తరగతులలో గిరిజన విద్యార్థులు కి లాటరీ పద్ధతిలో సీట్లు కేటాయించేవారు అని గత వైసీపీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం బెస్ట్ అవైలబల్ స్కూల్స్ రద్దు చేయడం హేయమైన చర్య అని సల్లా రామకృష్ణ ,రవికుమార్ పెనుమాక, కుడుముల వెంకట రమణ విమర్శించారు, బెస్ట్ అవైల్ బుల్ స్కూల్స్ రద్దు చేయడం వలన అన్ని వర్గ ప్రజలు తీవ్రంగా గత నాలుగు ఏళ్ల నుండి తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తంచేశారు, గిరిజన విద్యార్థులకు విద్యశాఖ మంత్రి లోకేష్ చోరవ చూపి విద్యార్థులు కు న్యాయం చెయ్యాలని సల్ల రామకృష్ణ,రవికుమార్ పెనుమాక,కుడుముల వెంకట రమణ బీజేపీ నేతలు డిమాండ్ చేశారు

## రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన



**గాజువాక, జూలై, 31,ప్రభాతవార్త**

సామాజిక సేవలో భాగంగా గాజువాక వెంకీ బాయ్స్ ఆధ్వర్యంలో బుధవారం పాత గాజువాకలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఒకేసారి ఐదు రక్త సేకరణ కేంద్రాల సిబ్బంది యువత నుంచి రక్తాన్ని సేకరించారు.శ్రీ లక్ష్మీ ఫర్నీచర్ అధినేత తిరిమిరెడ్డి వెంకటేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసారు. సౌత్ సబ్ డివిజన్ ఏసీపీ టి త్రినాద్,గాజువాక సీఐ శ్రీనివాసరావులు పాల్గొని రక్తదాతలకు అభినందన పత్రాలను అందజేశారు. వందే భారత్ బ్లడ్ బ్యాంక్ ప్రతినిధి వినోద్ బాలు మాట్లాడుతూ ఒకరి జన్మదినాన్ని ఎంతో మందికి పునర్జన్మనిచ్చేలా పెద్ద ఎత్తున రక్తదానం చేయడం అభినందనీయం అని అన్నారు. అన్ని దానాల్లో రక్తదానం గొప్పదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉరుకూటి చైతన్య,మోహన్,సాయి,తంకల సతీష్,కోవిలపల్లి జోగి నాయుడు,చంద్రమౌళి,ఎన్టీఆర్ మెమోరియల్ బ్లడ్ బ్యాంక్,వందే భారత్ బ్లడ్ బ్యాంక్,అమ్మ బ్లడ్ బ్యాంక్,న్యూ లైఫ్ బ్లడ్ బ్యాంక్,సంజీవినీ వాలంటరీ బ్లడ్ బ్యాంక్ ల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రహదార్ల విస్తరణకు డిజిటల్ సర్వే



**గాజువాక, జూలై, 31,ప్రభాతవార్త**

జీవీఎంసీ 68వ వార్డు పరిధిలో పలు రహదార్ల విస్తరణకు గాను బుధవారం డిజిటల్ సర్వే నిర్వహించారు. అక్కిరెడ్డిపాలెం మెయిన్ రోడ్డు నుంచి జడ్పీ హైస్కూల్ వయా ఎలిమెంటరీ స్కూల్ నుంచి బరియల్ గ్రౌండ్ వరకు ,బరియల్ గ్రౌండ్ రోడ్డు నుంచి పంచవటి మెయిన్ గేట్ వరకు, పోర్టు కనెక్టివిటీ రోడ్డు నుంచి పంచవటి వయా నక్కల చెరువు డైరీ గోడ వరకు గల రహదార్ల విస్తరణకై డిజిటల్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డ్ వైకాపా అధ్యక్షులు గుడివాడ లతీష్ మాట్లాడుతూ ఈ సర్వే వలన రహదారులు నిర్మాణం జరుగుతుందని దీని వలన గ్రామస్తులకు ఏంతో ఉపయోగం ఉంటుందని అన్నారు. ఈ సర్వే కార్యక్రమంలో గ్రామ పెద్దలు బొడ్డు వెంకటరమణ , సత్యారావు , సంద్రన నూకరాజు , సంద్రన అంజి , వరదాడ వెంకటరమణ , సీరం రాజేష్ , నంబూరి రాజు, శ్యామ్ , అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

## నెల్లి పాకలో పశు దాన పంపిణీ....



**ఎటపాక, జూలై, 31, ప్రభాతవార్త**

ఇటీవల వచ్చిన గోదావరి వరదల దృష్ట్యా పశువులకు మేత కొరత ఉండడం తో నెల్లి పాక గ్రామంలో పశు వైద్య శాల వద్ద బుదవారం ఏ. డి వెంకటేశ్వర్లు టిడిపి మండల అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు ఏలూరి వెంకన్న చేతుల మీదుగా పశు దాన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో పశు వైద్య సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ములబందగోడి రైతు సంఘం అధ్యక్షుడుగా దాడి శివ ఎన్నిక



**అనకాపల్లి, జూలై, 31, ప్రభాతవార్త**

ములబందగోడి రైతు సంఘం సర్వ సభ్య సమావేశం బుధవారం జరిగింది. ఏడాది కాలంలో జరిగిన మంచి చెడ్డలపై పెద్దలు, పలువురు సభ్యులు మాట్లాడారు. అనంతరం ఎన్నికలు అధికారి దాడి సూర్యనారాయణ సారథ్యంలో నూతన పాలక వర్గం ఎన్నిక జరిగింది. అధ్యక్షుడుగా దాడి శివ, కార్యదర్శిగా ఆడారి రాము, కోశాధికారిగా దొడ్డి గంగ సూరి అప్పారావు విజయం సాధించారు. డైరెక్టర్ లుగా బొడ్డేడ రాము, టెక్కలి శ్రీనివాసరావు, సూరిశెట్టి కాశి, దొడ్డి మురళి, యల్లపు శ్రీను, దాడి సాంబ శివ, కొర్ని వెంకట్ నియామకం అయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు దాడి శ్రీరామూర్తి, బొడ్డేడ రామునాయుడు, దాడి శివ కృష్ణ, దొడ్డి శివ, దొడ్డి రమణ, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎటపాక మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి....

**వరద బాధితుల ప్రతీ ఒక్క కుటుంబాన్ని ఆదుకోవాలి.. మండల అధ్యక్షుడు.నక్క వెంకన్న.**



**ఎటపాక, జూలై, 31, ప్రభాతవార్త**

: ఎటపాక మండలాన్ని కరువు మండలాలుగా ప్రకటించాలి అని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నక్క వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి వరదలు వచ్చి లోతట్టు ప్రాంతాలు అన్ని జలసమాధి అయ్యాయి అని పేర్కొన్నారు. ముంపు ప్రాంత ప్రజలు వరదలు వల్లన ప్రతి ఏటా పడుతున్న కష్టాలు మాత్రం తీర్చ లేనివి అలాగే వారి బాధలు వర్ణనాతీతం అని అన్నారు. వరద బాధితుల కన్నీటి కష్టాలను ప్రభుత్వం చిత్త శుద్ధి తో వారి సమస్యలను పరిష్కరించే దిశగా తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## అన్నా క్యాంటీన్ వద్ద ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలంటూ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన కూటమినేతలు...



**ఎలమంచిలి,జూలై, 31,, ప్రభాతవార్త**

పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న అన్నా క్యాంటీన్ వద్ద దివంగతమాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయుటకై మున్సిపాలిటీ స్థలం కేటాయించి అనుమతులు ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ డి. ప్రభాకర్ కూటమి నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సర్పంచ్ నాయుడు, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, సత్యనారాయణ, కరణం రవి, ఆడారి రమణ, దవులూరి పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా న్యాయమూర్తిని కలిసిన నర్సీపట్నం బార్ అసోసియేషన్ సభ్యులు



**నర్సీపట్నం జూలై, 31, ప్రభాతవార్త**


ఇటీవల నూతనంగా ఎన్నికైన నర్సీపట్నం బార్ అసోసియేషన్ సభ్యులు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి శ్రీధర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మెట్ట ప్రభాకర్, కార్యదర్శి ఆనిమిరెడ్డి శివకృష్ణ కోర్టు సముదాయంలో పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న అదనపు జిల్లా న్యాయస్థానం ఏర్పాటు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నియామకం, కోర్టు రెండవ అంతస్తుకు త్వరితగతిన అనుమతులు, మహిళ న్యాయవాదులకు వసతి వంటి అంశాల పట్ల ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కె. కృష్ణమోహన్, స్థానిక బార్ వైస్ ప్రెసిడెంట్ కోసూరు అప్పలనాయుడు, మాజీ కార్యదర్శి లోకా లోవరాజు, కెవి.రమణ, వి.గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 2న విద్యుత్ సరఫరాకు అంతరాయం

**నర్సీపట్నం జూలై, 31, ప్రభాతవార్త**

నర్సీపట్నం ఇండోర్ సబ్ స్టేషన్లో, దుర్గమ్మ టెంపుల్ ఫీడర్ పరిధిలో ఆగస్టు 2వ తేదీన విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని నర్సీపట్నం డివిజనల్ ఇంజనీర్ విడివి. రామకృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. 33 కేవి, 11 కేవి ఫీడర్స్ మెయింటినెన్స్ కారణంగా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు రామారావుపేట, వెంకునాయుడుపేట, భంతువీధి, ఆర్డీవో ఆఫీస్ ఏరియా, బంగ్రారాజు థియేటర్ ఏరియా, అబీద్ సెంటర్, ఏరియా ఆసుపత్రి ఏరియా, పోలీస్ స్టేషన్ ఏరియా, గచ్చపువీధి, కొత్తవీధి, వెలమవీధి, తురకబడి, సిబిఎం కాంపౌండ్, డీఎస్పీ ఆఫీస్ ఏరియా, ఎస్సీ కాలనీ, బీసీ కాలనీ, పీనారిపాలెం ఏరియాలో విద్యుత్ ఉండదన్నారు. కావున వినియోగదారులు సహకరించాలని కోరారు.

## మెట్రో కార్పొరేషన్ ఎండి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం



**అరకులోయ, జూలై, 31, ప్రభాతవార్త**

మెట్రో కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ యూజెఎం రావు ను అరకు శాసనసభ్యులు రేగం మత్స్య లింగం మంగళవారం విశాఖపట్నంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో అకౌంట్ అధికారి శ్రీరామ్మూర్తి పాల్గొన్నారు..

# పెండింగ్ కేసులను తక్షణం పరిష్కరించండి

విశాఖ క్రైమ్, జూలై, 31, ప్రభాతవార్త

సమస్యలపై పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలని పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి అన్నారు. బుధవారం ఆయన ఆనందపురం పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ మొత్తం నిశితంగా పరిశీలించారు, స్టేషన్ ఆనుకొని ఉన్న ప్రాంతాలను వ్యక్తులతో నింపకుండా, ఆయా ఖాళీ ప్రాంతాలను శుభ్రము చేయించి, మొక్కలు నాటాలని ఆదేశించారు, స్టేషన్ తో పాటుగా, మరుగుదొడ్లను ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు, సమస్యలు ఉన్నా తాము ఇచ్చిన 7995095799 నెంబరుకు తెలియపరచమని తెలిపారు, అనంతరం స్టేషనుకు ఫిర్యాదులకు వచ్చే ఫిర్యాదుదారులతో స్పందిస్తున్న తీరు తెలుసుకొన్నారు. కేబుల్ కోర్ట్స్, ట్రాకోర్ట్ పని తీరు పరిశీలించారు. క్రైమ్ ప్రివెన్షన్, డిటెక్షన్, ప్రాసిక్యూషన్ కు ఎంతో ఉపయోగపడే సీసీటీవీ కెమెరాలు అమర్చాలని వినియోగించు విధముగా చర్యలు తీసుకోవాలని తెలిపారు, రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీటర్స్ ప్రతి కదలిక ఎల్లవేళలా పరిశీలించాలన్నారు. గంజాయి రవాణాదారులను అరెస్టు చేయాలని, స్టేషన్ల పరిధిలో ఒక్క గంజాయి పెడ్లర్ కూడా ఉండరాదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు, విధులలో ఏటువంటి అధికార దుర్వినియోగానికి పాల్పడినా కఠిన చర్యలు తీసుకోబడతాయని కావునా ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని ఈ సందర్భంగా తెలియ జేశారు .

# స్థాయి సంఘం నామినేషన్లు అన్నీ సక్రమమే..

జీవీఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్



విశాఖపట్నం, జూలై, 31, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ స్థాయి సంఘం ఎన్నికలకు దాఖలైన 20 మంది అభ్యర్థుల నామినేషన్లు అన్నీ సక్రమంగా ఉన్నాయని జివిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. బుధవారం నగర సంస్థ స్థాయి సంఘం ఎన్నికలకు దాఖలైన అభ్యర్థుల నామినేషన్లను అన్నిటినీ పరిశీలించగా అన్నీ సక్రమముగా ఉన్నాయని, స్థాయి సంఘం ఎన్నికలకు దాఖలైన 20 మంది అభ్యర్థుల నామినేషన్లు అన్నీ అర్హత పొందాయని పేర్కొన్నారు. ఆగస్టు 3వ తేదీ మధ్యాహ్నం 3 గంటలలో నామినేషన్ల ఉపసంహరణ గడువు పూర్తవుతుందని, ఆగస్టు 7వ తేదీన ఎన్నికలు నిర్వహించడం, అదేరోజు ఫలితాలను వెల్లడించడం జరుగుతుందని కమిషనర్ పేర్కొన్నారు.

# జిపిఎస్ విధానంతో క్లోజ్ కాంపాక్టర్ వాహనాల ద్వారా వ్యర్థాలను డంపింగ్ యార్డులకు తరలించండి సంపత్ కుమార్

ఎం.ఎస్.ఎఫ్-4 ను సందర్శించిన జీవీఎంసి కమిషనర్ సంపత్ కుమార్



విశాఖపట్నం, జూలై, 31, ప్రభాతవార్త

జీవీఎంసీ జోన్-4 పరిధిలో గల మున్సిపల్ సూయిజ్ ఫామ్ లోని వ్యర్థాలను ఎప్పటికప్పుడు తరలించాలని జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన 4వ జోన్ పరిధిలోని ఎం.ఎస్.ఎఫ్ ను టర్నర్స్ చౌల్ట్రీ, కే.జీ.హెచ్ వద్ద నిర్మిస్తున్న "అన్న క్యాంటీన్" లను పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ జోన్-4 లో గల పలు వార్డుల నుండి నిత్యం క్లాప్ వాహనాల ద్వారా సేకరిస్తూ ఎంఎస్ఎఫ్-4 నకు నిత్యం తరలిస్తున్న వ్యర్థాల ప్రక్రియను పరిశీలించారు. అలా నిత్యం సేకరిస్తున్న వ్యర్థాలను నేల పై వేయడం వలన భూమికి హాని కలగడమే కాకుండా ఎక్కువగా దుర్వాసన వచ్చే అవకాశము వుందని, అందుకు ప్రత్యేకముగా నాణ్యమైన పరదాను ఏర్పాటు చేసి ఆయా వ్యర్థాలను వెంటనే క్లోజ్ కాంపాక్టర్ వాహనాలకు అందించే ప్రక్రియను జరపాలని, అంతేకాకుండా ఇకపై సేకరించిన వ్యర్థాలను నేలపై వేయకుండా అధునికరమైన మొబైల్ కాంపాక్టర్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని నిత్యం వచ్చే వ్యర్థాలను వేరుచేసే సిద్ధం చేయాలని మెకానికల్ పర్యవేక్షక ఇంజనీరుకు కమిషనరు ఆదేశించారు. నిత్యం వేరుచేసిన వ్యర్థాలను ప్రతి ఇంటి నుండి, వాణిజ్య సముదాయాల నుండి సేకరించి సూయిజ్ ఫామ్ నుండి క్లోజ్ కాంపాక్టర్ వాహనాల ద్వారా డంపింగ్ యార్డులకు తరలించే ప్రక్రియ జిపిఎస్ విధానం ద్వారా తప్పకుండా జరపాలని, ఆ సమీపం లో వున్న గ్యారేజ్ ఈ వాహనాల చార్జింగ్ స్టేషన్ ను సందర్శించి ఒక వాహనానికి సంబంధించిన బ్యాటరీ చార్జింగునకు ఎంత సమయం పడుతుందని ఆరా తీసి నిర్దిష్ట సమయానికే ప్రతి వాహనానికి చార్జింగ్ బ్యాటరీలను వెంటనే అందించే ప్రక్రియ జరిగేలా చర్యలు చేపట్టాలని అదనపు కమిషనరు డా.వి.సన్యాసిరావుకు కమిషనరు ఆదేశించారు.అనంతరం టర్నర్స్ చౌల్ట్రీ, కేజీహెచ్ వద్ద నిర్మిస్తున్న "అన్న క్యాంటీన్" లలో వాష్ రూమ్, మరుగుదొడ్లు, విద్యుత్, ఫర్నిచర్ మొదలైన సదుపాయాలను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేసి అన్ని పనులను త్వరిత గతిన పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని పర్యవేక్షక ఇంజినీరు సత్యనారాయణరాజుకు కమీషనరు ఆదేశించారు. ఈ పర్యటనలోజీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, జోనల్ కమిషనర్ ప్రసాద్ రావు, కార్య నిర్వాహక ఇంజనీర్లు సంతోష్, దిలీప్, ఏ.ఎం.ఓ.హెచ్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# బకాయిలను సకాలంలో వసూలు చేయండి

సందర్శకులకు అన్ని రకాల సదుపాయాలను కల్పించండి

వీఎంఆర్డీఏ కమిషనర్ విశ్వనాథన్



విశాఖపట్నం, జూలై, 31, ప్రభాతవార్త

పర్యాటకులకు అన్ని రకాల సదుపాయాలను కల్పించాలని వీఎంఆర్డీఏ కమిషనర్ విశ్వనాథన్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం వీఎంఆర్డీఏ హెల్త్ ఎరీనాను ఆయన సందర్శించారు.. ఈ సందర్భంగా పాడైన విషయం సూచికలను , విద్యుద్దీపాలను మార్చాలను సూచించారు. తదుపరి కైలాసగిరి, సిరిపురంలోని బాలల ప్రాంగణం, వైశాఖి జల ఉద్యానవనం అదేవిధంగా సీతమ్మధార, ఎంవిపి లలో సంస్థకు చెందిన దుకాణ సముదాయాలను క్షేత్ర స్థాయిలో పర్యటించారు. దుకాణదారులను నుంచి బకాయిలను సకాలంలో వసూలు చేయాలన్నారు. ఈ క్షేత్ర స్థాయి పర్యటనలో కార్యదర్శి కీర్తి, డీఎఫ్ఓ శాంతి స్వరూప్, సీఈ భవానీ శంకర్, ఎస్ ఈ బలరామరాజు రేంజ్ ఆఫీసర్లు శ్యామల, శార్వాణి, కార్యనిర్వాహక ఇంజనీర్లు రాజు, రామారావు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ మురళీ కృష్ణ, సహాయక ఇంజనీర్ హసీనా బేగం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# గంజాయి అక్రమ రవాణాకు పాల్పడిన కేసుల్లో తప్పించుకుని తిరుగుతున్న నిందితులను అరెస్టులు చేయాలి : జిల్లా ఎస్పీ దీపిక

అనకాపల్లి, జూలై, 31, ప్రభాతవార్త

గంజాయి అక్రమ రవాణాకు పాల్పడిన కేసుల్లో తప్పించుకుని తిరుగుతున్న నిందితులను అరెస్టు చేయాలని జిల్లా ఎస్పీ ఎం. దీపిక ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆమె నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించి, దర్యాప్తులో ఉన్న సాధారణ, తీవ్రమైన, ముఖ్యమైన కేసులు, ప్రాపర్టీ కేసులు, 174 సీఆర్పీసీ కేసులు, గంజాయి కేసులు, మిస్సింగ్ కేసులను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సమీక్షించి ఆయా కేసుల్లో దర్యాప్తు పెండింగ్ లో ఉండడానికి గల కారణాలను సంబంధిత అధికారుల నుండి తెలుసుకొని త్వరితగతిన దర్యాప్తు చేయుటకు పలు సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ, ఎన్ఫోర్స్మెంట్ కేసులు ఎక్కువ నమోదు చేయాలన్నారు. ప్రజలకు రోడ్డు భద్రతా నియమాల పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.ఈ నేర సమీక్ష సమావేశంలో ప్రతిభ కనబరిచిన 15 మంది పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. కాగా ఆర్మీ రిజర్వ్ ఎస్ఐపెన్సెట్ల.సత్యనారాయణ రాజుకి జిల్లా ఎస్పీ ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు బి.విజయ భాస్కర్, ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కె.వి.సత్యనారాయణ, దిశ డీఎస్పీ ఎం.ఉపేంద్ర బాబు, ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు ఇన్స్పెక్టర్ లు లక్ష్మణమూర్తి, చంద్రశేఖర్, అప్పలనాయుడు, గఫూర్, సతీష్, మస్తురరావు, నరసింహమూర్తి, సంజీవరావు, ఎస్సైలు రామారావు, రఘువర్మ, జిల్లా సిబ్బంది, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# వరద బాధిత 3,289 కుటుంబాల వారికి రూ.3 వేల చొప్పున అందజేత

వి.ఆర్.పురం, జూలై, 31, ప్రభాతవార్త



మండలంలోని పెదమట్టపల్లి 915, చిన్నమట్టపల్లి 1216, ములకనపల్లి 655, కుందులూరు 503, వరద బాధిత 3,289 కుటుంబాల వారికి,కుటుంబానికి రూ.3.వేల చొప్పున బుధవారం స్థానిక తహశీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్, స్థానిక సర్పంచ్ లు పెట్ల లక్ష్మి, పిట్టా రామారావు, సవలం మారయ్య, బంధం శారద ల చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక సహాయం క్రింద, వరద బాధిత కుటుంబాల వారికి,రేషన్ కార్డు ఉన్నా, లేకున్నా ఒక్కో కుటుంబానికి రూ.3.వేల రూపాయల చొప్పున పంపిణీకి నగదు పంపించిందని తహసీల్దార్ వెల్లడించారు. ఇందులో భాగంగా ఫ్లడ్ (ఫ్రీ రైస్ ) ఒక్కో కుటుంబానికి 25.కేజీల చొప్పున వచ్చిందని, విఆర్ పురం, ధర్మతాళ్ళగూడెం లలోని 1939 కుటుంబాల వారికి బియ్యం పంపిణీ చేసినట్లు తహసీల్దార్ వెల్లడించారు.

# క్రమ శిక్షణ, అంకిత భావమే ఉద్యోగులకు స్ఫూర్తిదాయకం

విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ

విశాఖ క్రైమ్, జూలై, 31, ప్రభాతవార్త



సుదీర్ఘకాలం పోలీసు శాఖలో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేసిన పోలీస్ ఉద్యోగులను,అధికారులను విశాఖ పోలీసుశాఖ తరుపున సీపీ శంఖబ్రత బాగ్చి బుధవారం ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు శాఖలో సుదీర్ఘకాలం పాటు సేవలందించి నేడు ఉద్యోగ విరమణ చేస్తున్న వారికి శుభాకాంక్షలు తెలియచేశారు. పోలీసు విధులను నిర్వహించడంలో క్రమ శిక్షణ, అంకిత భావంతో ముందుకు సాగారని కొనియాడారు.అనంతరం సీపీ పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులను వారి కుటుంబసభ్యుల సమక్షంలో శాలువాతో సత్కరించి, పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేసారు. పదవీ విరమణ పొందిన వారిలో ఎం.ఆర్.కె.రాజా ఏడీసీపీ (అడ్మిన్),ఆర్.వి.ఎస్ నారాయణ, ఏఎస్సై - 977,మొహమ్మద్ జమాలుద్దీన్, ఏఎస్సై -2033,కే.సూర్యనారాయణ, ఏఎస్సై-2098,జి.ఈశ్వర రావు, ఏఆర్ఎస్సై-2482,కె.వెంకటేశ్వరులు, ఏఆర్ఎస్సై-2251,ఏ.ప్రకాశ్, హెచ్సి-2652,జే.వెంకట రవి, ఏఆర్ హెచ్సి-1173,ఎస్.శంకర రావు, ఏఆర్ హెచ్సి2416,సి.హెచ్.గోవింద రావులు, ఏఆర్ హెచ్సి 211 లు ఉన్నారు..అనంతరం పది మందికి శుభాకాంక్షలు తెలుపుతూ , కుటుంబ సభ్యులు , పోలీసు

# పాత్రికేయవృత్తి కత్తిమీద సాములాంటిది : ఎమ్మెల్యే గణబాబు

గాజువాక, జూలై, 31,ప్రభాతవార్త



పాత్రికేయవృత్తి కత్తిమీద సాములాంటిదని విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పి.గణబాబు అన్నారు. నూతనంగా ఏర్పడిన పారిశ్రామికప్రాంత విలేకర్ల సంఘాన్ని ఆయన ప్రారంభించారు. బుధవారం పారిశ్రామిక ప్రాంతం కొత్త నక్కవానిపాలెం ప్రధాన రహదారి వద్ద నున్న ఓ ఫంక్షన్ హాల్ లో పారిశ్రామిక ప్రాంత విలేకర్ల ఆధ్వర్యంలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గణబాబు పాల్గొని ఈ కార్యక్రమంలో పారిశ్రామిక ప్రాంతానికి చెందిన వైకాపా,తెదేపా కార్పొరేటర్లు, కూటమి నాయకులు, మల్కాపురం సిఐ విద్యాసాగర్, ములగాడ మండల రెవెన్యూఅధికారులు, సంఘంప్రతినిధులు, యూనియన్నాయకులు, కోరమండల్ యాజమాన్యం హెచ్ఆర్ మేనేజర్ శ్రీనివాసరావు, సి ఎస్ ఆర్ శ్రీకాంత్, కోరమండల్ పరిశ్రమ పిఆర్ఓ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రహరీ గోడ నిర్మించాలి -సిపిఎం



నక్కపల్లి, జూలై, 31, ప్రభాతవార్త

ధర్మవరం అగ్రహారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు ప్రహరీ గోడ నిర్మించాలని జూలై 29 న అనకాపల్లి జిల్లా కలెక్టర్ కి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, పాఠశాల పూర్వ విద్యార్థి ఎం.అప్పలరాజులి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, కలెక్టర్ పాఠశాల కు ప్రహరీ గోడ అవసరం అని గుర్తించి, సమగ్ర శిక్ష ప్రోజెక్ట్ జిల్లా అధికారి వారు కి ఆదేశించారు, దీని సమగ్ర శిక్ష అనకాపల్లి జిల్లా అదనపు పథకం సమన్వయకర్త అధికారి వారు గుర్తుంచి రాష్ట్ర పథకం సంచాలకులుకు పంపిన ప్రపోజల్స్ లిస్ట్ లో మన ధర్మవరం అగ్రహారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ ఉన్నదని తెలియజేస్తూ ఈ రోజు గౌరవ ఎస్.రాయవరం మండల విద్యాశాఖాధికారి వారు ద్వారా సిపిఎం అప్పలరాజు కు ధర్మవరం లో ఎండార్స్మెంట్ ఇవ్వడం జరిగింది. వెంటనే ప్రభుత్వం స్పందించి ప్రహరీ గోడ కు నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి కోరారు.

# పొంచి ఉన్న ప్రమాదం..

ముంచంగిపుట్టు, జూలై, 31,, ప్రభాతవార్త

గడిచిన కొద్దిరోజులుగా ఎడతెరిపి లేని భారీ వర్షాలు కురుస్తుండడంతో అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో పలు మారుమూల గిరిజన గ్రామాల్లో వాగులు గడ్డలు పొంగి ప్రవహిస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని మారుమూల లక్ష్మీపురం బొంగాపొట్టు పంచాయితీ పరిధిలో గడ్డలు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో 30 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. పలు గిరిజన గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. లక్ష్మీపురం పంచాయతీ బిర్రిగూడ వాగుపై తాత్కాలిక వంతెన కొట్టుకోవడంతో పది రోజులుగా ఆయా గ్రామాల గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బుధవారం లక్ష్మీపురం వారపు సంతకు దొర గూడ, కోడా పుట్టు, ఉబ్బేంగుల, మొవ్వలపుట్టు, జబడ, రంగిని గూడా, బుంగా పుట్టు, గర్రం గ్రామాల గిరిజనులు ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రమాదకర వాగులను అతి కష్టం మీద దాటుకొని లక్ష్మీపురం వారపు సంతకు చేరుకున్నారు. వాగుపై తాత్కాలిక వంతెన నిర్మించి ఆయా గ్రామాల గిరిజనులకు రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని లక్ష్మీపురం పంచాయతీ సర్పంచ్ కొర్రా త్రినాథ్ , ఆయా పంచాయతీ సర్పంచ్ లు నోయిని, లక్ష్మీపురం, బుంగాపుట్టు పంచాయతీ ప్రజలు పంచాయతీరాజ్ శాఖ అధికారులను కోరుతున్నారు.

# మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని కలిసిన "ఎల్లేటి"



నక్కపల్లి, జూలై, 31, ప్రభాతవార్త

నక్కపల్లి మాజీ సర్పంచ్ జిల్లా బీసీ నాయకులు ఎల్లేటి సత్యనారాయణ తాడేపల్లి లోని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా బుధవారం కలిశారు. ఈ సందర్భంగా నక్కపల్లి మండలానికి సంబంధించిన పలు విషయాలు రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో ఆయనకు తెలియజేశారు. పార్టీ కోసం కష్టపడి పని చేయమని సత్యనారాయణ జగన్మోహన్ రెడ్డి సూచించారు.

# పరిహారం చెల్లించాలి హెూంమంత్రి అనితకు వినతి..

నక్కపల్లి, జూలై, 31, ప్రభాతవార్త



మండలంలోని డిఎల్ పురం సర్వేనెంబర్ 85 లో ఉన్న 102 ఎకరాల భూమికి సంబంధించి భూమిలో ఉన్న ప్రతి ఒక్క రైతుకు పరిహారం చెల్లించాలని అందుకు ఏపీఐసీ సీ బుధవారం వినతిపత్రం అందజేశారు. అధికారులు ఆదేశించాలని మాజీ ఎంపీటీసీ గింజల వెంకటరమణ ఆధ్వర్యంలో రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత కు బుధవారం వినతి పత్రం అందజేశారు స్పందించిన ఆమె అధికారులతో మాట్లాడి న్యాయం చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గానికి చెందిన జనసేన పార్టీ నాయకులు గెడ్డం బుజ్జి ఉన్నారు.

# నేడు వేంపాడు సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ కు అంతరాయం

నక్కపల్లి, జూలై, 31, ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న పలు గ్రామా లకు వెళ్లే ప్రదేశాల్లో మరమ్మతులు కారణంగా విద్యుత్తుకు కొంత స్వల్ప అంతరాయం ఏర్పడుతుందని డి ఈ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఏఈ కృష్ణ బుధవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలకు ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ నిలిపివేయడం జరుగుతుందని ఇది వినియోగదారులు గమనించాలని కోరారు.

# గంజాయి సాగు చేసే రైతులు వినియోగదారులపై కఠిన చర్యలు:

జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్,డీ.ఐ.జి గోపీనాథ్ జట్టి:

పాడేరు, జూలై, 31, ప్రభాతవార్త






గంజాయి సాగు చేసే రైతులు వినియోగ దారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ హెచ్చరించారు. గంజాయి సాగు వలన సమాజం పై చెడు ప్రభావం పడుతోందన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోలీస్, వ్యవసాయ శాఖ, అటవీ శాఖ, ఉద్యానవన శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, డ్వామా, డి. ఆర్. డి. ఏ అధికారులతో గంజాయి నిర్మూలన, ప్రత్యామ్నాయ పంటలపై బుధవారం సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా గంజాయి నిర్మూలన, ప్రత్యామ్నాయ పంటలపై పక్కాగా కార్యచరణ అమలు చేయాలని అన్నారు.డి. ఐ. జి గోపీనాథ్ జట్టి మాట్లాడుతూ గత ఏడాది 3 లక్షల కేజీలు గంజాయిని దహనం వేసామని, త్వరలో మరో లక్ష కేజీల గంజాయిని దహనం చేస్తామన్నారు. గంజాయి సాగును అధికారులు చూసి చూడనట్లు వదిలి పెడితే సమాజానికి నష్టం వాటిల్లు తుందన్నారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ మాట్లాడుతూ గిరిజన యువత ఉపాది అవకాశాలను వదిలి పెట్టి తిరిగి గ్రామాలకు చేరుకుంటున్నారని అటువంటి యువతను గుర్తించి స్వయం ఉపాధి పథకాలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ధీరజ్, డి ఆర్ ఓ బి. పద్మావతి, డి. ఎఫ్ ఓ వినోద్ కుమార్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి. ఎస్.నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్ రావు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ. కొండలరావు, వివిద శాఖల జిల్లా అధికారులుతదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్గిల్ వీరుడు నారాయణ పాత్రుడుకు సత్కారం


గాజువాక, జూలై, 31,ప్రభాతవార్త



1999 సం లో పాకిస్తాన్ తో జరిగిన కార్గిల్ యుద్ధంలో దేశ రక్షణ కోసం ప్రాణాలు సైతం తెగించి దేశభక్తిని చాటుకున్న నారాయణ పాత్రుడుకు పారిశ్రామిక ప్రాంత జర్నలిస్ట్ సంఘం సభ్యులు ఘనంగా సత్కరించారు. పారిశ్రామిక ప్రాంతంలోని ఓ ఫంక్షన్ లో బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయనకు ఈ సత్కారం జరిగింది. ప్రస్తుతం పారిశ్రామిక ప్రాంతం శ్రీహరిపురం లోని కొరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ లో ప్రధాన సెక్యూర్టీ అధికారిగా విధులు నిర్వహిస్తున్న నారాయణ పాత్రుడు పాకిస్తాన్ తో మేనుంచిజులైవరకు జరిగిన కార్గిల్ యుద్ధంలో పాల్గొన్నారు. కార్గిల్ యుద్ధం జరిగి 25సం అయిన సందర్భంగా ఆయనను శాలువా కప్పి,పుష్పగుచ్చనిచ్చి ఘనంగా సత్కరిచారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు ముప్పిడి గిరి,నూనెలరాజు,ఎల్ రాజు,గుప్తా,పలువురు కార్పొరేటర్లు వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు కోరమండల్ సంస్థ ప్రతినిధులు హెచ్ఆర్ మేనేజర్ శ్రీనివాసరావు, సి ఎస్ ఆర్ శ్రీకాంత్, కోరమండల్ పరిశ్రమ పిఆర్ఓ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# పురోహిత సమాఖ్య జిల్లా అధ్యక్షుడిగా పెద్దింటి ....


ఎలమంచిలి,జూలై, 31,, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా పురోహిత బ్రాహ్మణ సమాఖ్య జిల్లా అధ్యక్షుడిగా పెద్దింటి సూర్యనారాయణమూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం విశాఖపట్నం శిల్పారామం లో ఏర్పాటుచేసిన రాష్ట్రస్థాయి సమావేశంలో అనకాపల్లి జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించారు.

# గ్రామీణ విత్తన ఉత్పత్తి పథకంపై అవగాహన

నర్సీపట్నం జూలై, 31, ప్రభాతవార్త



నర్సీపట్నం మున్సిపాలిటీ బలిఘట్టం గ్రామంలో బుధవారం గ్రామీణా విత్తన ఉత్పత్తి పథకంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి బి.మోహన్రావు మాట్లాడుతూ రైతు తన పొలములో తాను పండించిన పంటనే కొన్ని మెళకువలు పాటించి విత్తనంగా తయారు చేసుకుని గ్రామంలో విత్తనం కొరత కలగకుండా సాటి రైతులకు విత్తనం అందుబాటులో ఉ ఉంచాలన్నారు. మిగిలిన రైతులకు అమ్మకం చేసుకొని రైతు ఆర్థికంగా ఎదగాలని చెప్పానరు. జిల్లా వనరుల కేంద్రం ఏడిఎ శ్రీధర్ మాట్లాడుతూ మూడు దశలలో ట్రైనింగ్ పెడతామన్నారు. రైతులు సాంకేతిక సలహాలు పాటించాలని, ప్రతి రైతు కూడా పంట పండించేటప్పుడు నాట్లు వేయు దశ మొదలు కొని పంట కోత వరకు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది శ్రీహరి, ప్రసాద్ రైతులు పాల్గొన్నారు.

# సివిల్ వివాదాల పరిష్కారానికై ప్రీ లిటిగేషన్ కౌన్సెలింగ్ ఫోరం ఏర్పాటు

పి.ఎల్.సీ.ఎఫ్ ను ప్రారంభించిన విశాఖ సీపీ శంఖబ్రత బాగ్చీ

సోమవారం నుండి శనివారం వరకు పోలీస్ బ్యరెక్స్ ప్రాంగణంలో సేవలు

విశాఖ క్రైమ్, జూలై, 31, ప్రభాతవార్త





సివిల్ వివాదాల సత్వర పరిష్కారానికై ప్రీ లిటిగేషన్ కౌన్సెలింగ్ ఫోరం(పి.ఎల్.సి.ఎఫ్) ను నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత భాగ్చి ప్రారంభించారు.బుధవారం పోలీస్ సమావేశం మందిరంలో దీనిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రిన్సిపల్ ఆఫ్ జస్టిస్ అనుసరిస్తూ ఇరువర్గాలకు సమానమైన న్యాయం అందిస్తూ నిష్పక్షపాతంగా మధ్యవర్తిత్వం చేయడం కోసం మరింత బలోపేతం చేయడం జరుగుతుందన్నారు.విశాఖ నగరంలో స్థిరపడాలని అనేక మంది వృద్దులు ఇక్కడకు వచ్చి సివిల్ వివాదాల్లో చిక్కుకొని పోలీస్ స్టేషన్లకు వెళ్ళలేక ఇబ్బంది పడుతున్నారని చెప్పారు..అలాంటి వారి కోసం ప్రత్యేకముగా ఈ ప్రీ లిటిగేషన్ కౌన్సెలింగ్ ఫోరం ఏర్పాటు చేశామన్నారు.. సొంత ఇంట్లో అద్దెకు ఉంటూ ఇళ్ళు ఖాళీ చేయకపోవడం, అద్దె చెల్లించక పోవడం, వారి స్థలాలు కబ్జా కి గురికావడం, వారి నగదు తీసుకొని తిరిగి ఇవ్వక పోవడం, ఇతర సివిల్ వివాదాలలో తగు ప్రాధాన్యం ఇస్తూ వారి సమస్యలను ఇరు వర్గాలతో చర్చలు జరిపి సామరస్యముగా చట్టప్రకారం పరిష్కారం చేయబడుతుందన్నారు. ఎవరైనా వృద్దులు అనారోగ్య కారణాల వల్ల లేదా ఇతర సమస్యలు కారణముగా నేరుగా రాలేక పోతే , వీడియో కాల్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చని తెలిపారు.అలాగే కోర్టు కేసులు గల సమస్యలు ఇక్కడ పరిష్కరించబడవని స్పష్టం చేశారు.. ఏదైనా వివాదంలో పట్టదగిన నేరం ఉంటే, తక్షణం సంబంధిత పోలీస్ స్టేషన్ లో ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఎవ్వరి స్వలాభం లేదా స్వార్థం కోసం ఇక్కడ చర్యలు తీసుకొన బడవని తెలిపారు..కుటుంబ వివాదాలు, డబ్బు, ఋణాలు, చిట్స్ వివాదాలు, భూ యజమాని /అద్దెదారు వివాదాలు, న్యూసెన్స్/ఇతర సమస్యలకు సంబంధించిన వివాదాలు పరిష్కారం కోసం పి.ఎల్.సీ.ఎఫ్ పాటుపడతుందన్నారు. ప్రతీ సమస్యనూ ఇరు వర్గాలతో చర్చించి, పారదర్శకంగా ,సామరస్యపూర్వకంగా సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు.నగర ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం, పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదులు ఇస్తున్నారని, అలా ఇచ్చే ఫిర్యాదులలో ఎక్కువ శాతం పోలీసులకు పట్టదగని నేరములుగా కలిగిన అంశాములతో కూడిన ఫిర్యాదులు అయిఉన్నాయన్నారు. ఈ విధంగా వచ్చే ఫిర్యాదులలో ఎక్కువ శాతం చిన్న చిన్న వివాదములు లేదా తగాదాలతో కూడిన సివిల్ వివాదాలు అయి ఉంటున్నాయన్నారు.ఎక్కువ శాతం కేసులు నగదు లేదా ఆస్థి వివాదాలు అయి ఉన్నాయనీ తెలిపారు. ఇలా రిపోర్టు అయ్యే కేసులలో పోలీసులు వాటిలో ఉన్న క్రిమినల్ అంశములు బట్టి ఎక్కువ సమయం కేటాయించి దర్యాప్తు చేస్తున్నారని చెప్పారు. వీటిలో చాలా శాతం కేసులు కోర్టులో విచారణ జరగకుండానే న్యాయపరిధిలో (కాంపౌండ్) సమ్మేళనం చేయబడుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ , జీవీంసీ పోలీసు శాఖ ల నుండి ఒక్కో అధికారితో కూడిన ప్రీ లిటిగేషన్ కౌన్సెలింగ్ ఫోరం ప్రారంభించాలని జిల్లా అధికారులు నిర్ణయించారని తెలిపారు. నగరంలోని జిల్లా కలెక్టర్, నగర పోలీసు కమిషనర్, జివిఎంసి కమిషనర్ చే నామినేట్ చేయబడిన ప్రభుత్వ అధికారులు ఈ ప్రీ లిటిగేషన్ కౌన్సెలింగ్ ఫోరంలో ఉంటారని చెప్పారు.ఈ కమిటీ (ప్రీ లిటిగేషన్ కౌన్సెలింగ్ ఫోరం) ప్రతీ సోమవారం నుండి శనివారం వరకు పోలీస్ బేరక్స్ ప్రాంగణంలో విధులు నిర్వహిస్తారని చెప్పారు. వివాదాలకు సంబందించిన పార్టీలను సిట్టింగ్ రోజులలో సమన్స్ ద్వారా పిలిపించి, కౌన్సిలింగ్ జరిపి, వివాదము పరిష్కారము జరిపి, పిదప పార్టీలు రాజీ పడినట్లతే అదే రోజున లోక్ అదాలత్/లీగల్ సర్వీసెస్ ఆథారిటీ ఎదుట ఇరు పార్టీలను హాజరు పరిచి చట్టపరమైన సేవల అధారిటీ చట్టం 1987, చివరి అవార్డు యు/%o% 22 (సి) ప్రకారం అంతిమ ఉత్తర్వులు సంబందిత న్యాయస్థానం ద్వారా ఇవ్వడం జరుగుతుందన్నారు. సివిల్ సమస్యల కోసం ఫ్రీ లిటిగేషన్ కౌన్సెలింగ్ ఫోరం సేవలను పొందాలనుకునే ప్రజలు సంబంధిత పోలీసు స్టేషన్లను సంప్రదించవచ్చని తెలిపారు.

# వి.ఎం.ఆర్.డి.ఏ ఆవరణలోని వ్యర్థాలు, స్క్రాప్ తొలగింపుకు సీల్డ్ టెండర్లు ఆహ్వానం

విశాఖపట్నం, జూలై, 31, ప్రభాతవార్త

వి.ఎం.ఆర్.డి.ఏ ప్రాంగణమున వ్యర్థాలు, దిగువ పేర్కొనబడిన స్క్రాప్ మెటీరియల్ల తొలగింపు, క్లియరెన్స్లో పాల్గొనడానికి స్క్రాప్ విక్రేతల నుండి సీల్డ్ టెండర్లను ఆహ్వానిస్తున్నట్టు విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ కార్యదర్శి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇనుము, కర్ర చెక్కలు, అల్లుమినియం స్క్రాప్, ప్లాస్టిక్ మెటీరియల్స్, చెక్క టేబుల్స్ స్క్రాప్గా పరిగణించబడే ఇతర పదార్థాలు వస్తువులను స్క్రాప్ మెటీరియల్లు "సీల్డ్ టెండర్" ద్వారా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు వి.యం.ఆర్.డి.ఎ వెబ్ సైట్ లో ఉన్నాయని తెలిపారు. ఆసక్తిగల వారు ధరఖాస్తులను వి.యం.ఆర్.డి.ఎ వెబ్ సైట్ నందు గాని, లేదా వి.యం.ఆర్.డి.ఎ కార్యాలయము (8వ అంతస్తు) రెవిన్యూ విభాగం నందు గాని పొందవచ్చని వివరించారు. ధరఖాస్తుతో పాటుగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు (వుడా బ్రాంచ్) సిరిపురంలో ధరఖాస్తు రుసుము ఒక్కంటికి రూ. 1000లు చలానా రూపములో చెల్లించి, ధరావత్తు సొమ్ము ( ఈఎండి ) ఒక్కంటికి రూ.1,50,000లు, ది మెట్రోపాలిటన్ కమీషనర్, వి.యం.ఆర్.డి.ఎ, విశాఖపట్నం, పేరున డి.డి. తీసుకొని, ధరఖాస్తు, చలానా, డి.డి.లను ఉడా కార్యాలయములో (8వ అంతస్తు) అందజేయాలని తెలిపారు. వీటిని ఆగస్టు ఒకటి నుండి 7వరకు సాయంత్రము 5 గంటలలోపు అందజేయాలని ప్రకటనలో పేర్కొన్నారు.సీల్డ్ టెండర్ ను ఆగస్టు 8న సాయంత్రం 5 గంటలకు వి.యం.ఆర్.డి.ఎ. కార్యాలయములో (8వ అంతస్తు) తెరుస్తారని విఎంఆర్డిఏ కార్యదర్శి వెల్లడించారు

# నక్కపల్లి ఆసుపత్రికి రాష్ట్ర స్థాయి గుర్తింపు డాక్టర్ రవికిరణ్ ను అభినందించిన కమిషనర్..

నక్కపల్లి, జూలై, 31, ప్రభాతవార్త





మండల కేంద్రమైన నక్కపల్లి 50 పడకల ఆసుపత్రిలో ఆర్తో విభాగానికి చెందిన డాక్టర్ రవికిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఆరోగ్యశ్రీ ద్వారా జరిగిన శస్త్ర చికిత్సలకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు లభించింది .ఈ మేరకు బుధవారం సాయంత్రం డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ రాష్ట్ర స్థాయి అధికారి నిర్వహించిన కాన్ఫరెన్స్ ద్వారా ఈ విషయాన్ని తెలియజేశారు ఆరోగ్యశ్రీ ద్వారా జులై ఒకటి నుంచి 15 వరకు ఎక్కువ ఆపరేషన్లు చేసిన ఆసుపత్రిగా నక్కపల్లి హాస్పిటల్ కు ఈ గుర్తింపు లభించింది ఎముకుల కీళ్ల వైద్యుడు డాక్టర్ రవికిరణ్ లను కమిషనర్ అభినందించారు. బుధవారం విలేకరులకు డాక్టర్ రవికిరణ్ మాట్లాడుతూ. కమిషనర్ సిరి దీనిపై జూమ్ మీటింగ్ నిర్వహించారని ,ఇందులో నక్కపల్లి నుంచి అత్యధికంగా 30 ఆపరేషన్లు చేశారని విషయాన్ని తెలియజేస్తూ ఆసుపత్రి వర్గాలకు ఆమె పని తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు. దీని ద్వారా ఆసుపత్రికి ఆరోగ్యశ్రీ 2.27 లక్షల రూపాయలు వచ్చాయని, ఈ నిధులను ఆసుపత్రి అభివృద్ధికి ఉపయోగించుకోవచ్చని ఆమె చెప్పినట్లు డాక్టర్ రవికిరణ్ తెలిపారు. ఈ మేరకు సూపర్డెంట్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రవికిరణ్ అభినందించారు.



# స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కోటా ఉప ఎన్నికకు మోగిన నగారా

విశాఖపట్నం,జూలై 31 ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖ జిల్లాలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం ప్రకటించిన నేపథ్యంలో తక్షణం ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం.ఎన్ హేంధిర ప్రసాద్ అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన నాటి నుంచే ఉమ్మడి విశాఖ జిల్లాలో మోడల్కోడ్ ఆఫ్ కాండక్ట్ అమల్లో ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలపై బుధవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి వెబెక్స్ద్వారా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ ప్రవర్తన నియమావళి తదితర అంశాలపై జిల్లా అధికారులకు వివరించారు.

**ఆగస్టు 6నుంచి నోటిఫికేషన్ ప్రక్రియ ప్రాంభం...**


స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఆగస్టు 6వ తేదీన నోటిఫికేషన్ వెలువడుతుందని ఆగస్టు 13వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని ఆయన అన్నారు. 14 వ తేదీన స్క్రూటినీ,16న నామినేషన్లు ఉపసంహరణ ప్రక్రియ జరుగునని వివరించారు. ఆగస్టు 30వ తేదీన ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ఉంటుందని సెప్టెంబర్ 3న ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉంటుందని ఆయన వెల్లడించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సంబంధిత శాఖల అధికారులందరూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పని సరిగా పాటించాల్సిందిగా ఆయన కోరారు.

**ఎంసిసి కోడ్ నిబంధనలు తక్షణం అమలుకు చర్యలు...**

కోడ్ అమలులోకి వచ్చినందున వెంటనే అన్ని ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో ఉన్న రాజకీయ నాయకుల చిత్రపటాలు, పోస్టర్లు, బ్యానర్లు తొలగించాలని చెప్పారు.

# మనిషిఆరోగ్యంపై మ్యూజిక్ థెరఫీ ప్రభావం.. గీతం సదస్సులో నిపుణుల వెల్లడి

విశాఖపట్నం, జూలై 31, ప్రభాతవార్త



మనిషి భావోద్వేగాలు మెదడును చైతన్యపరచడం ప్రవర్తన లో మార్పులనను సంగీతం ప్రభావితం చేస్తుందని ముఖ్యంగా మ్యూజిక్ థెరఫీ మనిషి ఆరోగ్యాన్ని సరిచేసే శక్తి ఉందని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో నిపుణులు అభిప్రాయపడ్డారు. గతం ఫైన్ అండ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ విభాగం ఆద్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఇండియన్ మ్యూజిక్ థెరఫీ అసోసియేషన్ అధ్యక్షుడు డా.టివి పాండురామ్ ముఖ్య అతిదిగా హాజరయ్యారు. రాగ చికిత్స నాదయోగ అపేవి భారతదేశంలో ప్రాచీన కాలం నుంచి ఉన్నాయని ఆయన తెలిపారు. క్రమపద్ధతిలో వెలుపడే ధ్వని సంగీతంగా మానవ మెదడు పై ప్రభాబాన్ని చూపుతుందన్నారు. సంగీతం ద్వారా చికిత్స అనేది వ్యక్తులను వారి అభిరుచులను బట్టి ఉంటుందన్నారు. అందరికీ ఒకటే పద్ధతి ఉపయోగడదని తెలిపారు. మ్యాజిక్ థెరఫీ పై అధ్యయనాలు జరుగుతున్నాయని వెల్లడించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం సంగీత నృత్యవిభాగం చైర్మన్ ప్రముఖ సంగీత విద్వాంసురాలు డాక్టర్ కె సరస్వతి విద్యార్థి మాట్లాడుతూ సంగీతానికి గలశక్తి జయదేవుని ఆష్టపదులలో భద్రాచల రామదాసు కీర్తనలు త్యాగరాజు కృతులలోముత్తుస్వామి దీక్షతార్ చామశాస్త్రి రాగాలలో కనిపిస్తుందన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం సైకాలజీ విభాగం అధిపతి డాక్టర్ గౌరి రామ్మోహన్ మాట్లాడుతూ శాస్త్రీయ సంగీతం నుంచి సినిమా సంగీతం వరకు ఏదైన మనిషి అభిరుచిని బట్టి వినడం ద్వారా శరీరంపై ప్రభావం చూపుతుందన్నారు. మానిసిక వికలాంగులైన బాలలకు శిక్షణ ఇచ్చే లెబెన్స్ షిల్ఫే సంస్థలో సంగీతం ద్వారా బాలలలో తీసుకువస్తున్న మానిసిక మార్పులను సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లక్ష్మి వివరించారు. కార్యక్రమంలో ఇండియన్ మ్యూజిక్ థెరఫీ అసోసియేషన్ కోఆర్డినేటర్ డా.లక్ష్మి సూర్యతేజ, సీనియర్ ఫ్యాకల్టీ సభ్యులుడాక్టర్ బి నళిని, సుష్మారాజ్, డాక్టర్ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఎకరాకు నీరు అందిస్తాం : మంత్రి సంధ్యారాణి



మక్కువ, జూలై 31 ప్రభాతవార్త :

వెంగళరాయసాగరం జలాశయం నుంచి పంటలకు రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ, మహిళా శిశు సంక్షేమం శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి నీటిని విడుదల చేశారు. జలవనరుల శాఖ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా మక్కువ మండలంలో జలాశయం వద్ద బుధవారం నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి ఎకరాకు నీటి సౌకర్యం కల్పించాలనే ప్రభుత్వ ఉద్దేశ్యమన్నారు. జిల్లాలో నీటి వనరులు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకుని లాభదాయక పంటలు దిశగా అడుగులు వేయాలని ఆమె పేర్కొన్నారు. ఖరీఫ్ పంటకు నీటిని అందించుటకు వివిధ జలాశయాల నుంచి నీటిని విడుదల చేశామని ఆమె తెఇపారు. నీటి వనరులతో బంగారు భూములుగా చేయాని తద్వారా అధిక దిగుబడులు సాధించి ఆదాయం వృద్ధి చెంది కుటుంబా జీవన స్థితిగతులు మారతాయని అన్నారు. కాలువల్లో 38,545 కిలోమీటర్ల లైనింగ్ పనులకు దాదాపు 9 కిలోమీటర్ల లైనింగ్ పనులు చేపట్టడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. దీనివల్ల అనవసర లీకులు లేకుండా వృదా నీటిని అరికట్టి శివారు భూములకు సమృద్ధిగా అందించేదుకు అవకాశం ఉంటుందని చెప్పారు. వెంగళరాయ సాగరం ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 1.683 టిఎంసిలు కాగా 24700 ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు సరఫరా చేయడంలో 6178 ఎకరాలు, సీతానగరం మండలంలో 3724 సాగవుతుందన్నారు. ఆయకట్టుదారులు పొదుపుగా వాడుకోవడం వల్ల ఖరీప్‌కు నీరు సమృద్ధిగా సరిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి, పార్వతీపురం ఎమ్మెల్యేలు ఆర్.వి.ఎస్.కె రంగరావు, బోనెల విజయచంద్ర, జల వనరులశాఖ పర్యవేక్షక ఇంజనీరు వై.రాజరాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించాలి : కలెక్టర్



విజయనగరం, జూలై 31 ప్రభాతవార్త ప్రతినిధి :

వచ్చే ఆగస్టు 15వ తేదీన జిలా కేంద్రంలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను వివిధ శాఖల జిల్లా అధికారుల ఆధ్వర్యంలో చేయాలని జిలా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆదేశించారు. పిల్లల్లో దేశభక్తి బావన పెంపొందించే కార్యక్రమాలను ఈ సందర్భంగా నిర్వహించాలని సూచించారు. కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జిల్లాఅధికారులతో స్వాతంత్ర్య వేడుల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర సమీక్ష నిర్వహించారు. ఈవేడుకల సందర్బంగా జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల్లో అత్యుత్తమ సేవలందించిన ప్రభుత్వ అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు ఇవ్వనున్నామని, అయితే ఆయా శాఖలో చిత్తశుద్ధితో అత్యుత్తమ సేవలు అందించిన వారి పేర్లను మాత్రమే సిఫారుసు చేయాలని స్పష్టం చేశారు. ప్రతీయేటా జరుపుకునేలా పాఠశాల విద్యార్థులతో సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రభుత్వ పథకాలు శకటాల ప్రదర్శన, స్టాల్స్ ఏర్పాటు, పథకాల లబ్దిదారులకు ఆస్తుల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.డి అనిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం



గజపతినగరం, జూలై 31 ప్రభాతవార్త :

2023-2024 ఆర్థిక సంవత్సరానికి గాను జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మండలంలో చేపట్టిన పనులకు సంబందించి బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం ప్రశాంతంగా జరిగింది. గతంలో ఎన్నడూ జరగనంత ప్రశాంత వాతావరణంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక జరగడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. ఎన్ఆర్ఈజీఎస్ పి.డి ఉమాపరమేశ్వరి అధ్యక్షతన జరిగిన ఈ సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమంలో ఆడిట్ బృందం గ్రామాల్లో తాము చేపట్టిన నివేదికలను వెల్లడించారు. ఈ ఆడిట్లో అధికంగా కూలీల మస్తర్ల దిద్దిబాటుల్లో తప్పిదాలను నివేదించారు. అలాఏగ మరికొనిన చోట వేసిన మొక్కలు సంఖ్యకు క్షేత్రస్థాయిలో ఉన్న మొక్కలకు గల తేడాలను ప్రజావేదికలో వెల్లడించారు. అలాగే పంచాయతీరాజ్, హౌసింగ్, కన్వర్జెన్సీ, సామాజిక పింఛణ్లకు సంబందించి కూడా తమ నివేదికలను కూడా సభలో నివేదించారు.అయితే గతంలో వలె హజరయ్యే స్థాయిలో పంచాయతీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఈ ప్రజా వేదికలో హాజరు కాలేదు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బెల్లాన జ్ఞాన దీపిక, జడ్పీటీసీ గార తవుడు, ఉపాధి ఏపిడి జనార్ధనరావు, డిఈ వెంకటరమణ, ఏపివో రామారావు పాల్గొన్నారు.

## ఇంటివద్దకే సామాజిక పింఛన్ల పంపిణీ : ఎంపిడిఓ




బొబ్బిలి, జూలై 31 ప్రభాతవార్త :

అన్నిరకాల సామాజిక పెన్షన్లు ఇంటి వద్దకే చేర్చుతామని బొబ్బిలి ఎంపిడిఓ రవికుమార్ తెలియజేశారు. బొబ్బిలి టౌన్, రూరల్ నోడల్అధికారి డిఎస్ఓకేమధుసూధనరావు పర్యేక్షణలో పింఛన్లు పంపిణీ జరుగుతుందని అన్నారు. బొబ్బిలిరూరల్, టౌన్ మండలం కలసి 17,180 96163-11017)మంది లబ్బిదారులకు అగస్టు 1వతేదీన అందజేయ బడుతుందని దీనినికి సచివాలయ సిబ్బంది పాల్గొంటారని తెలియజేసారు. ఎవరైనా సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే వారిపై చర్యలకు వెనుకాడమన్నారు.

## టోల్ ప్లాజా స్తంభాలను ఢీకొట్టిన లారీ



దత్తిరాజేరు, జూలై 31 ప్రభాతవార్త :

మండలంలోని పెదమానాపురం బీసీ కాలనీ వద్ద టోల్‌ప్లాజాను నిర్మాణ పనులలో భాగంగా స్తంబాలను రామభద్రపురం నుంచి విజయనగరం వైపు వెళుతున్న లారీ ఢీ కొనడటంతో రెండు స్తంబాలు విరగడంతో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదని స్థానికులు తెలిపారు.

## రంగరాయపురంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



లక్కవరపుకోట, జూలై 31 ప్రభాతవార్త :

మండలంలోని రంగారాయపురం గ్రామ పంచాయతీలో పంచాయతీలో సర్పంచ్ కరెడ్ల రామలక్ష్మి పర్యవేక్షణలో పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులు ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నారు. వర్షకాలం సమీస్తుండటంతో ముందుస్తు చర్యలలో భాగంగా ఇప్పటికే అనేక పర్యాయాలు పారిశుద్ధ్య పనులు చేపట్టినప్పటికీ గత కొన్ని రోజుల నుంచి కురుస్తున్న వర్షం కారణంగా కాలువల్లో చెత్త మట్టి పేరుకు పోవడంతో దుర్గంధం రాకుండా దోమలు పెరగకుండా కాలువలను అలాగే వీధుల్ని శుభ్రం చేయిస్తూ బ్లీచింగ్ చల్లిస్తుననట్లు సర్పంచ్ తెలిపారు. ఇలా చేయడంలో రోగాలు దూరమవుతున్నాయన్నారు.

## వాడివేడిగా కౌన్సిల్ సాధారణ సమావేశం



సాలూరు, జూలై 31 ప్రభాతవార్త :

పట్టణ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో బుధ వారం ఉదయం సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. అజెండాలో ఉన్న అంశాలను కౌన్సిల్ ఆమోదం కోసం ప్రవేశపెట్టారు. ఇదిలా ఉండగా వైస్ చైర్మన్ దీప్తి, కౌన్సిలర్ రాపాక మాధవరావు అండ్ కౌన్సిలర్లు మున్సిపల్ కాంప్లెక్స్‌లో ఉన్న 20వ నెంబర్ సాఫ్ అద్దె విషయంలో బారీ కుంభకోణం జరిగిందని అలాగే ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో 800 లీటర్ల డీజిల్ 23 వేల విలువ చేసే ఇందనం ఏమైందని కమిషనర్ ప్రేమ ప్రసన్న వాణిని, శానిటర్ ఇన్‌స్పెక్టర్ పకీర్‌రాజ్‌ని మేనేజర్ రాముని ప్రశ్నించారు. వారి వద్ద నుంచి ఎటువంటి సమాధానం రాకపోవడంతో వైస్ చైర్మన్ దీప్తి, కౌన్సిలర్ రాపాక మాధవరావు ఆధ్వర్యంలో పోలీసులు సమక్షంలో మున్సిపల్ కాంప్లెక్స్‌లో ఉన్న 20 నెంబర్ షాపు తాళాలు బద్దలు కొట్టి చూడగా అందులో అద్దెకి ఉంటున్న యజమాని వివిధ రకాల సామాన్లు ఉండటం గమనించారు. దీంతో అద్దెకు తీసుకున్న యజమాని షాపు అద్దెకి తీసుకున్నప్పటి నుంచి సుమారు 11 లక్షలు అద్దె బకాయి మున్సిపాలిటీ ఖజానాకు రావాల్సిన తేటతెల్లమైంది. అంతేకాకుండా ఈ విషయాన్ని కలెక్టర దృష్టిలో పెట్టి సిబిఐ విచారణ చేయిస్తామని రాపాక మాధవరావు స్పష్టం చేశారు. అలాగే డీజిల్ కుంభకోణం కూడా బయటికి లాగి అమీతుమీ తెలుస్తామని తెలియజేశారు. వైస్ చైర్మన్ 2 అప్పలనాయుడు, గిరి రఘు, గొర్లె వెంకటరమణ, జగన్, లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

## ఫేకర్ కాలనీకి విద్యుత్ సరఫరాకు ఎమ్మెల్యే హామీ



గరివిడి, జూలై 31 ప్రభాతవార్త :

గరివిడి జె ట్రైప్ ఫేకర్ కాలనీకి ప్రభుత్వం ద్వారా విద్యుత్ సరఫరాకు చీపురుపలి ఎమ్మెల్యే కిమిడి కళావెంకట్రావు హామీ ఇచ్చారు. ఫేకర్ కాలనీలో గల 309 ఇళ్లకు ప్రభుత్వ విద్యుత్ మీటరు కనెక్షన్‌ల ద్వాఆర విద్యుత్ సరఫరా చేయాలని గరివిడి మండల టీడీపీ నాయకులు పైలబలరాం, సరిపాక సురేష్‌లతో పాటు గరివిడి పట్టణ దేశం నాయకులు పాకలపాటి వర్మరాజు, గొట్టిముక్కల సత్తిరాజు, తూట శ్రీను తదితరులు ఎమ్మెల్యేకి బుధవారం కలిసి వినతిపత్రం అందించారు. నాయకులు వినతి మేరకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి విద్యుత్ సరఫరాతో పాటు ఇంటింటికి నీటి సరఫరా చేయనున్నట్లు ఎమ్మెల్యే స్పష్టమైన హామీ ఇచ్చారు. ఫేకర్ యాజమాన్యం ఇంతకాలం జెటైపు కాలనీకి చార్జీలు ఉండటం, సంస్థ ప్రస్తుతం మూతపడి ఉనన నేపథ్యంలో కాలనీలో ఉన్న రిటైర్డ్ ఉద్యోగులు వారి కుటుంబాలు 2024 సార్వత్రిక ఎన్నికల్లో కళ్యా వెంకటరావుకి విద్యుత్ అంశాన్ని విన్నవించారు. ఆయన ఎన్నికల ముందు హామీ ఇవ్వడం, నాయకులు, కార్మికులు వినతి మేరకు త్వరలోనే విద్యుత్ సరఫరా, నీటి సరఫరాకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే హామీ పట్ల దేశీయులు, కార్మిక కుటుంబాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్‌మల్లిక్ నాయుడు తదితర పేకర్ ఉద్యోగులు, దేశీయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాడ్జీలు అందించిన ఎమ్మెల్యే కోళ్ల




కొత్తవలస, జూలై 31 ప్రభాతవార్త :

పోటీ ప్రపంచంలో విద్యతో పాటు అన్ని రంగాల్లో విద్యార్థులు ముందుండాలని ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ళలలితకుమారి తెలిపారు. కొత్తవలస మండలం వీరభద్రపురం గ్రామంలో సూరోద్యయ డిఫెన్స్ కాన్సెప్ట్ స్కూల్లో జరిగిన ఎస్‌పిఎల్ సిపిఎల్ ఎనికల గెలుపొందిన విద్యార్థులకి బ్యాడ్జిలు ఎమ్మెల్యే కోళ్ళలితకుమారి అందజేశారు. ఆమెకు స్కూల్ యాజమాన్యం ఘన స్వాగతం పలికి పుష్పగుచ్చం ఇచ్చి శాలువతో సత్కరించడం జరిగింది. అనంతరం లలితకుమారి మాట్లాడుతూ ఇతర పాఠశాలతో పోటీ పడుతూ పిల్లకి విద్యానైపుణ్యాన్ని పెంపొందిస్తూ క్రమశిక్షణతో విద్యనందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు చర్యలు : సర్పంచ్ అప్పలనాయుడు



మెరకముడిదాం, జూలై 31 ప్రభాతవార్త :

మండలంలో గరుగుబిలి పంచాయతీలో దోమల నివారణకు వీధి కాలువల్లో రసాయన మందులతో స్ప్రే చేయడమైందని సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ఈ రసాయన మందులు పిచికారి చేయడం జరుగుతుందని సర్పంచ్ ఆవాల అప్పలనాయుడు తెలిపారు. గత వారం రోజుల కిందట కాలువలు పూడికలు తీయడమైంది దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆవాల అప్పలనాయుడుతో పాటు కార్యదర్శి వాళ్లే రాజేశ్వరి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ గణేష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరష్కారమే లక్ష్యం : తహశీల్దార్



చీపురుపల్లి, జూలై 31 ప్రభాతవార్త :

మండలంలో ఉన్న అనిన గ్రామాల ప్రజ సమస్యలకు సత్వర పరిష్కారం చూపటమే లక్ష్యంగా పని చేస్తామని చీపురుపల్లి నూతన తహశీల్దార్ రాజారావు అన్నారు. బుధవారం ఆయన స్థానిక తహశీల్దార్ కార్యాలయం నందు బాద్యతలు చేపట్టారు. ఎస్.రాజారావు గతంలో విజయనగరం జిల్లా బాడంగి మండల తహశీల్దార్‌గా పని చేసి ఎన్నికల అనంతరం జరిగిన సాధారణ బదిలీల భాగంగా ఆయన చీపురుపల్లి బదిలీపై వచ్చారు. బుధవారం బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ ఎం.రాజారావుకు చీపురుపల్లి మండల డీలర్స్ అసోయేషన్ సభ్యుడు చీపురుపల్లి మండల తహశీల్దార్ సిబ్బంది బొకేలతో అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీలర్స్ యూనియన్ అసోసియేషన అద్యక్షుడు గోపాల్, సభ్యులు రామారావు, చిట్టిబాబు, డిప్యూటీ తహశీల్దార్, ఆర్.ఐ,. సర్వేయర్, పలువురు విఆరఒలు, తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక తనిఖీలో బయటపడిన అక్రమాలు



కురుపాం, జూలై 31 ప్రభాతవార్త :

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం తనిఖీలో అనేక అక్రమాలు బయటపడ్డాయి. బుధవారం కురుపాం మండల కార్యాలయం వద్ద జరిగిన ప్రజావేదికలో అనేక అక్రమాలు బయటపడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలు, వితంతు, వికలాంగులకు ఆర్థిక సహాయం చేసేందుకు ఏర్పాటు చేసిన పింఛన్లు మండలంలోని నీలకంఠాపురం పంచాయతీతో పాటు పలు పంచాయతీల్లో మృతి చెందిన వారి ఆత్మలకు పెన్షన్లు పంపిణీ చేసినట్లు బయట పడింది. మండలంలోని 23 పంచాయతీలలో ఇటీవల చేపట్టిన సామాజిక తనిఖీఓ అక్రమాలు గుర్తించి బహిర్గతం చేయడం జరిగింది. అక్రమాలపై దర్యాప్తు నిర్వహించాలని తెలుగుదేశంపార్టీ నాయకులు దుమా పిడి రామచంద్రరావును కోరారు. సమగ్రమైన దర్యాప్తు చేపట్టాలని ఎంపిడివో ఎస్.అప్పారావును ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిపి శెట్టి పద్మావతి, జడ్పీటీసీ గొర్లె సుజాత, సర్పంచ్ గార సుజాత, ఏపీవో బావాజీ అధికారులు పాల్గొన్నారు.

## కొండలను తవ్వేస్తున్నారు..!



మెంటాడ, జూలై 31 ప్రభాతవార్త :

మండలంలోని కొండలింగాలవలస రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 141లో సుమారు 300 ఎకరాలు జయతి రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 322లో సుమారు 400 ఎకరాలు మెండల రెవెన్యూ పరిధిలో 102లో సుమారు 350 ఎకరాలు కొండ పోరంబోకు భూములు ఉన్నట్లు అంచనా. అయితే సుమారు ఆరు వందల నుంచి 900 వందల ఎకరాలు కొండ పోరంబోకు భూములు అన్యాక్రాంతం అవుతున్నా అధికారులు నిమ్మకునీరెత్తినట్లు గమ్మున ఉన్నారే తప్ప చర్యలకు ఉపక్రమించలేదని అక్కడి గిరిజనులు అంటున్నారు. ఇప్పటికే రాజకీయ సిఫార్సులు ఉన్నవారికి భూ కేటాయింపులు జరిగి పోతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొంతమంది గిరిజనులకు ఇక్కడ భూములకు పొజిషన్ సర్టిఫకేట్లు అందజేసినట్లు, మరి కొంతమంది లబ్దిదారులకు పొజిషన్ సర్టిఫికేట్‌లు ఇంకా అప్పగించలేదని వారంటున్నారు. దీంతో కొందరు మాజీ సైనికులు పేరు చెప్పి అక్రమాలకు పాల్పడుతున్నరని గిరిజనులు ఆరోపిస్తున్నారు. గత తహశీల్దార్ దూసి రవి ఉన్నప్పుడు వీటిపై చర్యలు తీసుకుంటామన్న తరుణంలో ఆయన మన్యం జిల్లాకు బదిలీ అయ్యింది. ఆయనే కాదు ఇంతకుము ముగ్గురు తహశీల్దార్ బదిలీపై వెళ్లారు. ఇప్పుడే బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ కోరాడ శ్రీనివాసరావు అయినా చర్యలు చేపడతారో లేదోనని గిరిజనులు అంటున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం : ఎమ్మెల్యే



పార్వతీపురం, జూలై 31 ప్రభాతవార్త :

ప్రజల సమస్యలు విని, సమస్య పరిష్కారానికి మార్గం చేయడమే ప్రజా దర్బార్ లక్ష్యమని ఎమ్మెల్యే విజయ్‌చంద్ర అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎమ్మెల్యే విజయ్‌చంద్ర నిర్వహించిన ప్రజాదర్బార్‌కు మంచి స్పందన లభించింది. పలు ప్రాంతాలకు చెందిన మహిళలు నిరుద్యోగ యువత పెద్దలు అధిక సంఖ్యలో హాజరై వినతలు సమర్పించారు. ప్రతి ఒక్కరి సమస్య క్షుణ్ణంగా అలకించి సంబంధిత అధికారులు దృష్టికి సమస్యను తీసుకెళ్ళి పరిష్కరించేదుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. తమ సమస్యలు విన్నవించుకుని అవకాశం దొరకడంపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. అంతేకాకుండా అధికారులను సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాని, శానిటేషన్ సమస్య అధికంగా ఉన్న వీధుల్లో ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

## ఇంటి వద్దకే పింఛన్లు : కలెక్టర్

విజయనగరం, జూలై 31 ప్రభాతవార్త ప్రతినిధి

ఆగస్టు నెలలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ లబ్దిదారులకు ఇంటివద్దనే చెల్లించేందుకు యంత్రాగం ఏర్పాట్లును చేసిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. క్లస్టర్ వారీగా సచివాలయ సిబ్బంది, గ్రామస్థాయి సిబ్బందితో పింఛన్‌దారులను మాపింగ్ చేయడం జరుగుతుందన్నారు. నగదును 31న తేదీన డ్రా చేసుకుని సంబంది సిబ్బంది వద్ద ఉంచడం జరిగిందన్నారు. గత నెల పింఛన్ల పంపిణీలో మొదటి రోజు 97.02 శాతం పంపిణీ చేసి రాష్ట్రంలోనే జిల్లా ప్రధమ స్థానంలో నిలిచిందన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## విజయనగరం జిల్లాలో హోంగార్డు ఘాతుకం

- ప్రేమికుల్ని బెదిరించి ప్రియురాలిపై అత్యాచారం
- వన్ టౌన్ ఎస్ఐనంటూ బెదిరింపులు
- కేసు నమోదు చేసిన పోలీసులు
- దర్యాప్తు ప్రారంభించిన విజయనగరం డిఎస్పీ





నెల్లిమర్ల (విజయనగరం జిల్లా) జూలై 31 ప్రభాతవార్త :

విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండల పరిధిలో దారుణం జరిగింది. జిల్లాలోని బొండపల్లి పోలీస్ స్టేషన్‌లో హోమ్‌గార్డుగా పనిచేస్తున్న ఎం.సురేష్ ఒంటరిగా ఉన్న ప్రేమికులను బెదిరించి యువతిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ సంఘటన మంగళవారం మధ్యాహ్నం జరగ్గా, సదరు బాధిత యువతి బుధవారం ఉదయం నెల్లిమర్ల పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు విజయ నగరం డిఎస్‌పి ఆర్.గోవిందరావు దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లాకు చెందిన ఓ యువతి (22) తన ప్రియుడితో కలిసి విజయనగరం రూరల్ మండల పరిధిలోని కొండకరకాం గ్రామ పొలిమేరల్లోనికి వెళ్లారు. గ్రామానికి దూరంగా జనసంచారం లేని ప్రాంతంలో వారు ఉండడాన్ని గమనించిన బొండపల్లి పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న హోమ్ గార్డు సురేష్ వారిని వెంబడించి దగ్గరకు వెళ్లి వారిని బెదిరించాడు. తాను విజయనగరం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐనని చెబుతూ వారిని బెంబేలెత్తించినట్లు పోలీసులు తెలిపారు.ఆయన బెదిరింపులకు భయపడిన సదరు యువకుడు అక్కడి నుంచి వెళ్లిపోగా, ఆ యువతిని నమ్మించి తన ద్విచక్ర వాహనం ఎక్కించుకుని నెల్లిమర్ల లో దించుతానని చెప్పి నెల్లిమర్లలో దించకుండా నెల్లిమర్ల దాటుకుని రామతీర్థం రూట్ లోని టొంపలపేట గ్రామ సమీపంలో తుప్పల్లోనికి తీసుకుని వెళ్లి అత్యాచారానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.అత్యాచారం తర్వాత తిరిగి సదరు బాధిత యువతిని నెల్లిమర్ల తీసుకుని వచ్చి ద్విచక్ర వాహనం దించేసి ఈ వివరాలను రహస్యంగా ఉంచాలని లేదంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని మరో సారి హెచ్చరించాడు. దీంతో ఆమె తన స్వగ్రామానికి వెళ్లిపోయింది. బుదవారం ఉదయం ఈ సంఘటన వివరాలను తన ప్రియుడికి చెప్పడంతో వారిద్దరు కలిసి నెల్లిమర్ల పోలీస్ స్టేషన్ వచ్చి పిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న విజయనగరం డీఎస్పీ ఆర్.గోవిందరావుతో పాటు భోగాపురం రూరల్ , దిశ పోలీస్ స్టేషన్ సిఐలు బివి వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు కేసు దర్యాప్తు ప్రారంబించారు. దర్యాప్తులో నెల్లిమర్ల, పూసపాటిరేగ, డెంకాడ, దిశ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు డి.రామగణేష్, సన్యాసినాయుడు, శ్యామలాదేవి సహకరిస్తున్నారు. నిందితుడు సురేష్ స్వస్థలం నెల్లిమర్ల మండలం చంద్రంపేట గ్రామం.

**ఆ హోంగార్డును విధుల నుంచి శాశ్వతంగా తొలగిస్తాం...!. : జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్**

మానభంగానికి పాల్పడిన హోంగార్డును విధుల నుంచి శాశ్వతంగా తొలగిస్తామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ స్పష్టం చేశారు. నెల్లిమర్ల పీఎస్‌లో నమోదైన కేసుపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈమేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈకేసుకు సంబంధించి దర్యాప్తులో భాగంగా పోలీసు అధికారులు, క్లూస్ టీం సంఘటనా స్థలానికి వెళ్ళి కొన్ని సాంకేతిక పరమైన ఆధారాలు సేకరించాయని తెలిపారు. ఈ కేసులో నిందితుడైన హోంగార్డును ఇప్పటికే అరెస్టు చేశామని, రిమాండుకు తరలిస్తున్నామని తెలిపారు. ఈ కేసున ప్రాధాన్యతాంశంగా తీసుకుని త్వరలోనే అభియోగ పత్రం దాఖలు చేయడంతో పాటు నిందితుడికి శిక్ష పడే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అనైతిక చర్యలకు పాల్పడినా, బాధ్యతా రహితంగా వ్యవహరించినా కఠిన చర్యలు తప్పవని ఎస్పీ వకుల్ జిందాల్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## తహశీల్దార్ విజయభాస్కర్ బాధ్యతలు స్వీకరణ



దత్తిరాజేరు, జూలై 31 ప్రభాతవార్త :

మండలంలోని తహశీల్దార్‌గా పి.విజయబాస్కర్ బాధ్యతలు స్వీకరించారు. ఆయన 2024 సార్వత్రిక ఎన్నికలో విశాఖ జిల్లా గోపాలపట్నం తహశీల్దార్ పని చేసి దత్తిరాజేరు మండలానికి బదిలీపై వచ్చానన్నారు. ఇక్కడ పని చేసిన సుందర్శనరావు నెల్లిమర్ల తహశీల్దార్‌గా బదిలీపై వెళ్ళారు. తహశీఆర్ పి.విజయబాస్కర్‌కు మండల రెవెన్యూ సిబ్బంది బోకేతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక విలేకర్లతో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రెవెన్యూ సమస్యలు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి పట్టాదారు పాసుపుస్తకాలు రెవెన్యూ సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.


## సత్యసాయి ట్రస్టు ఆధ్వర్యంలో వైద్య శిబిరం



శృంగవరపుకోట, జూలై 31 ప్రభాతవార్త :

ఎస్.కోటలోని సుబ్బరామిరెడ్డి కల్యాణమండపంలో శ్రీసత్యసాయి ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం ఉచితంగా ఆరోగ్య వైద్య సేవలు శిబిరం కార్యక్రమం నిర్వహించారు. వైద్య చికిత్సల కోసం శిబిరానికి వచ్చిన సుమారు 300పైగా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరంలో మొత్తం 20 మంది వైద్యులు పాల్గొన్నారు.


## అప్పులు బాధ తాళలేక యువకుడు మృతి



చీపురుపల్లి, జూలై 31 ప్రభాతవార్త :

పట్టణ పరిధిలోని కొత్తగవిడవీధికి చెందిన చింతా రవికుమార్ (42) యువకుడు ఆయన నివాసం ఉంటున్న అద్దె ఇంట్లో వంట గదిలో ఉరివేసుకుని బుధవారం ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానిక ఎస్.ఐ కిరణ్ కుమార్ నాయుడు అందించిన వివరాలు మేరకు గత నాలుగేళ్లుఘా చీపురుపలి పట్టణంలో కొత్త నివాసం ఉంటున్న రవికుమార్ ఎస్ఆర్‌కె వింగ్స్ పేరు హోటల్ కూడా నడుపుతున్నాడు. ఎక్కువగా అప్పులు వాడటంతో పాటు, షేర్ మార్కెట్లో కూడా వ్యాపారం చేస్తూ బాగా నష్టాలకు గురి కావడంతో అప్పుల బాధ తాళలేక ఆత్మహత్యకు పాల్పడినట్లు ప్రాథమిక దర్యాప్తులో తెలిసిందన్నారు. స్థానికుల కథనం మేరకు ఆత్మహత్యకు పాల్పడిన చింతా రవికుమార్ తన స్నేహితులకు ఒక లేఖ రాస్తూ యాబై వేల రూపాయలు నగదును తన గదిలో ఉంచానని, తన అంత్యక్రియలకు ఆ డబ్బులు వాడాలని లేఖలో పేర్కొన్నట్లు స్థానికులు తెలిపారు. మృతదేహాన్ని చీపురుపలి ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తాగునీటి సమస్య పరిష్కరించరా..?



బొబ్బిలి, జూలై 31 ప్రభాతవార్త :

బొబ్బిలి మున్సిపాలిటీలో తాగునీటి సమస్య పరిష్కరించాలని మున్సిపల్ సాధారణ సమావేశంలో కౌన్సిలర్లు ఏకరువు పెట్టారు. బుదవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాలులో సాధరణ సర్వసబ్య సమావేశం నిర్వహించారు. ఈసమావేశం మున్సిపల్ చైర్మన్ సావువెంకట మురళీకృష్ణారావు అద్యక్షతన నిర్వహించారు. మున్సిపల్ కమీషనర్ ఎల్ రామలక్ష్మి, ఆద్వర్యంలో నిర్వహించారు.మున్సిపల్ కౌన్సిల్ టీడిపిఫ్లోర్ లీడర్, కౌన్సిలర్ రాంబర్కి శరత్ మాట్లాడుతూ అధికార్లు ప్రజా సమస్యలుపై దృష్టి సారించాలని, ప్రతినిత్యం మంచినీటి సమస్య ఎప్పుడుతీరుతాదని అన్నారు. ఈసమస్యతీరడానికి ఎంతటైం పడుతుందని ఏకరవు పెట్టారు. మున్సిపల్అధికార్లు కౌన్సిలర్లుకు ఇసుమంత గౌరవం ఇవ్వలేదని ప్రజా ప్రతినిధులు అంటే అంత చులకనగా ఉందాని అదికార్లుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వీధికుక్కలు రోడ్లుపై ఆవులు విడిచిపెట్టి ప్రజా రవాణాకు తీవ్రవిఘాతం కలిగిస్తున్నాయన్నారు. వీటిపై చర్యలుతీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఎవరి ఇష్టమెచ్చినట్లు వారు కట్టుకొంటున్నారు. దానిపై చర్యలుచేపట్టాలన్నారు. ప్రజారోగ్యంపై అధికార్లు చర్యలు చేపట్టాలని అన్నారు. దీనిపై చైర్మన్, కమీనర్ అన్నిసమస్యలపై చర్యలు చేపడతామని సమదానం ఆచ్చారు.

# చేపల చెరువు లీజు బహిరంగ వేలానికి కౌన్సిల్ ఆమోదం

## వాకౌట్ చేసిన తెలుగుదేశం కౌన్సిలర్లు





ఇచ్ఛాపురం, జూలై 31 ప్రభాతవార్త :

గత రెండేళ్లుగా వివాదంలో ఉన్న మున్సిపల్ చేపల చెరువుల లీజు విషయం మరోసారి కౌన్సిల్‌ను కుదిపేసింది. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. కోమటి చెరువు కండ్ర చెరువు, బంగళాచెరువు, ఎర్ర చెరువు, కృష్ణ చెరువులలో చేపల లీజు గడువు ముగిసినప్పటికి పాత సొసైటీకి కాకుండా అందర మత్స్యకారులను కలుపుకుని లీజుకు కేటాయించాలని కౌన్సిల్‌లో దఫాదఫాలుగా వాయిదాలు పడుతూ వస్తోంది. ఇదే అంశం కోర్టు పరిధిలో కూడా ఉంది. చేపల చెరువులను పాతవారికే కేటాయించాలని తెలుగుదేశం కౌన్సిలర్లు గేదెల శేఖర్, నారాయణ బెహరాలు కోరారు. వైస్ చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి అంశం కోర్టు పరిధిలో ఉండడంతో మున్సిపల్ అధికారులు కౌన్సిల్‌ను తప్పుదోవ పట్టిస్తున్నారని డీసెంట్‌ను అందజేశారు. స్టాండింగ్ కౌన్సిల్ అధికారులు కమిషనర్‌పై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరో వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య ఇదే అంశాన్ని కలుగజేసుకుని కేవలం 30మంది ఉన్న సభ్యులకు కాకుండా మరో 200 మంది కూడా మత్స్యకారులు ఉన్నారని, వారందరికీ కలిపి లీజు ఇస్తే బాగుంటుందని వాగ్వివాదానికి దిగారు. 9వ వార్డు కౌన్సిలర్ బచ్చు జగన్ తక్కువ రేటుకు చేపల చెరువు లీజుకు తీసుకుని చేపలు మాత్రం బహిరంగ మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయిస్తున్నారని అన్నారు. దీంతో బహిరంగ వేలం వేస్తే కౌన్సిల్‌కు ఆదాయం పెరుగుతుందని చెప్పడంతో బహిరంగ వేలంకు చైర్‌పర్సన్ ప్రకటిస్తూ ఓటింగ్ నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు చైర్‌పర్సన్, వైస్‌చైర్‌పర్సన్‌లతో చేతులెత్తి ఆమోదం తెల్పడంతో తెలుగుదేశం కౌన్సిలర్లు దీనిని నిరసిస్తూ గేదెల శేఖర్, నారాయణబెహరా, కాళ్ల వెంకటలక్ష్మి, ఆశి లీలారాణి, పత్రి తవిటయ్య, కాళ్ల దిలీప్ యాదవ్‌లు వాకౌట్ చేశారు. బస్టాండ్‌లో ఉన్న పబ్లిక్ టాయ్‌లెట్లును స్థానికంగా ఉన్న రోటరీక్లబ్ లాంటి ఎన్‌జీఓలకు కేటాయించాలని వైస్‌చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి కోరగా అందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. అన్న కేంటీన్ నిర్మాణం పునరుద్ధరణకు 20లక్షల రూపాయలు కేటాయిస్తూ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. కాలువల్లో పూడికతీత కోసం 8లక్షల రూపాయలు కేటాయించగా మరోమారు కౌన్సిలర్ల అందరి సలహా తీసుకుని ప్రతి వార్డులో కాలువల వివరాలు సేకరించి నిధులు కేటాయించాలని చెప్పారు. ఈ సమావేశంలో కమిషనర్ ఎన్.రమేష్ పాల్గొన్నారు.

# జీఓ నెం.85 గురించి ప్రభుత్వం పునరాలోచన చేయాలి



పాతపట్నం, జూలై 31 ప్రభాతవార్త :

ప్రభుత్వ వైద్యుల ప్రవేశం కొరకు తెచ్చిన ఇన్‌సర్వీస్ కోటాను తగ్గిస్తూ విడుదల చేసిన జీఓ నెంబర్ 85 గురించి ప్రభుత్వం పునరా లోచన చేయాలని ప్రభుత్వ వైద్యుల సంఘం బుధవారం పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు, జిల్లా వైద్యాధికారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. జీఓ నెంబర్ 85ను వెనక్కి తీసుకుని ఇన్ సర్వీస్ కోటాను మునుపటి లాగానే ఉంచుతూ ప్రభుత్వ వైద్యులకు సహక రించాలని విన్నవించారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ ఈ విషయం రాష్ట్ర మంత్రి నారా లోకేష్, వైద్య విద్య శాఖ మంత్రి సత్య కుమార్ దృష్టికి తీసుకు వెళతానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చాపర, మెళియాపుట్టి, కరజాడ, హిరమండలం, గంగువాడలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు పాల్గొన్నారు.

# శాకాంబరిదేవి అలంకరణలో దర్శమిచ్చిన నవదుర్గమ్మ



రాజాం, జూలై 31 ప్రభాతవార్త :

రాజాం పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న శ్రీ నవదుర్గ అమ్మవారు దేవాలయంలో బుధవారం ఏకాదశిని పురస్కరించుకుని, శాకాంబరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఈ అలంకరణలో భాగంగా నవదుర్గ అమ్మవారికి దాతలు సహకారంతో 500క పైగా కూరగాయలు, ఆకు కూరలతో అలంకరించ, అనంతరం వాటిని ప్రతి శుక్రవారం జరిగే మహా అన్నదాన ప్రసాదంలో వాడుతామని ఆలయ పూజారి రామాయణం శ్రీనివాస్‌శర్మ తెలిపారు. ఈ అలంకరణ సేవలో ఆలయ ధర్మకర్త నరసింగరావు, కూరాడ వెంకటరావు, దాసరి అప్పారావు, ఆలయ ఈఓ శివ కేశవరావు, భక్తులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ కార్యక్రమం



సంతకవిటి, జూలై 31 ప్రభాతవార్త :

మండలం గరిగిపాడు గ్రామ రెవెన్యూ పరధిలో ఉద్యానవన శాఖ మరియు ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా ఎడ్ల సత్యనారాయణ మరియు చంద్రావతిల పొలంలో మూడు ఎకరాలలో ఆయిల్ మొక్కలను నాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఉద్యానాధికారి సి.హెచ్.ఉమామహేశ్వరి, ఎన్.ఎం.ఈ.ఓ పథకం ద్వారా రైతులకు వచ్చే రాయితీ గురించి ఆమె వివరించారు. కొత్తగా ఆయిల్ ఫామ్ తోటలో వేయడానికి ముందకు రావాలని సూచించారు. ప్రభుత్వం ద్వారా మొక్కలకు మరియు వాట సంరక్షణ గాను ఒక హెక్టారుకు 500050 అలాగే 143 మొక్కలు గాను విదేశీ రకం మొక్కలకు 29,000, స్వదేశీ రకం మొక్కలకు 20,000 రాయితీ ఇవ్వడం జరుగుతుందని వివరించారు. వాటికి తీసుకోవల్సిన జాగ్రత్తల గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ ఆయిల్ మిల్ కంపెనీ మేనేజర్ వీరబాబు, ఫీల్డ్ ఆఫీసర్ బలరాం, గరికపాడు పంచాయతీ అగ్రికల్చర్ అసిస్టెంట్ ప్రియాంక మరియు రైతులు వావిలపల్లి వాసు, యడ్ల మురళీకృష్ణ తదితర రైతులు పాల్గొన్నారు.

# స్వదేశీయ మత్స్యకార సంఘం అధ్యక్షులుగా కృష్ణారావు



సంతబొమ్మాళి, జూలై 31 ప్రభాతవార్త :

స్వదేశీయ మత్స్యకార సహకార సంఘం అధ్యక్షులుగా సంతబొమ్మాళి మండలం సీతానగరం గ్రామానికి చెందిన వాడరేవు కృష్ణారావు బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బచ్చల చినబాబు, కార్యదర్శిగా బచ్చల బ్రహ్మానందంలను ఎన్నుకున్నారు. అలాగే సంఘ బోర్డు సభ్యులు లింగుడు కుమారస్వామి, బచ్చల పాండురాజు, బత్సల ఆదినారాయణ, బచ్చల నాగరాజు, వాడరేవు సింహాచలం, బచ్చల అప్పారావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నరసన్నపేట మత్స్యశాఖ ఎఫ్‌డిఓ సురేష్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా వాడరేవు కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సహకారంతో మత్స్యకారులు అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. అర్హులైన మత్స్యకారులకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని తెలిపారు.

# డీఈఓకు పదవీ విరమణ సందర్భంగా సన్మానం



జలుమూరు, జూలై 31 ప్రభాతవార్త :

శ్రీకాకుళం జిల్లా విద్యాశాఖ అధికారి కె.వెంకటేశ్వరరావు పదవి విరమణ సన్మాన కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిషోర్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామ్మూర్తి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిహెచ్ రవీంద్ర, జెవివి రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, సతీష్, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# అమెజాన్ ఫ్రెష్ ప్రత్యేక రాఖీ స్టోర్

గార, జూలై 31 ప్రభాతవార్త :

రానున్న రక్షాబంధన్ పండుగ పురస్కరించుకుని అమెజాన్ డాట్ ఇన్‌లో ప్రత్యేక రాఖీ స్టోర్ అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. అమెజాన్ ఫ్రెష్ వారి సూపర్ వాల్యూ డేస్ ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు నడుస్తాయి. ఈ సందర్భంగా తోబుట్టువుల కోసం రుచికరమైన భోజనాలను తయారు చేసేందుకు లేదా మంచ గిఫ్ట్ హ్యాంపర్‌ను కొనేందుకు వారు మీకు ఎంత కావల్సినవారో తెలియజేసేందుకు చక్కని అవకాశాన్ని ఇది అందిస్తోంది. తాజా పండ్లు కూరగాయలు మొదలుకుని స్నాక్స్, పానీయాలు, నిత్యావసరాలు వరకు విస్తృతశ్రేణి ఉత్పత్తులపై 45 శాతం వరకు తగ్గింపు అవకాశం ఉందన్నారు. అమెజాన్ ఫ్రెష్ వారి ప్రత్యేకంగా రూపొందించిన రాఖీ స్టోర్‌ను ఎక్స్‌ప్లోర్ చేయండి ఈ స్టోర్‌లో మీకు భారతీయ మిఠాయిలు మొదలుకుని అంతర్జాతీయ చాక్లెట్ల వరకు రుచికరమైన స్నాక్స్ జాగ్రత్తగా కూర్చిన హ్యాంపర్లను ఇంకా మరెన్నో లభిస్తాయి. పైగా ఇవన్నీ మీ గుమ్మం వద్దకు డెలివరీ చేయబడతాయి. అమెజాన్ ఫ్రెష్‌పై ఇప్పుడే ఆర్డర్ చేయాలని కోరారు.

# క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలి

## - ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్



రణస్థలం, జూలై 31 ప్రభాతవార్త :

ప్రతీ విద్యార్థి క్రమశిక్షణలో కూడిన విద్యను అలవర్చుకొని ఉన్నత స్థాయి ఎదగాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు సూచించారు. బుధవారం ఆయన రణస్థలం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు, బ్యాగ్‌లను అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాజాభివృద్ధి విద్యతోనే సాధ్యపడుతుందని అందువలన ప్రతీ ఒక్కరూ ఉన్నత చదువులు చదివి సామాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి, కూటమి నాయకులు దన్నాన సత్యంనాయుడు, దన్నాన స్వామినాయుడు, సుంకరి ధనుంజయరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి పెద్దపీట : ఎమ్మెల్యే కూన



ఆముదాలవలస, జూలై 31 ప్రభాతవార్త :

విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. బుధవారం తొగరాం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు ఎన్‌డిఏ కూటమి కట్టుబడి ఉందన్నారు. ఒకటవ తరగతి నుంచి పీజీ వరకు విద్యను బలోపేతం చేయడానికి ప్రణాళికలు ప్రభుత్వం సిద్ధం చేస్తుందని వివరించారు. ప్రభుత్వ బడులలో చదివిన విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, షూస్, బ్యాగులు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. రాష్ట్రంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విడతల వారీగా అమలు చేస్తున్నట్లు వివరించారు. గత ప్రభుత్వంలో విద్యను సర్వనాశనం చేశారని అన్నారు. నాడు నేడు పనుల పేరుతో కాంట్రాక్టర్లు దోచుకోవడమే తప్ప అభివృద్ధి శూన్యమని అన్నారు. రానున్న రెండేళ్లలో ఎన్‌డిఏ ప్రభుత్వం అన్ని రంగాల్లో ముందుకు పోతుందని అన్నారు. టీడీపీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని చంద్రశేఖర్, తమ్మినేని సుజాత, అమర్నాథ్, నూకరాజు, రెడ్డి రాంబాబు, బోర గోవిందరావు, కోరుకొండ రమణ, తమ్మినేని నాని, శెట్టి పద్మ, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సెంచూరియన్ విద్యార్థి మెడ్‌పేస్‌కు ఎంపిక



శ్రీకాకుళం, జూలై 31 ప్రభాతవార్త :

ఒడిషా రాష్ట్రం పర్లాఖిమిడిలోని సెంచూరియన్ విశ్వవిద్యాలయంనకు చెందిన విద్యార్థి ఆనమ్ నవజ్ యూనైటెడ్ కింగ్‌డంకు చెందిన మెడ్ పేస్ సంస్థలో ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్‌గా ఎంపికయ్యారు. బీటెక్ ఫైటో ఫార్మాస్యూటికల్స్ పూర్తి చేసిన ఆయన వార్షిక వేతనం 54 లక్షలు రూపాయలు అత్యధిక వార్షిక వేతనం కలిగిన మొదట విద్యార్థిగా గుర్తింపు పొందారని యూనివర్శిటీ ఉపాధ్యక్షుడు డి.ఎన్.రావు తెలిపారు. రిజిస్ట్రార్ డాక్టర్ అనితపాత్రో, యూనివర్శిటీ సిబ్బంది ఆనామ్‌కు అభినందనలు తెలిపారు.

# గంజాయి రవాణాపై విస్తృత తనిఖీలు



రాజాం, జూలై 31 ప్రభాతవార్త :

రాజాం పట్టణంలో గంజాయి రవాణాపై ప్రత్యేక దృష్టి సారించి విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నామని రూరల్ సీఐ శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం తెల్లవారుజాము సమయంలో స్థానిక జిఎంఆర్ కేర్ హాస్పిటల్ సమీపంలో ప్రతి వాహనాన్న క్షుణ్ణంగా పరిశీలించి ప్రతి వాహనాన్ని తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రెండు రోజుల క్రితం అక్రమంగా తరలిస్తున్న పది కేజీలు గంజాయి పట్టు పడడంతో ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాల మేరకు తనిఖీలు చేపడుతున్నామని తెలిపారు. ఈ తనిఖీలలో భాగంగా రూరల్ సీఐ శ్రీనివాసరావుతో పాటు సంతకవిటి ఎస్సై, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులకు సన్మానం



పాతపట్నం, జూలై 31 ప్రభాతవార్త :

పాతపట్నం నియోజకవర్గంలోని మెళియాపుట్టి మండలంలో కొసమాల గ్రామంలోని హైస్కూల్‌లో చదువుకున్న ఏడుగురు విద్యార్థులు ట్రిపుల్ ఐటీకి ఎంపికైన సందర్భంగా కొసమాల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నియోజకవర్గ బిజెపి ఇన్‌చార్జ్ డాక్టర్ సలాన శరత్‌కుమార్ ప్రతిభను గుర్తించి సన్మానించడం జరిగింద. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థులంతా వీరిని ఆదర్శంగా తీసుకోవాలని, రెట్టింపు విద్యార్థులు వచ్చే సంవత్సరం ఇదే పాఠశాల నుంచి సెలక్ట్ కావాలని ఆశిస్తున్నామన్నారు. ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులతో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీఐ-బిజెపి కన్వీనర్ నెమలపురి రవికుమార్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ వంజంగి రమేష్, మండల అధ్యక్షులు నక్క వెంకటరావు, మండల ప్రధాన కార్యదర్శి పోలాగి మురళీకృష్ణ, కిసాన్ మోర్చ అధ్యక్షులు ఇప్పిలి భానుమూర్తి, గోకర్ణపురం సర్పంచ్ సేనాపతి రవికుమార్, పెద్ద పద్మాపురం సర్పంచ్ ప్రతినిధి మాలతి శ్రీధర్ పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



ఆముదాలవలస, జూలై 31 ప్రభాతవార్త :

మండలంలోని కట్టాచార్యులపేట గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని బుధవారం సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు ప్రారంభించారు. అనంతరం జెమ్స్ ఆసుపత్రి వారి సౌజన్యంతో వైద్యులు పి.యశ్వంత్ అధ్యక్షతన తనిఖీలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సుమారు 500 మందికి తనిఖీలు నిర్వహించి అవసరమైన వారిని రాగోలు జెమ్స్ ఆసుపత్రికి తరలించారు. అనంతరం సర్పంచ్ ఎన్నిక రామచంద్రరావు విత్తనాలు, ఎరువులను ఏఓ మెట్ట మోహనరావుతో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రణస్థలం తహశీల్దార్‌గా ప్రసాదరావు బాధ్యతలు స్వీకరణ



రణస్థలం, జూలై 31 ప్రభాతవార్త :

రణస్థలం మండల తహసీల్దార్‌గా ఎన్.ప్రసాధరావు బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈయన విజయ నగరం జిల్లా నుంచి బదిలీపై వచ్చారు. ఇక్కడ తహసీ ల్దార్‌గా పని చేసిన ఎల్ రామారావు విశాఖపట్నంలోని పెదగంట్యాడ మండలానికి బదిలీపై వెళ్లారు.

# రక్తదానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచిన జనసేన



వీరఘట్టం, జూలై 31 ప్రభాతవార్త :

ఒక రోగికి రక్తదానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు జనసేన పార్టీ యూత్. విజయనగరం జిల్లా తూరుపుకాపు సంఘం సెక్రటరీ తట్టికాల వెంకట రమణ గత కొంతకాలంగా ఆరోగ్యం బాగోలేక, ఒంట్లో రక్తం లేక శ్రీకాకుళం జిల్లా రాగోలు జేమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. అత్యవసరంగా రక్తం కావాలని వైద్యులు చెప్పడంతో వెంటనే పాలకొండ నియోజకవర్గం జనసేన జానికి మాచర్ల చందు ద్వారా సమాచారం అందించారు. వెంటనే స్పందించి సీతంపేట మండలం గోయిది పంచాయతీకి చెందిన సీతంపేట మండల జనసేన యూత్ ఐకాన్ కె.సాయి తక్షణమే స్పందించి రోగికి రక్తం అందించారు. ఈ కార్యక్రమంలో పాలకొండ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త నిమ్మల నిబ్రమ్ మరియు ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి జనసేన జాని, కర్నేన సాయిపవన్ పాల్గొన్నారు. రక్తం అవసరం అనగానే సాయి ముందుకు వచ్చి రక్తం అందజేయడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. పేషెంట్ దగ్గరికి వెళ్లి వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకున్న నియోజకవర్గం జనసేన సమన్వయకర్త నిమ్మల నిబ్రమ్ జనసేన జాని, దాత సాయి వారితో మాట్లాడి ఎప్పుడు ఎవరికి రక్తం అవసరం అయినా జనసేన టీమ్ అందుబాటులో ఉంటుందని అన్నారు. అలాగే నియోజకవర్గం జనసేన ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ప్రజా సమస్యలపై చొరవ చూపుతారని వారు తెలిపారు.

# శ్రీకాకుళం వార్త



రాజాంలో 29.25 లక్షల వ్యయంతో

# పలు అభివృద్ధి పనులను శంకుస్థాపన



రాజాం, జూలై 31 ప్రభాతవార్త :

రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కొండ్రు బుధవారం రాజాం పట్టణంలో రోడ్లు, డ్రైన్లు, కల్వర్టులకు శంకుస్థాపన చేశారు. ముందుగా స్థానిక గాయత్రి కాలనీలో గాయత్రిదేవి ఆలయ సమీపంలో 7.25 లక్షల వ్యయంతో కల్వర్టు నిర్మాణానికి శంకు స్థాపన చేశారు. అలాగే చర్చివీధిలో 8 లక్షల వ్యయంతో మరల తెలగ వీధిలో 2.25 లక్షల వ్యయంతో కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. శ్రీరామ్ నగర్ కాలనీలో 2.25 లక్షల వ్యయంతో, అలాగే పొనుగుటివలసలో 8 లక్షల వ్యయంతో సీసీ రోడ్లుకు శంకుస్థాపన చేశారు. తదుపరి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఉచిత నోట్‌బుక్స్, పుస్తకాలు, బ్యాగులు, పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కొండ్రు మురళీ మాట్లాడుతూ మరో నెల రోజుల్లో 7 కోట్లు రూపాయలతో రాజాం పట్టణ వీధుల్లో కాలువలకు, సీసీ రోడ్లుకు నిధులు తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మంత్రిని కలిసిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు



వీరఘట్టం, జూలై 31 ప్రభాతవార్త :

రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును బుధవారం పశుసంవర్ధక శాఖలో ఔట్‌సోర్సింగ్‌లో పని చేసిన ఉద్యోగులు నిమ్మాడలోని మంత్రి క్యాంప్ ఆఫీసులో కలిసి వినతిపత్రాన్ని అందజేసినట్లు తోట వెంకటేష్, రంగు ముద్రి సంతోష్‌లు విలేకర్లకు తెలిపారు. రాష్ట్రంలో సుమారు 600 మంది ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పశుసంవర్ధకశాఖలో 2018, 2019 సంవత్సరాలలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో డిఎల్‌సి, టీఎం, టీఎం, డిఓ వివిధ హోదాల్లో పని చేశామని వారు మంత్రికి వివరించారు. అయితే వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత తమను తీసి వేశారని అప్పటి నుంచి తాము నిరుద్యోగులుగా మిగిలిపోయామని వారు మంత్రికి విన్నవించారు. తమకు తిరిగి విధుల్లోకి తీసుకుని తమను ఆదుకోవాలని వారు మంత్రిని వేడుకున్నారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు విలేకర్లకు తెలిపారు.

# బ్రెయిన్ ట్యూమర్ బాధితునికి ఆర్థిక సాయం



సంతబొమ్మాళి, జూలై 31 ప్రభాతవార్త :

సంతబొమ్మాళి మండలం భావనపాడు గ్రామానికి చెందిన బై సోమేశ్వరరావు బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో గత కొన్నాళ్లుగా బాధపడుతూ మంచం పట్టాడు. ఆర్థిక స్థోమత లేనందున ఇంటి వద్దనే చికిత్స పొందుతు న్నాడు. ఈ వ్యాధికి ఆరోగ్యశ్రీ వర్తించదని డాక్టర్లు చెప్పడంతో లక్షలాది రూపాయలు ఆపరేషన్‌కు ఖర్చవుతుందని డాక్టర్లు పేర్కొన్నారు. అంతే కాకుండా ఈ వ్యాధికి సంబంధించిన ఆపరేషన్ చేసినట్లయితనా వ్యాధి నయమవుతుందో లేదో చెప్పలేమని డాక్టర్లు వెల్లడించడంతో చివరకు ఇంటి వద్ద వైద్యం చేసుకోవల్సిన దుస్థితి ఏర్పడిందని కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఇటీవల సోషల్ మీడియాలో బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధ పడుతున్న సోమేశ్వరరావు వార్త వైరల్ అవ్వడంతో దీనిపై యువతరం సేవా సమితి సభ్యులు స్పందిస్తూ 15వేల రూపాయలు వైద్య ఖర్చుల కోసం సోమేశ్వరరావు భార్యకు చెక్కు రూపంలో అందజేశారు. ఎవరైనా దాతలు ముందుకు వస్తే సోమేశ్వరరావుకు ఆర్థికంగా ఆదుకోవాలని యువతరం సేవా సమితి అధ్యక్షులు చింత మురళి, గొరకల సునీల్, అన్నెపు లక్ష్మణరావు, బత్తిని విఘ్నేష్, బత్తని లక్ష్మణరావు, తులసిరావు, వెంకటేష్, రమేష్, భావనపాడు తెలుగుదేశంపార్టీ ప్రతినిధులు అడ్డ దానేసు, బై తులసీదాసు పాల్గొన్నారు.

# సరైన తూకంతో నాణ్యమైన బియ్యం అందిస్తున్నారా!



కోటబొమ్మాళి, జూలై 31 ప్రభాతవార్త :

ప్రభుత్వం పంపిణీ చేస్తున్న బియ్యాన్ని రేషన్ డీలర్లు సరైన తూకంతో నాణ్యమైన బియ్యం అందిస్తున్నారా లేదా అంటూ స్థానిక సివిల్ సప్లయ్ డీటీ కె.రాము మండల వీఆర్వోలతో కలిసి బుధవారం రేషన్ లబ్ధిదారులకు, అంగన్వాడీ కేంద్రాలయాలకు, ప్రభుత్వ పాఠశాలలకు వంట నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా సివిల్ సప్లయ్ అధికారులు ఆదేశాలమేరకు ఈ తనిఖీలు నిర్వహించి వారి వద్ద నుంచి పూర్తి సమాచారం తీసుకుని మాపై అధికారులకు వివరిస్తామని రాము తెలిపారు. ఇందులో భాగంగా కోటబొమ్మాళి జిల్లా పరిషత్ పాఠశాలకు, అంగన్వాడీ కేంద్రాలకు, మండల విద్యాశాఖాధికారి ఎస్.అప్పలరాజు, ఉపాధ్యాయులు వద్ద వివరాలు సేకరించామన్నారు. ఈ కార్యక్రమంలో కోటబొమ్మాళి వీఆర్వో పి.అఖిల్, పలువురు ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# ఇచ్ఛాపురం తహశీల్దార్‌గా వెంకట రావు



ఇచ్ఛాపురం, జూలై 31 ప్రభాతవార్త :

ఇచ్ఛాపురం తహశీల్దార్‌గా ఎన్.వెంకటరావు నియమితులయ్యారు. ఆయన బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో కంచిలి తహశీల్దార్‌గా కూడా పని చేశారు. ఎన్నికల సమయంలో విశాఖపట్నం జిల్లాకు బదిలీ కాగా తిరిగి సొంత జిల్లాకు కేటాయించడంతో ఇచ్ఛాపురంలో నియమించారు. ఇక్కడ పని చేసిన తహశీల్దార్ ఎం.వి.అప్పా రావు విశాఖపట్నం బదిలీపై వెళ్లారు.

# 2వ తేదీన విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆముదాలవలస, జూలై 31 ప్రభాతవార్త :

సరుబుజ్జిలి మండల పరిధిలో వివిధ ప్రాంతాలలో ఆగస్టు 2 శుక్రవారం 11 కెవి రొట్టవలస ఫీడర్ పరిధిలో చెట్టుకొమ్మలు మరియు ట్రాన్స్‌ఫార్మర్స్ మరమ్మతులు చేయబడును. ఇందు కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుంది. మర్రిపాడు నుంచి చిగురువలస, డెక్కురవలస, సిందువాడ నుంచి మూలసవలపురం, వెంకటాపురం ఎజిఎల్ లైన్ పరిధిలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపి వేయబడును. ప్రజలు సహకరించాలని విద్యుత్‌శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.బయ్యన్నాయుడు తెలిపారు.

# రియల్‌మీ 13ప్రో సిరీస్ 5జీ ఆవిష్కరణ

టెక్కలి, జూలై 31 ప్రభాతవార్త :

భారత యువతకు రియల్‌మీ అనేది అత్యంత పేరుగాంచిన స్మార్ట్ ఫోన్ బ్రాండ్. అది ఈ రోజు దాని స్మార్ట్‌ఫోన్ మరియు ఏఐఓటి ఫోర్ట్‌పోలియోలో అత్యంత మెరుగైన రియల్‌మీ 13 ప్రో సిరీస్ 5జి, రియా, మీ స్వచ్ఛ ఎస్2 మరియు రియల్‌మీ బడ్స్ టి310 అనేవి ప్రవేశపెట్టబడినవి. రియల్‌మీ 13 ప్రో సిరీస్ 5జి రెండు మోడల్స్‌లో రియల్‌మీ 13 ప్రో+5జి మరియు రియల్‌మీ 13 ప్రో 5జీలో అందుబాటులో ఉంటుంది. దానిలో అల్ట్రా క్లియర్ కెమెరాతో పాటు ఏఐ ఉంటుంది. అది ఎక్కడా చూడని కెమెరా టెక్నాలజీతో పాటు ఆకర్షణీయమైన డిజైన్స్‌ని అందిస్తోంది. అది అత్యుత్తమమైన క్లాడ్‌మొనెల్ టెక్నాలజీతో ప్రేరేపించబడింది.


**CHANGE OF NAME & DATE OF BIRTH**

I, POTTAMMA is mother of No 16112315N, Rank: HAV, Name: Phalgunarao Bommali Presently R/at D.No. 201/1B, Village: Bhamini, P.O, Bhamini, Tehsil: Bhamini, District - Srikakulam, State - Andhra Pradesh, PIN-532456. Have changed my name from POTTAMMA to BOMMALI POTTAMMA and Date of Birth is 03-04-1948 to 01-01-1968 vide Affidavit dated 22.07.2024 for all purposes.

# ఒలింపిక్స్‌లో భారత్ జోరు



## పతకానికి అడుగు దూరంలో బాక్సర్ లవ్లీనా

## బ్యాడ్మింటన్‌లో ప్రీక్వార్టర్స్‌కు సింధు, లక్ష్యసేన్

## టేబుల్ టెన్నిస్‌లో శ్రీజ సంచలనం

## ఎయిర్ రైఫిల్‌లో ఫైనల్‌కు స్వప్నిల్

**ఢిల్లీ:** ప్యారిస్ ఒలింపిక్స్-2024లో భారత్ అథ్లెట్లు విజృంభిస్తున్నారు. వివిధ విభాగాల్లో తమ సత్తా చాటుతూ ఒక్కో మెట్టు ఎక్కుతూ పతకాల సాధన దిశగా ముందుకు దూసుకు వెళుతున్నారు. ఒలింపిక్స్ 5వ రోజు బుధవారం నాడు వివిధ విభాగాల్లో జరిగిన పోటీల్లో భారత్ క్రీడాకారులు అదరగొట్టారు. ఇందులో భాగంగా భారత్ మహిళా బాక్సర్ లవ్లీనా బొర్గొహెయిన్ ప్రత్యర్థులను పంచ్‌లతో మట్టి కరిపిస్తోంది. మహిళల 75 కేజీల విభాగంలో తన నార్వేకు చెందిన ప్రత్యర్థిని ముష్టిఘాతాలతో ఉక్కిరిబిక్కిరి చేసి క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది. దీంతో రెండో విభాగంలో ఒలింపిక్ పతకానికి అడుగు దూరంలో నిలిచింది. రౌండ్ ఆఫ్‌లో భాగంగా బుధవారం నాటి మ్యాచ్‌లో లవ్లీనా నార్వే బాక్సర్ సునివ హాఫ్‌స్టాడ్‌తో తలపడింది. ఆది నుండి ప్రత్యర్థిపై పంచుల వర్షం కురిపించింది. ఐదు రౌండ్లలోనూ 10 కి 9 పాయింట్లు చొప్పున సంపాదించింది.

ఈ క్రమంలో 5-0తో సునివను చిత్తు చేసి క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. తదుపరి బౌట్‌లో లవ్లీనా చైనాకు చెందిన లీ కియాన్‌తో అగస్టు 4వ తేదీన పోటీ పడనుంది. ఇక ఈ బౌట్‌లో గెలిస్తే సెమీ ఫైనల్స్‌కు చేరుకుంటుంది. అయితే నిబంధనల ప్రకారం సెమీస్ చేరుకోవాలంటే చాలు లవ్లీనా కనీసం కాంస్య పతకం ఖాయమవుతుంది. సెమీస్ చేరిన ఇద్దరు బాక్సర్లకు మరో మ్యాచ్ ఫలితంతో సంబంధం లేకుండా పతకం ఖాయమవుతుంది. బాక్సింగ్‌లో మూడో స్థానం కోసం పోటీ పడితే ప్రాణాల మీదకు వచ్చే అవకాశం ఉందని భావించిన ఒలింపిక్స్ నిర్వాహకులు ఆ పోటీని రద్దు చేసి సెమీస్ చేరిన ఇద్దరికి కాంస్యాలు ఇస్తారు. దీంతో లవ్లీనా క్వార్టర్ ఫైనల్స్‌లో గెలిస్తే పతకం సాధించిన బాక్సర్‌గా రికార్డు సృష్టిస్తుంది.

**బ్యాడ్మింటన్‌లో భారత్ అథ్లెట్ల దూకుడు**

బ్యాడ్మింటన్‌లో భారత్ అథ్లెట్లు దూకుడు ప్రదర్శిస్తున్నారు. బ్యాడ్మింటన్ మహిళల సింగిల్స్‌లో పివీ సింధు ప్రీక్వార్టర్స్‌కు చేరగా, పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్ సైతం రౌండ్ ఆఫ్ 16కు అర్హత సాధించాడు. బుధవారం నాటి మ్యాచ్‌లో మహిళల సింగిల్స్ విభాగంలో గ్రూప్ ఎమ్ టాపర్‌గా రౌండ్ ఆఫ్ 16లో అడుగుపెట్టింది. గ్రూప్ దశలో జరిగిన ఈ మ్యాచ్‌లో ఎస్టోనియాకు చెందిన షట్లర్ క్రిస్టిన్ కౌటాను 21-5, 21-10తో ఓడించి ప్రీక్వార్టర్స్‌కు అర్హత సాధించింది. తొలి నుండీ ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచుతూ ఆడుతూ పాడుతూ సింధు గెలుపొందింది ఏకపక్షంగా సాగిన ఈ మ్యాచ్ కేవలం 34 నిముషాల్లోనే ముగిసిపోవడం విశేషం. ఈ ప్రీక్వార్టర్స్‌లో గురువారం సింధు గ్రూప్ ఎన్ టాపర్, చైనాకు చెందిన హి బింగో జియావోను ఎదుర్కోనుంది. ఇక పురుషుల సింగిల్స్‌లో ఇండోనేషియా షట్లర్, మూడో సీడ్ జొనాథన్ క్రిస్టీని 21-18, 21-12తో ఓడించి లక్ష్యసేన్ ప్రీక్వార్టర్స్‌లో అడుగుపెట్టాడు. ఆరంభంలో క్రిస్టీ ఆధిపత్యం కనపరచినా, రెండో సెట్‌లో అన్‌సీడెడ్ లక్ష్యసేన్ ఊహించని రీతిలో తిరిగి పుంజుకున్నాడు. వరల్డ్ నంబర్ 3 క్రిస్టీపై పై చేయి సాధించిన 22 ఏళ్ల లక్ష్యసేన్‌కు ఇవే తొలి ఒలింపిక్స్ కావడం గమనార్హం.

**టేబుల్ టెన్నిస్‌లో చాటుతున్న శ్రీజ**

మరోవైపు ఉమెన్స్ టేబుల్ టెన్నిస్ సింగిల్స్ తెలుగు అమ్మాయి ఆకుల శ్రీజ సంచలనాలకు కేంద్ర బిందువు అవుతోంది. టేబుల్ టెన్నిస్ సింగిల్స్‌లో ప్రత్యర్థిని ముప్పుతిప్పలు పెట్టి రౌండ్ ఆఫ్ 16లోకి అడుగుపెట్టింది. విశ్వక్రీడల్లో పాల్గొన్న తొలి ప్రయత్నంలోనే ప్రీక్వార్టర్స్ చేరిన ప్లేయర్‌గా నిలిచింది. బుధవారం నాటి మ్యాచ్‌లో వరల్డ్ నంబర్ 16 శ్రీజ సింగపూర్‌కు చెందిన జియాన్ జెంగ్‌తో తలపడింది. తొలి గేమ్‌లో శ్రీజ వెనుకబడినా, ఆ తర్వాత అదరగొట్టింది ప్రత్యర్థిని 9-11, 12-10, 11-4, 11-5, 10-12,12-10తో ఓడించి ప్రీక్వార్టర్స్ ఫైనల్‌కు దూసుకువెళ్లింది ఇక భారత్ నుండి మరో టేబుల్ టెన్నిస్ ప్లేయర్ మనికా బత్రా ఇప్పటికే ప్రీక్వార్టర్స్‌కు చేరుకున్న విషయం తెలిసిందే.

**రైఫిల్‌లో ఫైనల్‌కు స్వప్నిల్**

ఎయిర్ రైఫిల్ పోటీల్లో భారత్ షూటర్ స్వప్నిల్ కుసాలే పతకం సాధించే పట్టుదలతో వ్యూహాత్మకంగా ముందుకు దూసుకెళుతున్నాడు. ఈ నేపథ్యంలోనే 50 మీటర్ల ఎయిర్ రైఫిల్ 3 పొజిషన్స్‌లో స్వప్నిల్ ఫైనల్‌కు చేరుకున్నాడు. టాప్-8లో స్థానం సంపాదించాడు. మొత్తంగా 590 పాయింట్లు స్కోరు చేసి ఏడో స్థానంలో నిలిచాడు. తద్వారా మెడల్ ఈవెంటుకు అర్హత సాధించాడు. ఇదే ఈవెంట్లో మరో భారత్ షూటర్ ఐశ్వరీ ప్రతాప్ సింగ్ మాత్రం ఈ అడ్డంకిని అధిగమించలేక ఫైనల్ రేసు నుంది నిష్క్రమించాడు.

**వివిధ విభాగాల్లో ముందంజలో భారత్ అథ్లెట్లు**

కాగా హాకీ క్రీడల్లో భారత పురుషుల జట్టు క్వార్టర్ ఫైనల్స్‌కు చేరింది. బెల్జియంపై ఆస్ట్రేలియా విజయంతో భారత్ బెర్తు ఖరారు చేసుకుంది. ఇక ట్రాప్ షూటింగ్‌లో రాజేశ్వరీ కుమారి, శ్రేయాన్సి సింగ్ భారత్‌ను నిరాశ పరిచారు. సింగిల్స్ విభాగంలో క్వాలిఫికేషన్‌లో షూటర్లు విఫలం అయ్యారు. రాజేశ్వరీ 22వ స్థానానికి, శ్రేయాన్సి 23వ స్థానానికి పరిమితం అయ్యారు. అలాగే ఆర్చరీలో దిపికా కుమారికి వరుసగా రెండో విజయం దక్కింది. అర్చరీ సింగిల్స్‌లో రౌండ్ 16కు దూసుకెళ్లింది. రౌండ్ 32లో క్వింటీరోషిన్‌పై 6-2తో విజయం సాధించింది. దీపిక అగస్టు 3వ తేదీన రౌండ్ 16 ఆడనుంది.



# విక్టరీ ప్లేయర్లకు నో ఔట్

## బెంగళూరు టీమ్‌లో 5 గురు రిటైనర్లు

## వీరిపైనే రాయల్ ఛాలెంజర్స్ గురి

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025కు సంబంధించి త్వరలో వేలం జరిపేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇదే సమయంలో ఫ్రాంఛైజీలు తమ టీమ్‌లో ఎవరిని వదులు కోవాలా లేక ఉంచుకోవాలనే దానిపై దృష్టిసారించాయి. మొదటి సీజను నుండి రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఫ్రాంఛైజీ ఇండియన్ ప్రీమియర్ మెగా లీగ్‌లో భాగంగా ఉంది. కానీ ఇప్పటి వరకూ రాయల్ ఛాలెంజర్స్ జట్టు ఐపీఎల్ ట్రోఫీని మాత్రం సాధించ లేకపోయింది. అయినప్పటికీ ఈ జట్టుకు బలమై అభిమానుల సంఖ్య ఉంది. రానున్న ఐపీఎల్ 18వ సీజనుకు గాను మెగా వేలానికి సంబంధించి భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు కీలక నిర్ణయాలు తీసుకోనుంది. ఇందుకు అనుగుణంగానే ఈ వేలానికి ముందే ఫ్రాంఛైజీలు తమ తమ జట్లలోని ఐదుగురు ప్లేయర్లను అంటిపెట్టుకునే ఛాన్స్ రానుంది. ఇందులో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ ఫ్రాంఛైజీ తమ టీమ్‌లోని కీలక ప్లేయర్లను రిటైన్ (ఉంచుకోవడం) చేసేందుకు ఆలోచన చేస్తోంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఫ్రాంఛైజీ తమ అత్యంత ముఖ్యమైన ఆటగాళ్లను నిలబెట్టుకునేందుకే ప్రాధాన్యతన నిస్తోంది. వీరిలో వెటరన్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ ఐపీఎల్ మొదటి సీజన్ నుండి రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుతో అనుబంధం కలిగి ఉన్నాడు. ఐపీఎల్-2025 మెగా వేలానికి ముందుకు అతనిని వదులుకునేందుకు ఏ మాత్రం ఇష్టపడడం లేదు. అతను ఐపీఎల్ చరిత్రలో పెద్ద ఆటగాళ్లలో ఒకడిగా పేరుగాంచాడు. అత్యధిక పరుగులు చేసిన పరంగా కూడా మొదటి స్థానంలో ఉన్నాడు. అలాగే ఈ జాబితాలో రెండో పేరు యువ తుఫాన్ బ్యాట్స్‌మెన్ రజత్ పాటిదార్. ఐపీఎల్ చివరి సీజన్‌లో అతడు అదరగొట్టే ప్రదర్శన చేశాడు. రజత్ 15మ్యాచ్‌ల్లో 30.38 సగటుతో 395 పరుగులు చేశాడు. ఇందులో ఐదు అర్ధ సెంచరీ ఇన్నింగ్స్‌లు ఉన్నాయి. రాబోయే సీజన్‌లో పాటిదార్ జట్టుకు ఉపయోగకరమైన బ్యాట్స్‌మెన్ పాత్రను పోషిస్తాడనే బలమైన నమ్మకంతో ఈ ఫ్రాంఛైజీ ఉంది. ఇక మహ్మద్ సిరాజ్ 2018 నుండి రాయల్ ఛాలెంజర్స్ ఫ్రాంఛైజీలో భాగమైన కీలక ఆటగాళ్లలో ఒకడిగా ఉన్నాడు. ఐపీఎల్ 2024 సీజన్‌లో సిరాజ్ తన జట్టు తరపున ఎక్కువ వికెట్లు తీయలేకపోయినప్పటికీ, అతని సామర్థ్యంపై ఫ్రాంఛైజీ పూర్తి నమ్మకంతో ఉంది. దీంతో సిరాజ్ జట్టులోనే ఉంచాలని భావిస్తోంది. కాగా స్టార్ ఆల్ రౌండర్ విల్ జాక్వెస్ గత సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ తరపున ఐపీఎల్‌లో అరంగేట్రం చేశాడు. అతను తన అద్భుతమైన ఆల రౌండ్ ప్రదర్శన ద్వారా అందరి నమ్మకాలను నిలబెట్టాడు. బెంగుళూరు జట్టు ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించడంలోనూ జాక్వెస్ ముఖ్యమైన పాత్ర పోషించాడు. ఆర్సీబీ రిటైన్ చేసిన ఆటగాళ్ల జాబతాలో కచ్చితంగా జాక్వెస్ కూడా చేరనున్నాడు. ఇక ఆస్ట్రేలియాకు చెందిన ప్రముఖ ఆల్ రౌండర్ కామెరాన్ గ్రీన్‌ను వదులు కునే విషయంలో రాయల్ ఛాలెంజర్స్ తప్పు చేయదు. ఐపీఎల్ 2024 ప్రారంభానికి ముందు, ఫ్రాంఛైజీ అతనిని ముంబై ఇండియన్స్‌కు భారీ మొత్తాన్ని ట్రేడ్ చేసింది. దీంతో అతడిని కూడా జట్టులో ఉంచుకునేందుకు రాయల్ ఛాలెంజర్స్ ఫ్రాంఛైజీ ఆసక్తి కనపరుస్తోంది.

## టాప్ ర్యాంకింగ్స్‌లో దీప్తి, స్మృతి



**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20కి సంబంధించిన బౌలర్ ర్యాంకింగ్స్‌లో దీప్తి శర్మ మూడో స్థానాన్ని నిలుపుకోగా, రేణుకా సింగ్ 722 పాయింట్లుతో నాలుగు స్థానాలు ఎగబాకి ఐదో స్థానానికి చేరుకుంది. ఈ జాబితాలో ఇంగ్లీష్ స్పిన్నర్ సోఫీ ఎక్లెస్టోన్ 772 పాయింట్లతో అగ్ర స్థానంలో ఉంది. ఇక టీ 20 టోర్నీ బ్యాటర్ ర్యాంకింగ్స్‌లో భారత్ మహిళా బ్యటర్ స్మృతి మంధాన టాప్‌లోకి దూసుకొచ్చింది. ర్యాంకింగ్స్ జాబతాలో టాప్-4లోకి చేరుకుంది. ఇటీవల జరిగిన మ్యాచ్‌ల్లో అద్భుత ప్రతిభను కనపరచినందుకు గాను బ్యాటర్స్ ర్యాంకింగ్స్ జాబితాలో 743 పాయింట్లతో నాలుగో స్థానంలో నిలిచింది. ఈ జాబితాలో ఆస్ట్రేలియా బ్యాటర్ బెత్ మూనీ 769 పాయింట్లతో అగ్ర స్థానంలో ఉండగా, అదే దేశానికి చెందిన తహ్లియా మెక్ గ్రాత్ 762 పాయింట్లతో రెండో స్థానంలోను, వెస్టిండీస్ బ్యాటర్ హేలీ మాథ్యూస్ 746 పాయింట్లతో మూడో స్థానంలో కొనసాగుతున్నారు. కాగా ఇటీవల ముగిసిన మహిళల ఆసియా కప్‌లో టీమిండియా టైటిల్ పోరులో పరాజయం పాలైనా, పలువురు తమ సత్తా చూపించారు. వీరిలో ఒకరైన మంధాన అద్భుతంగా రాణించింది. టోర్నీ మొత్తం 5 ఇన్నింగ్స్‌లలో 57.67 సగటు, 137.3 స్ట్రైట్ రేట్‌తో 173 పరుగులు చేసింది. తద్వారా ఒక స్థానం మెరుగు పరుచుకుని నాల్గవ స్థానానికి ఎగబాకింది. మరోవైపు వన్డే ర్యాంకింగ్స్‌లోనూ మంధాన నాలుగో స్థానంలో కొనసాగుతోంది.

# వాణిజ్యం

# జీవిత, వైద్య బీమాలపై జిఎస్‌టిని ఎత్తివేయండి: గడ్కరీ



**న్యూఢిల్లీ, జులై 31:** జీవిత, వైద్య బీమా ప్రీమియంలపై 18 శాతం వస్తు సేవల పన్ను (జిఎస్‌టి)ని ఉపసంహరించుకోవాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కోరారు. నాగ్‌పూర్ డివిజనల్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ నుంచి గడ్కరీకి జిఎస్‌టికి సంబంధించి విజ్ఞప్తులు వచ్చాయి. కుటుంబానికి కొంత రక్షణ కల్పించడానికి ఉద్దేశించిన జీవిత బీమా ప్రీమియంలపై పన్ను విధించకూడదని యూనియన్ గడ్కరీని కోరింది. అదేవిధంగా వైద్య బీమా ప్రీమియంపై 18శాతం జిఎస్‌టి సామాజికంగా అవసరమైన ఈ విభాగం వ్యాపార వృద్ధికి ప్రతిబంధకంగా ఉంటుందని వారు అన్నారు. దీంతో ఈ సమస్యలను ప్రస్తావిస్తూ, నితిన్ గడ్కరీ ఆర్థిక మంత్రికి లేఖ రాశారు. తనను కలిసిన యూనియన్ నాయకులు సీనియర్ సిటిజన్లకు ఇబ్బందికరంగా మారిన కొన్ని నిబంధనలను కూడా మార్చాలని కోరినట్లు ఆయన తెలిపారు. జీవిత, వైద్య బీమా ప్రీమియంపై జిఎస్‌టి చెల్లించడం సీనియర్ సిటిజన్లకు సవాలుతో కూడుకున్నదని, జీవిత బీమా ద్వారా సేవింగ్స్‌కు డిఫరెన్షియల్ ట్రీట్‌మెంట్, హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియం కోసం ఐటి మినహాయింపును తిరిగి ప్రవేశపెట్టడంతో పాటు ప్రభుత్వ రంగ సాధారణ బీమా కంపెనీల ఏకీకరణ అంశాన్ని కూడా యూనియన్ లేవనెత్తిందని నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. అయితే ఆరోగ్య బీమా ప్రీమియంలపై జిఎస్‌టిని పునఃపరిశీలించాలని నిర్మలా సీతారామన్‌ను అభ్యర్థించడం ఇదే మొదటిసారి కాదు. వ్యక్తిగత ఆరోగ్య పాలసీలపై జిఎస్‌టిని 18శాతం నుంచి 5శాతానికి తగ్గించాలని ఈ యేడాది జూన్‌లో కాన్ఫెడరేషన్ ఆఫ్ జనరల్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. కానీ తాజాగా ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ఎలాంటి ఉపశమనం లభించ లేదు.

## మంగళం ఇన్‌ఫ్రా లిస్టింగ్ జోష్

**ముంబై, జులై 31:** దేశీయ స్టాక్‌మార్కెట్లో మంగళం ఇన్‌ఫ్రా అండ్ ఇంజినీరింగ్ కంపెనీ ఐపిఒ ఇన్వెస్టర్ల ఆదరణతో బంపర్ లిస్టింగ్ నమోదు చేసింది. వాస్తవానికి చిన్న కంపెనీ అయినప్పటికీ, మార్కెట్లో బుధవారం గొప్ప లిస్టింగ్ నమోదు చేసింది. మంగళం ఇన్‌ఫ్రా అండ్ ఇంజినీరింగ్ షేర్లు 90శాతం ప్రీమియంతో రూ.106.40 వద్ద జాబితా అయ్యాయి. వాస్తవానికి కంపెనీ షేర్లను ఇష్యూసమయంలో ఒక్కోటి రూ.56 వద్ద లిస్టింగ్ చేసింది. రిటైల్ ఇన్వెస్టర్లు దరఖాస్తు చేసుకునేందుకు జులై 24, 2024 నుంచి తెరుచుకున్న ఐపిఒ జులై 26 వరకు సబ్‌స్క్రిప్షన్ కోసం తెరిచి ఉంది. మంగళంఇన్‌ఫ్రా అండ్ ఇంజినీరింగ్ పబ్లిక్ ఇష్యూ ప్రస్తుత ఐపిఒ ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.27.62 కోట్లను విజయవంతంగా సమీకరించింది. లిస్టింగ్ తర్వాత కంపెనీ షేర్లు 5శాతం అప్పర్ సర్క్యూట్ తాకడంతో షేర్లు రూ.111.70 ధరను అందుకున్నాయి. దీంతో ఇన్వెస్టర్ల సొమ్ము తొలిరోజే రెండింతలు అయింది. వాస్తవానికి 2010లో స్థాపించబడిన కంపెనీ దేశంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్‌లను నిర్వహించడానికి కంపెనీ సహాయం చేస్తుంది. అలాగే కంపెనీ డిజైన్, ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, నిర్మాణం అండ్ ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ సేవలను అందిస్తోంది. మంగళం ఇన్‌ఫ్రా అండ్ ఇంజినీరింగ్ ఐపిఒ మొత్తం 394.42 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. ఈ క్రమంలో



రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 371.72, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్ విభాగంలో 756.73 సార్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కొనుగోలుదారుల కోటా 163.04 రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. ప్రస్తుతం కంపెనీకి యోగేంద్ర కుమార్ సింగ్, అజయ్ వర్మ, నిషా సింగ్, సీమా వర్మ ప్రమోటర్లుగా కొనసాగుతున్నారు. కంపెనీ తాజా ఐపిఒ నుంచి సేకరించిన నిధులను వర్కింగ్ కేపిటల్ అవసరాలతో పాటు సాధారణ కార్పొరేట్ ప్రయోజనాలకు వినియోగించాలని నిర్ణయించింది.

## వివో వాటా విక్రయానికి బ్రేక్!

**ముంబై, జులై 31:** దేశీయంగా తన వాటాను టాటా గ్రూపునకు విక్రయించాలని భావించిన చైనా మొబైల్ తయారీ కంపెనీ వివో ఆశలపై ఆపిల్ నీళ్లు చల్లింది. వాటాలు కొనుగోలుకు టాటా గ్రూప్ సుముఖత వ్యక్తం చేసినప్పటికీ, ఆ సంస్థ వ్యాపార భాగస్వామి ఆపిల్ మాత్రం సానుకూలంగా లేదు. దీంతో ఈ డీల్ నిలిచిపోయిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. దేశీయ కార్యకలాపాలను టాటాలకు అప్పగించి ప్రభుత్వ ఒత్తిళ్ల నుంచి బయటపడదామని భావించిన వివోకు ఆశాభంగం ఎదురైంది. చాలా యేళ్లుగా దేశీయంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న వివో, వీటిల్లో 51శాతం వాటాను టాటా గ్రూప్‌నకు విక్రయించాలని నిర్ణయించింది. తద్వారా తన కార్యకలాపాలకు దేశీ టచ్ ఇవ్వాలని భావించింది. ఇందులో భాగంగా టాటాగ్రూప్‌తో చర్చలు జరిపింది. ప్రస్తుతం ఐఫోన్లను తయారు చేస్తున్న టాటా గ్రూప్‌నకు ఆపిల్ వ్యాపార భాగస్వామిగా ఉంది. ఈ డీల్ పట్ల ఆ సంస్థ సానుకూలంగా లేకపోవడంతో టాటా గ్రూప్‌నకు తన ప్రయత్నాలను విరమించుకుందని సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ ఓ కథనం వెలువడింది. స్మార్ట్‌ఫోన్ మార్కెట్లో ఆపిల్‌కు వివో కూడా ఓ పోటీదారుగా ఉండడమే దీనికి కారణమని తెలుస్తోంది. ఇప్పటికైతే ఈ డీల్ ముందుకెళ్లే సూచనలేవీ కనిపించడం లేదని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. చైనా నుంచి వచ్చే పెట్టుబడులపై కేంద్రం నుంచి ఆంక్షలు ఉన్నాయి. భారత్‌లో కార్యకలాపాలు నిర్వహణలో నిర్వహించడంలో ఆ దేశ కంపెనీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. నియంత్రణ సంస్థల నుంచి విచారణల రూపంలో ఒత్తిళ్లూ ఎదురవుతున్నాయి. దీంతో ఆయా కంపెనీలు దేశీయ సంస్థలకు తమ వాటాలను విక్రయించే యోచనలో ఉన్నాయి. తద్వారా 'మేకిన్ ఇండియా'లో భాగస్వామ్యం అవ్వడమే కాకుండా ఫండింగ్, వీసాలు పొందడమూ సులువు అవుతుంది. ఈ క్రమంలోనే ఎంజీ మోటార్ మాతృసంస్థ సియాక్ మోటార్ మెజారిటీ వాటాలను జెఎస్‌డబ్ల్యూ గ్రూపునకు విక్రయించాలని నిర్ణయించింది. వివో కూడా అదే తరహా ప్లాన్ చేసినప్పటికీ, ఆపిల్ రూపంలో బ్రేక్ పడింది. మరోవైపు తైవాన్‌కు చెందిన విస్ట్రన్ ఫ్యాక్టరీలను కొనుగోలు చేయడం ద్వారా దేశీయంగా ఐఫోన్ల తయారీతో పాటు ఆ ఫోన్లను విదేశాలకూ టాటా గ్రూప్ ఎగుమతి చేస్తోంది.




## శాంసంగ్ నికర లాభం 15% జంప్



**సియోల్, జులై 31:** ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) వేగంగా దూసుకొస్తుండడమే కాదు, ఆయా కంపెనీలకు కాసుల వర్షం కురిపిస్తోంది. అమెరికా చిప్ తయారీ కంపెనీ అయిన ఎన్విడియా దీనివల్ల భారీగా లబ్ధిపొందగా, ఇప్పుడు శాంసంగ్ వంతు వచ్చింది. దక్షిణ కొరియాకు చెందిన ఈ ఎలక్ట్రానిక్ దిగ్గజం ఈ యేడాది రెండో త్రైమాసికంలో ఏకంగా 15 రెట్ల (1500శాతం) లాభాన్ని నమోదు చేసింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ అంతకంతకూ విస్తరిస్తున్న నేపథ్యంలో మెమొరీ చిప్‌లకు ఏర్పడిన డిమాండే ఇందుకు కారణం. స్మార్ట్‌ఫోన్ తయారీతో పాటు సెమీకండక్టర్ తయారీ దిగ్గజమైన శాంసంగ్ ఏప్రిల్-జూన్ త్రైమాసికానికి 10.4 లక్షల కోట్ల వోన్ల (దక్షిణ కొరియా కరెన్సీ) ఆపరేటింగ్ లాభాలను ప్రకటించింది. అమెరికా కరెన్సీలో 7.5 బిలియన్ డాలర్లు, మన దేశీయ కరెన్సీ విలువ ప్రకారం సుమారు 62 వేల కోట్ల రూపాయలు అన్నమాట. ఇక కంపెనీ ఏకీకృత ఆదాయం 23శాతం వృద్ధితో 74 లక్షల కోట్ల వోన్లకు పెరిగి నట్లు కంపెనీ పేర్కొంది. అనుకూల మార్కెట్ పరిస్థితులు, ఒఎల్ ఇడి ప్యానెల్స్ విక్రయాలు భారీ లాభాల ప్రకటనకు కారణమని శాంసంగ్ పేర్కొంది. దీంతోపాటు ఏఐ మీద పెట్టుబడులు పెరుగుతుండడంతో హై బ్యాండ్‌విడ్త్ మెమొరీ, సాలిడ్ స్టేట్ డ్రైవ్స్‌కు మంచి డిమాండ్ కూడా మెరుగైన త్రైమాసిక ఫలితాలకు కారణమని శాంసంగ్ తెలిపింది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 31:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. మారుతి సుజుకి, భారతీఎయిర్‌టెల్ వంటి షేర్ల అండతో సరికొత్త గరిష్టాల వద్ద స్థిరపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాలూ కలిసొచ్చాయి. బ్యాంకు ఆఫ్ జపాన్ వడ్డీరేట్లను పెంచగా, అమెరికా ఫెడ్ నిర్ణయాలు వెలువడనున్నాయి. సెన్సెక్స్ ఉదయం 81,655.90 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమై రోజంతా లాభాల్లోనే కొనసాగింది.



ఇంట్రాడేలో 81,828. 04 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరిన సూచి చివరికి 285.94 పాయింట్లు పెరిగి 81,741.34 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 93.85 పాయింట్లు పుంజుకొని 24,951.15 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.76గా ఉంది.

ఎన్ఎస్ఇలో మారుతి సుజుకి, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, ఏసియన్ పెయింట్స్, ఎన్‌టిపిసి, ఎస్‌బిఐ లైఫ్, హిండాల్కో, అదానీ పోర్ట్స్, భారతీఎయిర్‌టెల్, హీరోమోటార్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, అదానీ ఎంటర్‌ప్రైజెస్, బజాజ్ ఆటో, ఐటిసి, సిప్లా, సన్‌ఫార్మా, టెక్ మహీంద్రా, ఓఎన్‌జిసి, టాటా స్టీల్, బిపిసిఎల్ వంటి కంపెనీల షేర్లు లాభాల్లో ముగిసాయి.

బ్రిటానియా, డాక్టర్ రెడ్డీస్, అపోలో హాస్పిటల్స్, టాటా కన్జూమర్, రిలయన్స్ ఇండ స్ట్రీస్, గ్రాసిమ్‌ఇండియా, మహీంద్రాఅండ్‌మహీంద్రా, ఇన్ఫోసిస్, టాటా మోటార్స్, బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎల్‌టిఐఎమ్, ఇండస్ ఇండ్ బ్యాంకు, విప్రో, టైటాన్ కంపెనీల షేర్లు నష్టాల్లో ముగిసాయి.

**ధర సవరింపు ప్రకటన**

బీడీల ఉత్పత్తి వ్యయం గణనీయంగా పెరగడం కారణంగా 01-08-2024 నుండి బీడీల రేట్లు సవరించక తప్పలేదని ఇందుమూలముగా తెలియజేస్తున్నాము. ఈ క్రింది విధంగా ఉంటాయి.

| బ్యాగ్ రేటు (46,000 బీడీలు) (23 బీడీలు X 20 = 460) (460 X 100 = 46,000) | రూ.50,000/- | |
|---|---|---|
| పరిమాణం | 920 బీడీలు | 460 బీడీలు |
| టోకు అమ్మకం రేటు | రూ.900/-* | రూ.450/-* |
| చిల్లర రేటు | రూ.1,000/-* | రూ.500/-* |
| 23 బీడీల కట్ట రేటు | రూ.25/-* | |

*28% GST కలుపుకొని

**మంగళూరు గణేష్ బీడీ వర్క్స్**

ప్రధాన కార్యాలయం, వినోబా రోడ్, మైసూర్ - 570 005

ఫోన్: 0821-2420241, 2427172

ఇ-మెయిల్: customercare@mgbw501.com

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.